


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 14 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 24

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుళ పక్షం దశమి తె.3.34 వరకు, పుబ్బ రా.12.57, వర్జ్యం ఉ.8.34 నుంచి 10.13 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.19 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

# నేడే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం



● ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం ● మొత్తం 58 మంది అభ్యర్థులు..42 టేబుళ్లు ఏర్పాటు ● 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం ● కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం ● ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం ● ఆర్వీ కర్ణన్






జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశాం. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాం"అని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు.



2 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

● సెన్సెక్స్ 12.16 పాయింట్లు నిఫ్టీ 3.35 పాయింట్ల లాభం
● డాలరుతో రూపాయి మారకం విలువ 88.68



5 లో

## ఢిల్లీ పేలుడు కారకులకు కఠిన శిక్షలు

● ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు
● కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

ఢిల్లీ ఎర్రకోట పేలుడు కారకులను కఠినంగా శిక్షిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం చెప్పారు. కుట్రదారులకు శిక్ష పడేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రపంచ పెట్టుబడిదారులకు గమ్యస్థానం హైదరాబాద్

● అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రాధాన్యం ● వార్షిక సమ్మిట్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ● వార్షిక సమ్మిట్‌లో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ప్రదర్శన ● ముఖ్యమంత్రి విజన్‌పై ప్రశంసలు కురిపించిన టెక్ దిగ్గజాలు



2 లో

అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు.

### మంత్రి సురేఖ - నాగార్జున వివాదానికి తెర



2 లో

మంత్రి కొండా సురేఖ, సినీ హీరో అక్కినేని నాగార్జున మధ్య గత కొంతకాలంగా నడుస్తున్న వివాదం సుఖాంతమైంది. మంత్రి కొండా సురేఖ నిన్న బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో, హీరో నాగార్జున సానుకూలంగా స్పందించి, వివాదానికి తెరదించారు.

మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై నాగార్జున గతంలో నాంపల్లి కోర్టులో పరువు నష్టం (డిఫమేషన్) దావా వేశారు. అయితే, నిన్న మంత్రి సురేఖ తన వ్యాఖ్యల పట్ల క్షమాపణ తెలియజేయడంతో, నాగార్జున ఈ రోజు కోర్టులోని ఆ డిఫమేషన్ కేసును విత్ డ్రా చేసుకున్నారు.

## ఆర్టీసీ రెవెన్యూ పెంచుకోవాలి



2 లో

● అందుకోసం అవకాశాలు అన్వేషించాలి ● నగరంలో పెరుగుతున్న కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా స్టడీ చేయండి ● నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు ● లాభాల్లోకి వచ్చేలా ఆయా డిపోలకు ప్రత్యేక కార్యాచరణ ● ఆర్టీసీ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

### అంతే ఇంతే!



చలికి వణకడం కాదు
ఫలితాల వణుకు !

## రైతు సమస్యలపై కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

● సోయాబీన్, మొక్కజొన్న పత్తి కొనుగోళ్ల సమస్యల ప్రస్తావన ● కేంద్రం సేకరించే పంటలకు సడలింపులు ఇవ్వాలని వినతి ● మొంథా తుఫాను, అకాల వర్షాలతో నష్టం వచ్చిందని కేంద్రానికి వివరించాలని సీఎంకు అభ్యర్థన



2 లో

సోయాబీన్, మొక్కజొన్న పత్తి కొనుగోళ్లలో ఏర్పడుతున్న సమస్యలపై వసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి మరో సారి లేఖ రాశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొంథ తుఫాను, అకాల వర్షాలు మరియు అనిశ్చిత వాతావరణం కారణంగా సోయాబీన్, మొక్కజొన్న, ఇవ్వాలని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, గిరిరాజ సింగ్‌కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## బిహార్ పీఠం ఏ కూటమిది?

● ఓట్ల లెక్కింపుకు అంతా సిద్ధం! ● ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం ● హోరాహోరీగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామం ● గెలుపు మాదంటే... మాదంటున్న ఎన్డీయే, మహాఘటబంధన్ కూటములు ● సర్వేలన్నీ ఎన్డీయే కూటమివైపే మొగ్గు



6 లో

హోరాహోరీగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో విజేతలెవ్వరో శుక్రవారం తేలనుంది. ఎన్డీయే, మహాగత్బంధన్ కూటముల్లో ఓటర్లు ఎవరికి అధికారం కట్టబెట్టారో ఈ ఫలితాలతో వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందని ఈసీ తెలిపింది. ఇందుకోసం 38 జిల్లాల్లో 46 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రతి ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద రెండంచెల భద్రత వ్యవస్థ ఉంటుందని పేర్కొంది. కౌంటింగ్ కేంద్రం లోపల కేంద్ర సాయుధ బలగాల పహారా ఉంటుందని వివరించింది. బయట బిహార్ పోలీసులు భద్రతను పర్యవేక్షిస్తారని తెలిపింది.


సెంట్రల్ అబ్జర్వర్తో పాటు అభ్యర్థులకు చెందిన ఏజెంట్ల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఈసీ తెలిపింది. జిల్లా ఎన్నికల అధికారితో పాటు రిటర్నింగ్ అధికారులు క్రమం తప్పకుండా స్ట్రాంగ్ రూమ్లను సందర్శించాలని ఈసీ ఆదేశించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు స్ట్రాంగ్ రూమ్లలోనే కంట్రోల్ రూంలను ఈసీ ఏర్పాటు చేసింది. తొలుత పోస్టల్ బ్యాలెట్లోని ఓట్లను లెక్కించనున్నారు.

## మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలి



3 లో

● అందుకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం ● ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం ● ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసాం..వారికే జవాబుదారీగా ఉంటాం ● ముదిగొండ మండలంలో శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి



"ప్రేమను వ్రాయడం కళ."

- గురజాడ అప్పారావు



"సమాజం ప్రతిబింబం సాహిత్యం."

- చేతన్ భగత్



"భావాలు పదాలుగా మారినప్పుడు కవిత్వం పుడుతుంది."

- కిరణ్ దేశాయ్



# ప్రపంచ పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానం హైదరాబాద్




● అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రాధాన్యం ● వార్షిక సమ్మిట్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

● వార్షిక సమ్మిట్‌లో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ప్రదర్శన ● ముఖ్యమంత్రి విజన్‌పై ప్రశంసలు కురిపించిన టెక్ దిగ్గజాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్%-%ఆర్ఆర్ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా ౦1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుంది" అని అన్నారు.

హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల (గ్లోబల్ సౌత్) విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని%ొ% హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో జరిగిన వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది.

రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్

జాన్ ఛాంబర్స్, సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా (బోల్డ్), సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది.

గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం..

డా. ముఖేష్ అఘి,అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం

# నేడే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం

● ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం ● మొత్తం 58 మంది అభ్యర్థులు..42 టేబుళ్లు ఏర్పాటు ● 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం ● కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం ● ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం : ఆర్వీ కర్ణన్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశాం.

10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాం"అని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డా.. మజాకా

● ఒక్క సారిగా ప్రజల మనసు గెలిచిన మహరాజు ● అందెశ్రీ పాడె మోయడంతో దళితుల హృదయాలను దోచుకున్న సీఎం ● ఖజానా తాళం చెవి ఆర్.కృష్ణన్నకే ఇస్తానంటూ ఫీజు బకాయిలపై చేసిన వ్యాఖ్య ● బీసీల్లోనూ అభిమానం చాటుకున్న నేత ● ఫీజు బకాయిలు విడుదల చేస్తే బీసీల్లో మరింత పెరుగనున్న అభిమానం ● రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ..సీఎం రేవంత్‌పై ప్రశంసల జల్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో ఒక్కసారిగా రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. ప్రముఖ కవి, రచయిత మాయమైపోయిన మనసున్న మనిషి అందెశ్రీ పాడెను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రొటోకాల్‌ను పక్కనబెట్టి మోయడంతో ప్రజల్లో ఒక్క సారిగా అభిమానం కట్టలు తెంచుకుంది. తెలంగాణలో గ్రామ గ్రామాన ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతుంది. ఒక్క తెలంగాణలోనే కాదు..దాదాపు యావత్ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని ఒక మంచి పని చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రజలు ప్రశంసల వర్షంతో ముంచెత్తుతున్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో ప్రభుత్వం పై ఉన్న విమర్శలు ఒక్క సారిగా అభిమానంగా మారిపోయాయి. పశువుల కాపరిగా తన జీవన పయనాన్ని ప్రారంభించిన ప్రజా కవి అందెశ్రీ తెలంగాణ ప్రముఖుల్లో ఒకరిగా నిలిచారు. తన కవితలు, రచనలు, గేయాలతో తెలంగాణ ప్రజల మనసును దోచుకున్నారు. ఒక ముఖ్యమంత్రి ఆయనతో అత్యంత సన్నిహితంగా, రాష్ట్ర శ్రేయోభిలాషిగా గుర్తించి ఆదరించి..ప్రభుత్వ పరంగా అన్ని విధాల గౌరవించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కింది. ఒక సామాన్యుడిలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందెశ్రీ పాడెను మోసి, పాలు పోయడం, చెవిలో పేరు పెట్టి పిలవడం పట్ల ప్రజల్లో విపరీతంగా అభిమానం పెరిగిపోయింది.

అలాగే ఇటీవల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణ య్య చేపట్టిన ఉద్యమాలను చూసి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఖజానా ఖాళీ అయ్యిందని, ఆ తాళం చెవి బీసీ నాయకుడు ఆర్.కృష్ణన్నకే ఖజానా తాళం చెవి ఇస్తానని వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బీసీల్లో సీఎం రేవంత్ పై అభిమానం పెరిగింది. అలాగే ఫీజు బకాయిలు పూర్తిగా చెల్లించినట్లు అయితే.. బీసీల్లో మరింత అభిమానం పెరుగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాగే ఆర్.కృష్ణయ్య గత యాభై ఏళ్లకు పైగా బడుగు, బలహీన వర్గాల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న విషయం తెలిపిందే.

బీఆర్ఎస్ హయాం లో సీఎం అభ్యర్థి ఎవరు అనేదానిపై ఒక సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలే నాటి సీఎం కేసీఆర్‌కు 48 రేటింగ్ రాగా..ఆర్.కృష్ణయ్య 32 రేటింగ్ వచ్చిన విషయం తెలిసిందే. ఇక సీఎం రేవంత్ రెడ్డి తనదైన శైలితో ప్రజావ్యతిరేతను తగ్గించు కుంటూ..ప్రజల మనసు దోచుకుంటూ ముందుకు పోతున్న వైనం పై ప్రతిపక్ష పార్టీలు బెంబేలెత్తి పోతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి ఏదో ఒకటి చేసి మళ్లీ కాం గ్రెస్ పార్టీని అధికారంలో తీసుకు రావడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉదారత

## సర్కారు స్కూళ్లలో టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు కట్టాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యార్థుల చదువు, వారికి కనీస సదుపాయాలు కల్పించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ కనబరిచే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోసారి.. విద్యార్థుల పట్ల తన ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులపై ఫైనల్ పరీక్ష ఫీజు భారం పడకుండా.. తానే ఆ ఫీజును చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు.. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు కేంద్రమంత్రి లేఖ రాశారు. ' ఏ ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం కాకూడదనేది నా అభిమతం. గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి పిల్లలకు నా వంతుగా సహాయం చేయాలని అనుకుంటున్నాను. అందుకే, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులందరికీ తెలంగాణ ఎస్-ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజు మొత్తాన్ని నా జీతం నుంచి చెల్లించాలని నిర్ణయించాను. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. గత కొన్నేళ్లుగా సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల్లో మౌలికవసతుల కల్పన, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం, మెకనైజ్డ్ టాయిలెట్ క్లీనింగ్ మెషీన్స్ అందజేస్తున్నారు. దీంతోపాటుగా.. డబుల్ డెస్క్ బెంచీలను కూడా కిషన్ రెడ్డి సమయానుగుణంగా అందజేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో.. నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు. పలు పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్స్ కు కూడా కేంద్రమంత్రి సహకారం అందించిన సంగతి తెలిసిందే. విద్యార్థులకు అందిస్తున్న సహకారంలో భాగంగా.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థుల ఫైనల్ ఎగ్జామ్ ఫీజును పార్లమెంటు సభ్యుడిగా అందుకుంటున్న వేతనం నుంచి చెల్లించాలని నిర్ణయించారు.

# విశాఖ భవిష్యత్ నగరం




● బెస్ట్ టూరిజం డెస్టినేషన్‌గా మార్చేందుకు ప్రణాళికలు

● నౌకాదళ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ● వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీడ్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని... దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని... ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సీఎం కోరారు.

నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికా దళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏపీలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

# రైతు సమస్యలపై కేంద్రానికి మంత్రి తుమ్మల మరో లేఖ

● సోయాబీన్, మొక్కజొన్న పత్తి కొనుగోళ్ల సమస్యల ప్రస్థావన

● కేంద్రం సేకరించే పంటలకు సడలింపులు ఇవ్వాలని వినతి

● మొంథా తుఫాను, అకాల వర్షాలతో నష్టం వచ్చిందని కేంద్రానికి వివరించాలని సీఎంకు అభ్యర్థన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సోయాబీన్, మొక్కజొన్న పత్తి కొనుగోళ్లలో ఏర్పడుతున్న సమస్యలపై వసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి మరో సారి లేఖ రాశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొంథ తుఫాను, అకాల వర్షాలు మరియు అనిశ్చిత వాతావరణం కారణంగా సోయాబీన్, మొక్కజొన్న, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, తెలంగాణ రైతులు పంటల కొనుగోలుకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం సేకరించే సోయాబీన్, పత్తి పంటల విషయంలో కొన్ని ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్ , గిరిరాజ సింగ్ కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 3,66,697 ఎకరాల్లో సోయాబీన్ సాగు జరిగినట్లు, సగటున దిగుబడి ఎకరాకు 7.62 క్వింటాళ్లుగా అంచనా వేశామన్నారు. కోత సమయంలో కురిసిన అకాల వర్షాల వల్ల పంటకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని మంత్రి పేర్కొన్నారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు పడటం వంటి సమస్యల వల్ల పంట ఎఫ్ఏక్యూ నిబంధనలకు అనుగుణంగా పంట రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సోయాబీన్‌పై ఎఫ్ఏక్యూ ప్రమాణాలను, ప్రత్యేక సందర్భంగా పరిగనించి సడలించాలని కేంద్రాన్ని కోరారు. ఆ ప్రకారం ఎన్ఏఎఫ్ఈడీ, ఎన్‌సీసీఎఫ్ సంస్థలు సడలించిన నాణ్యత ప్రమాణాలకనుగుణంగా సోయాబీన్ కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. మొక్కజొన్న సాగు ప్రస్తుతం 6.74 లక్షల ఎకరాల్లో జరుగుతుండగా, 25 క్వింటాళ్ల సగటు దిగుబడితో సుమారు 16.85 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేశామన్నారు. అయితే మార్కెట్‌లో ధర క్వింటాళ్లకు రూ.1959కు పడిపోయి, కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.2400 రాకపోవడంతో రైతుల్లో ఆందోళన పెరగడంతో, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రంగం లోకి దిగి మొక్కజొన్న కొనుగోలు ఆరంభించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 14,519 మంది రైతులకు ప్రయోజనం కల్పించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మక్కజొన్న కొనుగోలుకు ఎన్ఏఎఫ్ఈడీ మరియు ఎన్‌సీసీఎఫ్ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖను కోరారు.పత్తి కొనుగోలు విషయంలో సీసీఐ ప్రతిపాదించిన ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి నిర్ణయం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ఎల్ 1, ఎల్ 2 స్పాట్ బుకింగ్ విధానములో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు ఇది మరో రకంగా ఇబ్బంది పెట్టె చర్యగా పేర్కొన్నారు. ఇప్పటికే మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట దెబ్బతిన్న పరిస్థితుల్లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా తేమ శాతాన్ని సడలించాలని అదేవిధంగా ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని, మంత్రి తుమ్మల కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రికి మరోసారి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ రెవెన్యూ పెంచుకోవాలి

● అందుకోసం అవకాశాలు అన్వేషించాలి ● నగరంలో పెరుగుతున్న కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా స్టడీ చేయండి ● నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు ● లాభాల్లోకి వచ్చేలా ఆయా డిపోలకు ప్రత్యేక కార్యాచరణ ● అరంఘార్‌లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మాణం ● అందుకోసం ఆర్టీసీ, పోలీస్ శాఖల భూ బదలాయింపుపై చర్చించాలి ● నగరంలో కొత్త బస్సు డిపోలకు స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి ● బస్సు ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు ● సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఫోర్త్ సిటీలో బస్ టెర్మినల్ ఏర్పాటు, సౌకర్యాలపై అధ్యయనం చేయాలి ● త్వరలో కండక్టర్‌లు ,డ్రైవర్లు ఇతర ఉద్యోగులతో జూమ్ సమావేశం నిర్వహిస్తా ● ఆర్టీసీ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహా లక్ష్మీ పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించింది. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో, టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వర్టైజ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు ,వికారాబాద్ , బీహెచ్ఈఎల్ , మియాపూర్ , కుషాయిగూడ , దిల్ సుఖ్ నగర్ , హకీంపేట్ , రాణిగంజ్ , మిధాని తో పలు పలు డిపో లు నష్టాల బారిన ఉండడానికి గల కారణాలు , స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశి చారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నందున పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన చార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న కొత్త కాలని లకు ,నగరానికి సంబంధించిన వారు ఉదాహరణగా కొల్లూరు వద్ద డబుల్ బెడ్ రూం ల వద్ద నివసిస్తున్న వేలాది మందికి రవాణా సౌకర్యాలు కల్పించడానికి డిమాండ్ కు అనుగుణంగా కొత్త రూట్ లలో బస్సులు నడిపించేలా స్థానిక డీఎం ఇతర ఆర్టీసీ అధికారులతో ఆయా ప్రాంతాల్లో పర్యటించి ఒక నివేదిక ను రూపొందించి బస్సులు నడిపేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 578 బస్సులు కొత్తగా రాష్ట్రంలో రోడ్డెక్కాయి. త్వరలో మరిన్ని కొత్త బస్సులు రానుండడంతో వాటిని ప్రయాణికుల ట్రాఫిక్ ఎక్కువగా ప్రాంతాల్లో నడిపించాలని సూచించారు. ఇప్పటికే ఆర్టీసీ లో 1000 ఆర్టీసీ డ్రైవర్లు ,743 శ్రామిక్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్వ్యూ దశలో ఉండడంతో నియామకాలు వేగంగా పారదర్శకంగా జరిగేలా పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే డిసెంబర్ చివరిలోపు 84 ట్రాఫిక్ సూపర్వైజర్ ట్రైనీ ,114 సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నియామక ప్రక్రియ టీజీపీఎస్సీ లేదా పోలీస్ బోర్డు ద్వారా నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాల కింద చేరిన ఆర్టీసీ కండక్టర్లకు ఉన్న మూడు సంవత్సరాల ప్రొవిజన్ రెండు సంవత్సరాలకు తగ్గించేలా పరిశీలించాలని అధికారులకు సూచించారు. మేడారం జాతర సమీపిస్తుండటంతో ములుగు బస్ స్టేషన్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ లోపు స్లాబ్ పనులు పూర్తి చేయాలని జాతర సమీపిస్తుండటంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ములుగు జిల్లా ఏటూరు నాగారం , పెద్దపల్లి జిల్లా బస్సు డిపో పనుల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. పుష్కరాలు వచ్చే లోపు మంథని బస్ స్టేషన్ ఆధునీకరణ పూర్తి కావాలని ఆదేశించారు. మధిర బస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. హుజూర్ నగర్ ,కోదాడ బస్ స్టేషన్ ల శంకుస్థాపన వారం రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మిర్యాలగూడ అప్ గ్రేడేషన్ పనులు ప్రారంభించాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఫోర్త్ సిటీ లో బస్ టెర్మినల్ నిర్మాణం , బస్ సౌకర్యాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా కొత్త డిపో లకు అవసరమైన స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని తెలిపారు. నగరంలో నలువైపుల బస్ స్టేషన్ లు ఉండేలా జెబిఎస్ మాదిరి ఆరంఘర్ లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మించడానికి ఆర్టీసీ ,పోలీస్ శాఖ కి సంబంధించిన భూ బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఉప్పల్ కూడా నిర్మించడానికి అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. రవాణా శాఖ సీజ్ చేసిన వాహనాలు బస్సు డిపో లో చాలా కాలంగా పేరుకుపోవడంతో వారికి సమయం ఇచ్చి యాక్షన్ వేయాలని సూచించారు. ఆర్టీసీ లో ప్రమాదాలను తగ్గించడానికి తొలి దశలో లహరి , రాజధాని, గరుడ బస్సుల్లో అమలవుతున్న డ్రైవర్ మానిటరింగ్ సిస్టం ను పని తీరును అడిగి తెలుసుకున్నారు. దీని ద్వారా డ్రైవర్ నిద్ర ఉపక్రమించే సూచనలు కానీ ,మొబైల్ వాడుతున్నప్పుడు మానిటరింగ్ చేస్తూ అప్రమత్తం చేస్తుంది. ఇక ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్ లకు నిరంతరం శిక్షణ ప్రతి బస్సు కి ఇద్దరు డ్రైవర్లు తప్పనిసరి నిర్ణయాన్ని కఠినతరం చేయాలని పేర్కొన్నారు.

డ్రైవర్లకు నిరంతరం మెడికల్ టెస్ట్ నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవర్లకు నిరంతర శిక్షణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఆర్టీసీ ఉద్యోగులతో జూమ్ సమావేశం నిర్వహిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇది విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బస్సుల్లో అమలు చేసేలా కార్యాచరణ తీసుకోవాలని ఆదేశించారు. తార్నాక హాస్పిటల్ లో రోగుల బంధువుల కోసం ఏర్పాటు చేస్తున్న డార్మిటరీ రూం ను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ఫంక్షన్ హాల్ లు వస్తున్న ఆదాయం ఖర్చులు వివరాల పై ఆరా తీశారు. దీని ద్వారా మరింత ఆదాయం పెంచుకోవాలని సూచించారు.

ఆర్టీసీ మహిళా సంఘాలు ద్వారా 600 బస్సులు అద్దె ప్రాతిపదికన నడిపించాలని సెర్ఫ్ తో ఒప్పందం చేసుకుంది . ఇప్పటి వరకు 150 బస్సులు మహిళా సంఘాలు ఆర్టీసీ తో సంయుక్తంగా నడుస్తున్నాయి. మిగిలిన 450 బస్సులు కూడా మహిళా సంఘాల ద్వారా తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది మేడారం జాతర కోసం 3490 బస్సులు నడపగా 16.83 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ లో ప్రయాణించారు. ఈసారి జాతర కు 20 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ లో ప్రయాణిస్తారని అంచనా వేస్తూ 3800 బస్సులు నడపడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



"జీవితం కథల సమాహారం."
- రస్కిన్ బాండ్



"పుస్తకం ఆలోచనల పంట."
- ఖలీల్ జిబ్రాన్



"ప్రతీ కవి సమాజానికి అద్దం చూపుతాడు."
- రబీంద్రనాథ్ ఠాగూర్

# మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలి

● అందుకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం ● ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం
● ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసాం..వారికే జవాబుదారీగా ఉంటాం
● ముదిగొండ మండలంలో శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసామని, ప్రజలకే జవాబుదారీగా ఉంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండలంలో కాకతీయ నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు తాము లేకపోతే కరెక్టే ఉండదు రాష్ట్రం అంధకారమవుతుందని అన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎంత విద్యుత్తు డిమాండ్ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేసే వ్యవస్థను నెలకొల్పాం, ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి చేసింది రైతులకు ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేసుకుంటూ పోతాం అన్నారు. ఎన్నికలకు ముందు తాను చేపట్టిన పీపుల్స్ పాదయాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని కలిసి మాట్లాడినట్టు తెలిపారు. ఇల్లు లేని పేదలు 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పాలనలో ఎదురుచూసి కళ్ళు కాయలు కాసి అలసిపోయామని ప్రజలు తన చేయి పట్టుకొని తెలిపిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఆనాడే పాదయాత్ర సందర్భంగా తన చేయి పట్టుకొని ముదిగొండ మండలంలో ఆవేదన వ్యక్తం చేసిన ప్రియాంక అనే ఆడబిడ్డకు తాను హామీ ఇచ్చాను, నీ ఒక్కదానికే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాళ్ళందరికీ ఇల్లు నిర్మిస్తున్నాం, ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ముదిగొండ మండలానికి చెందిన ప్రియాంకకు ఇల్లు కేటాయించామని తెలిపారు. ఒకటి కాదు రెండు కాదు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు తాను వచ్చే క్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని కలిసి వారితో ఆనందాన్ని పంచుకున్న విషయాన్ని వివరించారు. ఈ ప్రభుత్వం ప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు పెడుతుంది, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం అన్నారు.

మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం అన్నారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా అధికారంలోకి రాగానే బహిరంగ మార్కెట్లో పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచేందుకు కమిటీ వేసి 20% డైట్, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చదువుకునే ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్నాం అన్నారు. 2500 కోట్ల పెట్టుబడితో 25 ఎకరాల్లో ప్రతి పాఠశాల నిర్మాణం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి అన్నారు. మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఇందిరా మహిళా క్రాంతి పథకాన్ని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పూర్తిగా ఎత్తివేశారు కానీ మహిళల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఒక కుటుంబాన్ని నిటారుగా నిలబెట్టే శక్తి మహిళకే ఉంది వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులు ఉన్న ఇందిరా మహిళ డైరీ దేశానికి తలమానికంగా ఉండబోతోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. నియోజకవర్గంలోని ఒక్కొక్క మహిళకు రెండు గేదలు పంపిణీ చేసి దేశంలోనే ప్రతిష్టాత్మక డెయిరీనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా గేదెల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దేశం అంతా మధిర నియోజకవర్గానికి రావాలి ఇక్కడ మహిళలు నిర్వహించే డెయిరీ నీ సందర్శించాలి అన్నారు. రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, లక్షలాది సంఖ్యలో ప్రైవేటు ఉద్యోగాల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహిస్తోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఆత్మగౌరవం, ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని అందరం ఆశించాం, ఉద్యమించాం అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను మన్నించి పార్లమెంట్లో బలం లేకపోయినా యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ ఇతర పార్టీలతో మాట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించారు అని డిప్యూటీ సీఎం వివరించారు. టిఆర్ఎస్ పాలకులు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రూప్ వన్, టు పరీక్షను నిర్వహించలేకపోయారు అని ఎద్దేవా చేశారు. పంటలు పండించి రైతులు, కూలి చేసి భూమి లేని వారు, వెల్డింగ్ పనులు చేసుకున్న వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం చెమటోడ్చి హైదరాబాదులో కోచింగ్ సెంటర్లకు పంపితే ఆ పది సంవత్సరాలు కాలంలో గ్రూప్- 1, గ్రూప్ 2 నిర్వహించలేకపోయారు అన్నారు. ఫలితంగా పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత వయసు కూడా అయిపోయి పోగు చేసి పిల్లల కోసం పంపించిన తల్లిదండ్రులు ఆవేదనతో మిగిలిపోయారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడమే కాదు ఎన్ని అడ్డంకులు ఎదురైనా నియామక పత్రాలు సైతం అందించాము అన్నారు. గ్రూప్ 2 నియామకాలు జరిపి పత్రాలు సైతం అందించాము అని తెలిపారు.

గత పాలకులు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయలేకపోయారు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు.

గుడి, బడి, మార్కెట్ కు మహిళలు ఎక్కడికి వెళ్లినా రూపాయ ప్రయాణం ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ సన్న బియ్యం బహిరంగ మార్కెట్లో కిలో 55 రూపాయలు పలుకుతుంది అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కిలోలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఈ ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు.

ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను, మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను అన్నారు. మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

● అనేక రంగాల్లో పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతం ● గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందున్నాం... ● షిప్ బిల్డింగ్ యూనిట్లకు ప్రాధాన్యమిస్తున్నాం ● ఇండియా-యూరప్ బిజినెస్ పార్ట్నర్ షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి.. ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి అనువైన ప్రాంతంగా ఉంటుందని వెల్లడించారు. గురువారం విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్ట్నర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్-యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్మేనియా ఆర్థిక వ్యవహరాల మంత్రి గివార్గ్ పొపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి సహా వివిధ కంపెనీలకు చెందిన ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు హజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్లో ప్రోత్సహించాం. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలుగా భారతీయులే ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం. కేంద్రం ప్రారంభించిన భారత్ క్వాంటం మిషన్ నుంచి అవకాశాలను అందిపుచ్చుకున్నాం... దేశంలో తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అలాగే డ్రోన్ల వినియోగం... వివిధ రంగాల్లో పని చేసే వారికి... అలాగే డిఫెన్సు రంగంలో ఉన్న వారికి ఉపయోగపడాలి. వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీని డ్రోన్ తయారీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**పోర్టులే మా బలం**

"ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా పెరిగింది. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఏపీ బలంగా ఉంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. 40 సెంటిమీటర్ల వర్షపాతం ఒకే చోట పడుతోంది. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఈ ఉత్పాతాలు సంభవిస్తున్నాయి. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి. ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తాం. మనం అంతా కలిసి మానవాళి సంక్షేమానికి పనిచేద్దాం. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో అవకాశాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున పోర్టులను నిర్మిస్తున్నాం. పోర్టులను వివిధ నెట్వర్క్ లకు అనుసంధానిస్తున్నాం. రైల్వే, ఎయిర్ పోర్టులతో పాటు.. దేశాల్లోని వివిధ ప్రధాన నగరాలకు ఏపీలోని పోర్టులతో అనుసంధానించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రస్తుతం భారత్ దేశం నౌకా నిర్మాణంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. ఈ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. నౌకా నిర్మాణ రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలి కోరుతున్నాం."అని సీఎం చెప్పారు.

**ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం... పారిశ్రామిక వేత్తలకు ఇబ్బంది లేకుండా చూస్తాం**

"స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నాం. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోంది. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చాం.

ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తాం. ప్రపంచ మార్కెట్లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వే గా ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ కీలకంగా పని చేస్తున్నాం. ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్గా మారింది. ఏపీలో ఉన్న అవకాశాలను పరిశీలించి... ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను.

2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అందులో ఏపీ ముందుంటుంది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డి బాలల దినోత్సవ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి (నవంబర్ 14) సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని బాల బాలికలందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలలను జాతి సంపదగా భావించి వారి మెరుగైన భవితవ్యానికి కృషి చేయాలన్న నెహ్రూ ఆకాంక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యా రంగంలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## నేటి నుంచి దివ్యాంగులకు 'సదరం' స్లాట్ల బుకింగ్ పునఃప్రారంభం

● డిసెంబర్ వరకు కొనసాగింపు ● తొలిసారిగా ఉచిత సేవలకు శ్రీకారం

మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : దివ్యాంగుల కోసం 'సదరం' కింద స్లాట్ల బుకింగ్ ఈనెల 14 నుంచి (శుక్రవారం) నుంచి పునఃప్రారంభించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాంకేతిక కారణాలతో గత సెప్టెంబరు నెలాఖరు నుంచి నిలిచిన స్లాటు బుకింగ్ లు శుక్రవారం నుంచి ప్రారంభించి, డిసెంబరు నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్టు)లో వేచి ఉన్న సుమారు 10 వేల మందికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆ తరువాత కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి స్లాట్లు (తేదీ, సమయం) ఇస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గురువారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు స్లాట్ బుకింగ్కు రూ.40, జారీ చేసిన సర్టిఫికెట్ ముద్రణకు రూ.40 చొప్పున ఫీజులు వసూలు చేసేవారు. దివ్యాంగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఇకపై ఫీజులు తీసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. సదరం (Software for Assessment of Disabled for Acces Rehabilitation and Empowerment-SADAREM) కింద సామాజిక ఆసుపత్రుల్లో ప్రతి సోమవారం, ప్రాంతీయ, జిల్లా, బోధనాసుపత్రుల్లో ప్రతి మంగళవారం దివ్యాంగులకు వైద్యుల ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం డిసెంబరు నెలాఖరునాటికి 31,050 మందికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తామని తెలిపారు. ఇంతకుముందు 112 ఆసుపత్రుల్లో పరీక్షలు జరపగా.. ఈ సారి అదనంగా మరో ఆరు ఆసుపత్రులను ఈ జాబితాలో చేర్చామని వెల్లడించారు. వైద్యుల అందుబాటుకు అనుగుణంగా అసుపత్రులను ఖరారు చేసినట్లు చెప్పారు. కాళ్లు, చేతుల సమస్యలు (లోకోమోటర్), కంటి చూపు మందగించడం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, మందబుద్ధిలోపం కేటగిరిల్లో దరఖాస్తుదారులకు ఉన్న వైకల్య శాతాన్ని అనుసరించి వైద్యులు సర్టిఫికెట్లు జారీ చేస్తారు. వీటికి అనుగుణంగా పింఛన్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుంది.

**అప్పీల్ చేసుకునే వారికి కూడా పరీక్షలు**

గతంలో వైకల్యం తక్కువగా నిర్ధారణ అయిన వారికి అప్పీల్ అవకాశాన్ని కల్పించగా 1,04,000 మంది అప్పీల్ చేసుకున్నారు. వీరిలో ఇప్పటివరకు 19,235 మందికి తిరిగి పరీక్షలు జరిపారు. మిగిలిన వారికి కూడా పరీక్షలు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో ప్రతి బుధ, గురు, శుక్రవారాల్లో జరుగుతాయని సెకండరీ హెల్త్ డైరెక్టర్ (డియస్హెచ్) కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. డిసెంబరు నెలాఖరు నాటికి అప్పీల్ చేసుకున్న వారందరికీ పరీక్షలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.


**జనవరి నుంచి 1.87 లక్షల మందికి రీ- అసెస్ మెంట్ పరీక్షలు**

పింఛన్ పొందే వారిలో మిగిలిన 1.87 లక్షల మందికి రీ-అసెస్ మెంట్ పరీక్షలు జరపాల్సి ఉందని డియస్హెచ్ చక్రధర్ బాబు తెలిపారు.

వీరికి జనవరి నుంచి రీ-అసెస్ మెంటు పరీక్షలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# విశాఖపట్నంలో ఐటి కంపెనీల పండుగ...!

● ఒకేరోజు 5 కంపెనీలకు లోకేష్ భూమిపూజ ● ఉత్సాహంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ప్రజలు



విశాఖపట్నం : విశాఖపట్నంలో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఒకరోజు ముందే ఐటి పండుగ వచ్చింది. సమ్మిట్ లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేష్ గురువారం ఒకేరోజు 5 కంపెనీలకు భూమిపూజ చేశారు. పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.3,800 కోట్లతో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 30వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కంపెనీల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేష్ కు నగర ప్రజలు నీరాజనాలు పట్టారు. భారత్ లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖ గూగుల్ ఎఐ హబ్ ప్రకటన తర్వాత నగరానికి ఐటి కంపెనీలు క్యూకట్టాయి. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఎపి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోగా, తాజాగా సైల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్ వేర్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె.రహేజా, కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో కారక్రమానికి హాజరైన ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఎపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సెయిల్స్ సాఫ్ట్ వేర్ కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.2లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. మంత్రితోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ ఎండి సిఇఓ కిరణ్ మాట్లాడుతూ... విశాఖలో రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఎఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్ పై దృష్టిసారించనున్నట్లు ఆయన చెప్పారు.

**ఐస్పేస్ సాఫ్ట్ వేర్ కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ యూనిట్ కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు హాజరైన సంస్థ సిఇఓ రమేష్ మాట్లాడుతూ... విశాఖలో తమ సంస్థ మూడు దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్ మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటి సొల్యూషన్స్, ఐటిఓ సేవల డెలివరీ కార్యకలాపాలను తాము విశాఖ యూనిట్ ద్వారా చేపడతామని తెలిపారు. ఫీనోమ్ డెవలప్ మెంట్ సెంటర్ కు భూమిపూజలి విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ డెవలప్ మెంట్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. లోకేష్ తోపాటు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కో ఫౌండర్ హరి బైరెడ్డి మాట్లాడుతూ... విశాఖ యూనిట్ పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2,500 మంది ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. తాము




అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఎఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్ పై దృష్టిసారిస్తామని తెలిపారు. లిరహేజా మిక్స్ డ్ డెవలప్ మెంట్ స్పేస్ కు శంకుస్థాపనలి విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా సంస్థ ఐటి స్పేస్/ కమర్షియల్ స్పేస్ మిక్స్ డ్ డెవలప్ మెంట్ స్పేస్ కు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చే శారు. మంత్రి వెంట కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రెసిడెంట్ రవి సి.రహేజా మాట్లాడుతూ... విశాఖలో రూ.2,172 కోట్ల పెట్టుబడి పెట్టడంద్వారా, 15వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఐటి కంపెనీలు, డాటా సెంటర్లు, జిసిసి కంపెనీలకు అవసరమైన ఐటి స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు భూమిపూజ**

విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ అనుబంధ సంస్థ బివిఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. మంత్రి లోకేష్ వెంట కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ గ్రూప్ చైర్మన్ వామనరావు మాట్లాడుతూ... విశాఖలో రెండు విడతలుగా రూ.1250 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 15వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో IT/ITeS ఆఫీసు స్పేస్, కమర్షియల్ స్పేస్ మిక్స్ డ్ డెవలప్ మెంట్ తోపాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవ్యాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా వరల్డ్ ట్రేడ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్ర కుట్ర భగ్నం

తెరవెనుక తెలుగు అధికారి సందీప్ చక్రవర్తి




న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్లో సంచలనం సృష్టించిన భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో ఒక తెలుగు అధికారి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం శ్రీనగర్ ఎస్ఎస్పి ( గా బాధ్యతలు నిర్వహిస్తున్న కర్నూలుకు చెందిన సందీప్ చక్రవర్తి, ఈ కేసును ఛేదించడంలో ముందుండి నడిపించారు. పెహల్గాం దాడి తర్వాత చేపట్టిన "ఆపరేషన్ మహదేవ్ "లోనూ చురుకైన పాత్ర పోషించిన సందీప్ చక్రవర్తి, తాజా కుట్రను పసిగట్టడంలో అప్రమత్తంగా వ్యవహరించారు.కేసు దర్యాప్తులో భాగంగా, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన పోస్టర్లను సందీప్ చక్రవర్తి బృందం మొదట గుర్తించింది.

వెంటనే రంగంలోకి దిగి, సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పోస్టర్లు అంటించిన వారిని గుర్తించారు. పట్టుబడిన ముగ్గురు నిందితులకు గతంలో స్టోన్ పెల్టింగ్ కేసులు ఉన్నట్లు తేలింది. వీరిలో సోఫియాన్, ఇర్ఫాన్ అహ్మద్లను అదుపులోకి తీసుకున్న సందీప్ చక్రవర్తి బృందం, వారిని రెండు వారాల పాటు లోతుగా విచారించింది.ఈ విచారణలోనే సంచలనాత్మక "డాక్టర్ల టెర్రర్ ప్లాట్ " గురించిన కీలక సమాచారం బయటికి వచ్చింది. నిందితులు ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు బృందాలు ఫరీదాబాద్లో తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో జమ్మూ కాశ్మీర్ పోలీసులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అక్కడ ఏకంగా 358 కిలోల పేలుడు పదార్థాలు, 2563 కిలోల ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉగ్రవాదులు ఈ మెటీరియల్ను సమకూర్చినట్లు దర్యాప్తులో తేలింది.ఈ "డాక్టర్స్ టెర్రర్ మాడ్యుల్" కేసుకు సంబంధించి ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య తొమ్మిదికి చేరింది. ఒక చిన్న పోస్టర్ను ఆధారం చేసుకుని, ఇంత పెద్ద ఉగ్ర కుట్రను వెలికితీయడంలో ఎస్ఎస్పి సందీప్ చక్రవర్తి చూపిన చాకచక్యం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.

# ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర

● వైబ్రంట్ స్టేట్గా ఏపీ విరాజిల్లుతోంది ● చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు ● రానున్న పది లక్షల కోట్లు పెట్టుబడులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ అని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. రాష్ట్రం వైబ్రంట్ స్టేట్ గా విరాజిల్లుతోందని చెప్పారు. సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో ఏర్పాట్లను మంత్రి కొలుసు పార్ధ సారధి గురువారం పరిశీలించారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ సదస్సును విజయవంతంగా నిర్వహించుటకు మంచి ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రానికి సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు కి ముందు తరవాత అనే రీతిలో అభివృద్ధి జరుగుతోందన్నారు. సమర్ధ వంతమైన నాయకుడు చంద్రబాబు పై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు. వెళ్లి పోయిన పరిశ్రమలు సైతం వెనక్కి వస్తున్నాయని, నారా లోకేశ్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో తో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని చెప్పారు.సుమారు పది లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి వివరించారు. సమావేశానికి ముందే ..కంపెనీల భూమి పూజలు అవుతున్నాయని, గూగుల్, టిసిఎస్ ,లాంటి పెద్ద సంస్థలు విశాఖ లో



సంస్థ నెలకొల్పుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ సదస్సులో కనీసం 450 నుండి ఐదు వందల పెట్టుబడి ఒడంబడికలు జరగనున్నాయని చెప్పారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
అల్వాల్ సర్కిల్-27,
'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.22/DB/EE/Alwal Circle/GHMC/2025-26, తేది: 13-11-2025
**పని పేరు:** నాగిరెడ్డి కాలనీలో క్రాస్ డ్రైనేజీ పనులు, ఇంటి నెం. 1-31-15/151 వద్ద సిసి రోడ్డు మరియు సత్య సాయి ఎన్క్లేవ్లో సబ్లేన్ల నిర్మాణం మరియు వార్డు నెం. 133,134 మరియు 135, అల్వాల్ సర్కిల్, GHMCలోని బిటి రోడ్లు, సిసి రోడ్లు మరియు తుఫాను నీటి కాలువల నిర్వహణ (క్యాచ్పిట్ మరమ్మతులు). **అంచనా వ్యయం రూ. లక్షలలో: 54.98 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 15-11-2025 మ॥ 2.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 22-11-2025 మ॥ 2.00 గం॥ల టనకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్ - 27, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా www.epro-curement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
అల్వాల్ సర్కిల్-27, GHMC
DIPR.RO.No.10564-PP/CL/Advt/1/2025-26 , Dt: 13-11-2025

# సంపాదకీయం

## స్వరం మార్చిన ట్రంప్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధానంలో అనూహ్యమైన మార్పులు చోటుచేసుకోవడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురిచేస్తోంది. గతంలో వలసదారులపై, ముఖ్యంగా నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులపై కఠిన వైఖరిని అవలంబించిన ట్రంప్, ఇప్పుడు నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులు అమెరికాకు అవసరమని స్వయంగా ప్రకటించడం గమనార్హం. దేశంలో కొన్ని కీలక రంగాలలో అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు లేవని, నిరుద్యోగ జాబితాలో ఉన్నవారిని తీసుకుని వెంటనే క్లిష్టమైన తయారీ లేదా రక్షణ రంగాలలో పెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. ఈ మాటలు ఆయన గత విధానాలకు పూర్తి విరుద్ధంగా ఉండటం, అంతకుముందు హెచ్-1బి వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచిన నేపథ్యంలో ఈ ద్వంద్వ వైఖరి ఆయన రాజకీయ అవకాశవాదానికి నిదర్శనంగా కనిపిస్తోంది.

ట్రంప్ ప్రవర్తన ఆయన రాజకీయ ప్రయోజనాలను బట్టి, అప్పటికప్పుడు ఏర్పడే పరిస్థితులను బట్టి మారిపోతుందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. ఒకవైపు కఠిన వలస విధానాలను అమలు చేస్తూ, మరోవైపు పెట్టుబడులు లేదా సాంకేతిక అవసరాలు ఏర్పడినప్పుడు విదేశీ నైపుణ్యాన్ని స్వాగతించడం అనేది ఆయనలోని అస్థిరతను తెలియజేస్తుంది. విదేశీ కంపెనీలు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటాయనే హెచ్చరికలు వచ్చినప్పుడు కానీ, దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకం అయిన పరిశ్రమలలో నైపుణ్యం గల కార్మికులు అవసరమైనప్పుడు కానీ ఆయన వైఖరిలో మెత్తదనం కనిపిస్తోంది. ఈ అనిశ్చితి ఆయన వ్యక్తిత్వంలో మరియు రాజకీయ ఎత్తుగడలలో అంతర్లీనంగా ఉంది.

ఈ నేపథ్యంలో, భారతదేశం మరియు ఇతర దేశాలు ట్రంప్ యొక్క పూటకో మాట తీరును గమనించి, వారి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాలి. ఏ ఒక్క దేశాధ్యక్షుడి అస్థిర నిర్ణయాలపై తమ దేశ ప్రయోజనాలను ఆధారపడకుండా, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాల నిధి మన వద్ద ఉందనే సత్యాన్ని గుర్తించి, దానిని బలమైన ఆయుధంగా మార్చుకోవాలి. మన నైపుణ్యం కలిగిన మానవ వనరుల ప్రాధాన్యతను ఇతర దేశాలు గుర్తించేలా, వారి అవసరాలను మనం బేరీజు వేసి సమతుల్య విధానాన్ని అనుసరించాలి. మన శక్తిని, ప్రాముఖ్యతను అమెరికాలాంటి దేశాలు తక్కువ అంచనా వేయకుండా ఉండేందుకు, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకుని మన సామర్థ్యాన్ని వారికి గుణపాఠం చెప్పే విధంగా నిరూపించుకోవాలి. అంతర్జాతీయ వేదికలపై మన బేరమాడే శక్తిని పెంచుకోవడమే ఇందుకు సరైన మార్గం.

ట్రంప్ యొక్క ఈ విరుద్ధ వైఖరి కేవలం విధానపరమైన మార్పు మాత్రమే కాదు, ఇది అమెరికన్ సమాజంలో ఉన్న అంతర్గత సంక్లిష్టతలను ప్రతిబింబిస్తుంది. వలస విధానాలపై కఠినంగా ఉండాలని కోరుకునే ఓటర్లు ఒకవైపు, నైపుణ్యం లేని కారణంగా తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన చెందుతున్న పెద్ద సంస్థలు మరోవైపు ఉన్నాయి. ఈ పరస్పర విరుద్ధ శక్తుల మధ్య ట్రంప్ తన రాజకీయ సమతుల్యతను కాపాడుకునే ప్రయత్నంలోనే ఈ ఊగిసలాట కనిపిస్తోంది. దీన్ని భారత్ మరియు ఇతర దేశాలు రాజకీయ డ్రామాగా చూడకుండా, వ్యూహాత్మక హెచ్చరికగా పరిగణించాలి.

మన దేశం యొక్క విదేశాంగ విధానం అమెరికాలోని ఒకే ఒక్క నాయకుడి అభిరుచుల ఆధారంగా కాకుండా, పటిష్టమైన దశాబ్దాల ప్రణాళిక ఆధారంగా ఉండాలి. అమెరికా నుండి వచ్చే నైపుణ్య ఆధారిత పెట్టుబడులకు స్వాగతం పలికే విషయంలో, వారి అస్థిర విధానాలకు సమాధానంగా, భారత్ ప్రత్యుత్తర చర్యలను కూడా సిద్ధం చేసుకోవాలి. విదేశీ నిపుణులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు, దేశీయంగా నైపుణ్యాభివృద్ధి శిబిరాలను మరింత బలోపేతం చేయాలి. అంతర్జాతీయ వాణిజ్యం అనేది ఒకరి ఇష్టం మీద ఆధారపడే బంధం కాదని, అది పరస్పర గౌరవం మరియు సమాన ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందని ట్రంప్‌కు మరియు అమెరికాకు సందేశం పంపాలి. సమతుల్యత మరియు ఆత్మవిశ్వాసంతో కూడిన విధానాలతోనే మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోగలం.

ఈ ఊగిసలాట వైఖరి కేవలం వలసదారులకే పరిమితం కాలేదు. వాణిజ్యం, పర్యావరణ ఒప్పందాలు, మరియు అంతర్జాతీయ భద్రతా సహకారం వంటి అనేక కీలక అంశాలలోనూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు అస్థిరంగా ఉన్నాయి. భారతీయ ఐటీ నిపుణుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తూ ఒకవైపు వీసాలను కఠినతరం చేయడం, మరోవైపు అమెరికన్ కంపెనీలు నైపుణ్యం గల సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్నాయని అంగీకరించడం - ఈ విరుద్ధ చర్యలు భారత ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలి. అమెరికాలోని రాజకీయ వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియదు కాబట్టి, మన సాంకేతిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైంది. మన యువత యొక్క ఉద్యోగ భద్రత మరియు దేశం యొక్క ఆర్థిక స్థిరత్వం కేవలం ఒకే ఒక్క విదేశీ మార్కెట్‌పై ఆధారపడకుండా చూసుకోవాలి.

భారతదేశం తన అంతర్గత బలాన్ని పెంచుకోవాలి. దేశీయ తయారీ మరియు పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా మన యువతకు ఇక్కడే అద్భుతమైన అవకాశాలను సృష్టించాలి. అమెరికాకు మన నైపుణ్యాన్ని కేవలం తక్కువ ధరకే అందించే స్థితి నుంచి మారి, మన నైపుణ్య విలువను ప్రపంచానికి చాటి చెప్పాలి. ట్రంప్ లాంటి నాయకులు వారి దేశ ప్రయోజనాల కోసం స్వార్థపూరితమైన విధానాలను అనుసరించినప్పుడు, భారత్ కూడా తన ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఏ మాత్రం వెనుకాడకూడదు. అవసరమైతే, అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై సముచిత పన్నులు విధించడం ద్వారా లేదా ఇతర దేశాలతో మరింత బలోపేతమైన వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం ద్వారా తన అసంతృప్తిని తెలియజేయాలి. ఈ పరిణామం స్వీయ సామర్థ్యం మరియు ఆత్మగౌరవంతో కూడిన విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవడానికి ఒక సువర్ణావకాశంగా భావించాలి. ఈ మొత్తం వ్యవహారం అంతర్జాతీయ సంబంధాలలో స్థిరత్వం కంటే రాజకీయ వ్యూహాలకే అధిక ప్రాధాన్యత ఉందని స్పష్టం చేస్తోంది. ట్రంప్ తన ఓటు బ్యాంకును మరియు దేశీయ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ అస్థిర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒకప్పుడు వలస వ్యతిరేక నినాదాలతో ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి, ఇప్పుడు అమెరికన్ కంపెనీల ఒత్తిడి మేరకు తన వైఖరిని మార్చుకోవాల్సి వచ్చింది. ఇది ప్రపంచీకరణ నేపథ్యంలో ఏ దేశం కూడా కేవలం సంరక్షణవాద విధానాలతో మనుగడ సాగించలేదని తేటతెల్లం చేస్తోంది. ఏదేమైనా, భారత్ మరియు ఇతర శక్తివంతమైన దేశాలు తమ యొక్క నిశ్శబ్ద శక్తిని చాటి చెప్పాలి.

మన దేశం నుండి వలస వెళ్లే నిపుణులు కేవలం శ్రామిక శక్తి మాత్రమే కాదు, వారు మన దేశానికి సాంస్కృతిక రాయబారులు మరియు పెట్టుబడుల మార్గదర్శకులు. అమెరికా లాంటి అగ్రరాజ్యాలు మన నైపుణ్యాన్ని గుర్తించి, గౌరవించకపోతే, ఆ దేశాలకే దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుందని గుర్తించాలి. అందుకే, భారత్ తన ఆర్థిక అజెండాను బలోపేతం చేసి, విదేశీ పెట్టుబడులకు మరియు అంతర్జాతీయ సంస్థలకు అమెరికాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలి. ఆత్మనిర్భర్ భారత్ లాంటి కార్యక్రమాలు ఈ బేరమాడే శక్తిని పెంచేందుకు దోహదపడతాయి. ట్రంప్ యొక్క ఈ అనుకూల మార్పు కేవలం తాత్కాలికమే కావచ్చని గ్రహించి, తమ ప్రజా ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఇతర దేశాలు సుదీర్ఘ ప్రణాళికతో వ్యవహరించాలి. కేవలం మాటలకు కాకుండా, పటిష్టమైన చర్యల ద్వారానే వారికి గుణపాఠం చెప్పగలం.

ట్రంప్ యొక్క ఈ వైఖరి మార్పును భారత్ అవకాశంగా మలచుకోవాలి. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు భారతీయ నైపుణ్యం ఎంతగా అవసరమో ఈ పరిణామం నిస్సందేహంగా రుజువు చేసింది. ఇటువంటి సందర్భాలలో, విదేశీ విధానపరమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు, మన దేశం మెరుగైన షరతులు మరియు మెరుగైన అవకాశాలను డిమాండ్ చేయగలగాలి. మన నిపుణులకు అమెరికాలో మరింత గౌరవప్రదమైన స్థానం లభించేలా, వీసా విధానాలలో సానుకూల సంస్కరణలను తీసుకువచ్చేలా ఒత్తిడి చేయాలి. మన పౌరులు తమకు దక్కిన అవకాశాలను ఏకపక్షంగా రద్దు చేయలేని విధంగా, పటిష్టమైన దౌత్య ఒప్పందాలు చేసుకోవాలి.

డొనాల్డ్ ట్రంప్ ఉదంతం ప్రపంచ దేశాలకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది: రాజకీయ నాయకుల తాత్కాలిక ప్రసంగాలను నమ్మకుండా, వ్యవస్థాగతమైన బలం మరియు ఆర్థిక స్వావలంబన పైనే దృష్టి పెట్టాలి. ఏ దేశం యొక్క నైపుణ్యాన్ని వారు తక్కువ అంచనా వేయలేరని, తమ ప్రజా సంక్షేమాన్ని కాపాడుకునేందుకు ఏ దేశం పైనా ఆధారపడాల్సిన అవసరం లేదని భారత్ మరియు ఇతర దేశాలు నిరూపించాలి. మన శక్తిని, ప్రాముఖ్యతను గుర్తించేలా, అమెరికా లాంటి దేశాలకు గుణపాఠం చెప్పాలంటే, వారిపై ఉన్న ఆధారపడటాన్ని తగ్గించి, మన సొంత శక్తిని పెంచుకోవడమే వివేకవంతమైన మార్గం. అంతర్జాతీయ వేదికపై మన నిర్ణయాత్మక శక్తిని ప్రదర్శించాల్సిన సమయం ఇదే.

# కేకే సర్వే నిజమైతే.. రాజకీయ ప్రకంపనలే!



● తుఫానుకు ముందు ప్రశాంతత!? ● అన్ని మీడియా సర్వేలు అధికార కాంగ్రెస్ వైపే మొగ్గు ● కానీ కేకే సర్వే మాత్రం అధికార పార్టీ వ్యూహానికి భారీ సవాల్ ● ఈ ఒక్క అంచనా తెలంగాణ రాజకీయ దిశను మార్చేయటం ఖాయం ● జూబ్లీహిల్స్ తుది తీర్పు కోసం రాష్ట్రం యావత్తూ ఉత్కంఠ ఎదురు చూపులు

ఫిరోజ్ ఖాన్,
9640466464

రాజధాని నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ముగిసింది. అయితే, ఈ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా నెలకొన్న ఉత్కంఠను కేకే సర్వే విడుదల చేసిన వివరాలు ఒక్కసారిగా పతాక స్థాయికి చేర్చాయి. అన్ని మీడియా సర్వేలు అధికార కాంగ్రెస్ వైపే మొగ్గు చూపగా, కేవలం ఒక్క కేకే సర్వే మాత్రం అందుకు భిన్నంగా బీఆర్ఎస్కు స్పష్టమైన ఆధిక్యాన్ని సూచించడం రాజకీయ వర్గాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. సర్వే అంచనాలు నిజమైతే, జూబ్లీహిల్స్ విజయం కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం కాదుబీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి, అధికార పార్టీ వ్యూహానికి భారీ సవాలుగా పరిణమించనుంది. ఓట్ల లెక్కింపునకు ముందు ఇదే ఇప్పుడు అతి పెద్ద చర్చనీయాంశం.

**బీఆర్ఎస్కు 49%, కాంగ్రెస్కు 41%..**ఎగ్జిట్ పోల్స్ను మించిపోయిన ఉత్కంఠను రేపిన కేకే సర్వే అంచనాలు విస్తుగొలిపేలా ఉన్నాయి. పోలైన ఓట్లలో బీఆర్ఎస్ 49% ఓట్లను సాధించ నుందని, కాంగ్రెస్ పార్టీ కేవలం 41% ఓట్లతో వెనుకబడిందని సర్వే స్పష్టం చేసింది. రెండు ప్రధాన పార్టీల మధ్య దాదాపు 8% ఓట్ల వ్యత్యాసం ఉండటం విశేషం. మిగిలిన శాతం బీజేపీ, ఇతరులకు పడనుందని తెలుస్తోంది. అత్యధిక మెజారిటీని సూచించే గణాంకం. ఇతర సర్వేలు దీనికి పూర్తి విరుద్ధంగా ఉండటం వలన, కేకే సర్వే నిజమైతే రాజకీయ ప్రకంపనలు అనివార్యం. ఈ ఒక్క అంచనా తెలంగాణ రాజకీయ దిశను, ఆయా పార్టీల భవిష్యత్ వ్యూహాలను పూర్తిగా మార్చేసే శక్తిని కలిగి ఉంది.

**కాంగ్రెస్ శిబిరంలో అనుమానాలు..**కేకే సర్వే రిపోర్టు కాంగ్రెస్ శిబిరంలో తీవ్ర అనుమానాలకు, అంతర్గత చర్చలకు దారితీసింది. అన్ని లెక్కలు, సొంత సర్వేలు తమకే అనుకూలంగా ఉన్నాయని బలంగా నమ్మిన అధికార పక్షం, భిన్నమైన అంచనాను చూసి ఆందోళన చెందుతోంది. కొందరు నేతలు ఈ సర్వేను 'పేమెంట్ సర్వే'గా కొట్టిపారేసే ప్రయత్నం చేస్తున్నా, కేకే సర్వేకున్న విశ్వసనీయత కారణంగా అంతర్గత చర్చ తీవ్రంగా సాగుతోంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఇలాంటి సంచలనాత్మక అంచనా రావడం వలన, కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసిన నగదు, దొంగ ఓట్లపై చేసిన లెక్కలు కూడా తప్పు అయ్యాయా అనే సందేహం పార్టీ శ్రేణుల్లో బలపడుతోంది.

**సైలెంట్ ఓటింగ్ బలం..**కేకే సర్వే ఫలితాలు బీఆర్ఎస్ వర్గాలు బలంగా నమ్ముతున్న 'సైలెంట్ ఓటింగ్' కు బలం చేకూర్చుతున్నాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం దాదాపు 30 శాతం ఓట్లు సైలెంట్గా, తటస్థంగా పోలయ్యాయని, అవి కచ్చితంగా తమకే పడ్డాయని బలంగా విశ్వసిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ఉదయం పూట పోల్ చేసిన ఓట్ల పై భారీగా ఆశలు పెట్టుకుంది. కానీ, బీఆర్ఎస్ చేసిన పోలింగ్ మేనేజ్మెంట్ వలన, ముఖ్యంగా చివరి రెండు గంటల్లో కాంగ్రెస్ ఓట్ల వ్యూహం కొంతవరకు అడ్డుకోబడిందని విశ్లేషణలు చెబుతున్నాయి. సైలెంట్ ఓటర్ల బలాన్ని కేకే సర్వే పట్టుకుంటే, నగదు, రిగ్గింగ్ వ్యూహం పూర్తిగా విఫలమైనట్లే.

**పాలక పక్షంపై విశ్వసనీయత సంక్షోభం**ఒకవేళ కేకే సర్వే అంచనాలు నిజమై, బీఆర్ఎస్ విజయం సాధిస్తే, దాని పర్యవసానాలు రాష్ట్ర రాజకీయాలపై తీవ్రంగా ఉంటాయి. లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక పెద్ద ఎదురుదెబ్బ. అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కీలకమైన ఉప ఎన్నికలో ఓటమి చవి చూస్తే, అది పాలక పక్షంపై ప్రజల్లో ఉన్న విశ్వసనీయతను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ బలాన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. బీఆర్ఎస్కు ఇది రాజకీయ పునరుత్తేజాన్ని ఇవ్వడమే కాక, రాష్ట్రంలో ఇంకా తమకు తిరుగులేదనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుంది. అందుకే, సర్వే అంచనా కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు, తెలంగాణ భవిష్యత్ రాజకీయ దిశానిర్దేశం.

**తుది తీర్పు ఎవరిది?** కేకే సర్వే ఒకవైపు, మిగిలిన సర్వేలు మరోవైపు ఉండటంతో.. జూబ్లీహిల్స్ తుది తీర్పు కోసం రాష్ట్రం యావత్తూ ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. డబ్బు, దొంగ ఓట్ల రచ్చ, బెదిరింపుల మధ్య జరిగిన ఎన్నికలో నిజమైన విజయం ఎవరికి దక్కింది. ఓటరు తన నైతిక విలువను నిలబెట్టుకున్నాడా, లేక నగదు ప్రలోభాలకు లొంగాడా, సైలెంట్ ఓటింగ్ బలం ముందు దొంగ ఓట్ల మతలబు పని చేయలేదా, ప్రశ్నలకు సమాధానం ఓట్ల లెక్కింపు తర్వాత తెలుస్తుంది. ఏది ఏమైనా, కేకే సర్వే ఇచ్చిన భిన్నమైన అంచనా, ఫలితం ఎలా ఉన్నా తెలంగాణ రాజకీయాలపై ఒక శక్తివంతమైన ప్రభావాన్ని చూపడం ఖాయం.

# భారత విదేశీ వ్యవహారాల బలహీనత బహిర్గతం

సుమారు రెండు దశాబ్దాలుగా భారతదేశం నిర్వహించిన తజికిస్తాన్ ఆయ్నా ఎయిర్‌బేస్‌ను ఆ దేశం తిరిగి స్వాధీనం చేసుకోవడం, భారత విదేశాంగ వ్యూహంలో పెరుగుతున్న బలహీనతలను బహిర్గతం చేసిన కీలక పరిణామంగా భావించబడుతోంది. ఈ పరిణామంతో మధ్య ఆసియా ప్రాంతంలో రష్యా, చైనా ప్రభావం మరింత బలోపేతమవుతుండగా, భారతం మాత్రం వ్యూహాత్మకంగా ఒంటరితనాన్ని ఎదుర్కొంటుందనే వ్యాఖ్యలు వెలువడుతున్నాయి. దుషాంబే నగరానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆయ్నా ఎయిర్‌బేస్ భారతదేశం నిర్వహించిన ఏకైక విదేశీ సైనిక స్థావరం. ఇది పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ భద్రతా పరిణామాలను పరిశీలించేందుకు భారతానికి అరుదైన నిఘా మరియు వ్యూహాత్మక స్థానాన్ని కల్పించింది. 2000ల ప్రారంభంలో భారతం ఈ స్థావరాన్ని ఆధునికీకరించేందుకు సుమారు 70 నుంచి 100 మిలియన్ అమెరికా డాలర్లు ఖర్చు చేసింది. రన్‌వే విస్తరణ, రాడార్ వ్యవస్థలు, హ్యాంగర్లు, భద్రతా కంచెలు వంటి సదుపాయాలు ఇందులో భాగం. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబాన్‌కు వ్యతిరేకంగా ఉన్న నార్తర్న్ అలయన్స్‌కు వైద్య, లాజిస్టిక్ మద్దతు అందించడంలో కూడా ఇది ఉపయోగపడింది. అయితే, ఈస్థావరం పూర్తిగా భారత సార్వభౌమ ఆదీ.నంలో కాకుండా, ద్వైపాక్షిక అంగీకారాలపై ఆధారపడటంతో, రాజకీయ సమీకరణలు మారినప్పుడే భారత్ ప్రభావం తగ్గే పరిస్థితి ఏర్పడింది.

**రష్యా – చైనాఒత్తిడిఅ**

తజికిస్తాన్ ఈ నిర్ణయం స్వతంత్రంగా తీసుకోలేదు అని విశ్లేషకులు సూచిస్తున్నారు. మధ్య ఆసియా భద్రత, రక్షణ వ్యవస్థల్లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలనుకునే రష్యా, ఆర్థిక మరియు వ్యూహాత్మక పెట్టుబడులు పెంచుతున్న చైనా కలిసి తజికిస్తాన్‌పై ఒత్తిడి తీసుకొచ్చినట్టు భావించబడుతోంది. రష్యాకు, సమిష్టి భద్రతా ఒప్పంద సంస్థ బయట భారత్ స్వతంత్ర స్థావరం నిర్వహించడం వ్యూహాత్మ కంగా అసౌకర్యంగా అనిపించింది. మరోవైపు చైనా, ఆ ప్రాంతంలో తన సరిహద్దు భద్రత మరియు బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టుల ప్రభావాన్ని పెంచుకోవడంలో భారత్‌ను ప్రధాన పోటీదారుగా చూస్తోంది. 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లోతాలిబాన్ తిరిగి అధికారంలోకి రావడం తో, నార్తర్న్ అలయన్స్ బలహీనపడటం కూడా భారత వ్యూహాత్మక అవసరాన్ని తగ్గించినట్లు విశ్లేషణలు చెబుతున్నాయి.

**భారత విదేశీ వ్యూహంపై ప్రభావం**

ఈ పరిణామం భారత విదేశీ వ్యవహారాలలో ఉన్న ప్రధాన బలహీనతలను సూచిస్తుంది. దీర్ఘకాల సైనిక ఒప్పందాలు కుదుర్చుకునే దృఢ సంకల్పం లోపం, ఆర్థిక, మౌలిక వనరుల పెట్టుబడుల్లో చైనా స్థాయిలో పోటీ చేయలేకపోవడం. పాకిస్థాన్ కారణంగా మధ్య ఆసియాకు భూభాగ మార్గం లేకపోవడం వల్ల వ్యూహాత్మక ప్రాప్యత తగ్గిపోవడం. భారతం "కనెక్ట్ సెంట్రల్ ఏషియా" విధానాన్ని ప్రకటించినా, అది అమలులో అంత గా పురోగమించలేదు. ఆయ్నా ఎయిర్‌బేస్ నుండి భారత్ నిష్క్రమణ, ఒక స్థావరం కోల్పోవడమే కాకుండా, భారత్ మధ్య ఆసియాలో తన స్థిరమైన వ్యూహాత్మక ప్రభావాన్ని కోల్పోయిన సంకేతంగానే చూడబడుతోంది. రష్యా-చైనా ప్రభావం పెరుగుతున్న ఈ కొత్త భౌగోళిక సమీకరణల్లో, భారత విదేశాంగ విధానం మరింత బలమైన ఒప్పందాలు, మౌలిక పెట్టుబడి, మరియు స్పష్టమైన వ్యూహ లక్ష్యాలతో పునర్నిర్మించాల్సిన అవసరం స్పష్టమవుతోంది.

డా. ముచ్చుకోట సురేష్ బాబు, 9989988912

# అస్థిరతల మధ్య సుస్థిర దేశం భారత్!

● అత్యంత శక్తివంతమైన దేశంగా వేగంగా అభివృద్ధి ● అరుదైన పేలుడు సంఘటనల తరహా భద్రతాపరమైన అవాంతరాలు అయినా మొక్కవోని ధైర్యంతో ఉన్మాద ఘటనపై కఠిన చర్యలు ● ప్రాంతీయ శక్తిగా కాకుండా, ప్రపంచానికి విశ్వగురుగా మారుతున్న భారత్ ● మనదేశం చుట్టూ ఉన్న దేశాలలో అలవి కాని అల్లకల్లోలాలు



తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

**శ్రీలంక :** శ్రీలంక 2022లో ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం మొత్తం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దశాబ్దాలుగా ఆ దేశ ప్రభుత్వాలు తీసుకున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, ముఖ్యంగా అధిక మొత్తంలో అప్పులు (రుణాలు) చేయడం మరియు అవినీతి కారణంగా ఈ సంక్షోభం తలెత్తింది. తప్పుడు ఆర్థిక విధానాలు, ముఖ్యంగా రాణిల్ విక్రమసింఘే ప్రభుత్వం తీసుకున్న పన్ను కోతలు మరియు సేంద్రీయ వ్యవసాయానికి సంబంధించిన హఠాత్తు నిర్ణయాలు దేశ ఆదాయాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. దేశంలో విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటడంతో, ఇంధనం, ఆహారం మరియు ఔషధాల వంటి అత్యవసర వస్తువులను కూడా దిగుమతి చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితంగా పెట్రోల్ పంపుల వద్ద కిలోమీటర్ల పొడవునా క్యూలు, విద్యుత్ కోతలు మరియు ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) విపరీతంగా పెరిగాయి. ఈ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో, ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేశారు. ఈ ఆందోళనల పర్యవసానంగా అప్పటి అధ్యక్షుడు దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. ఈ సంక్షోభం రాజకీయ అస్థిరతకు దారితీసింది. పాత పాలక వర్గంపై ప్రజల విశ్వాసం పూర్తిగా పోవడంతో, కొత్త నాయకత్వంపై కూడా ఒత్తిడి పెరిగింది. ఐ ఎం ఎఫ్ నుండి ఆర్థిక పునర్వ్యవస్థీకరణ సహాయం పొందడానికి, శ్రీలంక ఇప్పుడు కఠినమైన ఆర్థిక సంస్కరణలను అమలు చేయవలసి వచ్చింది. ఇందులో ముఖ్యంగా పన్నులు పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం మరియు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం వంటి చర్యలు ఉన్నాయి.శ్రీలంక ఎదుర్కొన్న సంక్షోభం, చిన్న దేశాలు అప్పుల ఊబిలో పడితే ఎలాంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయో ప్రపంచానికి ఒక ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఈ దేశం యొక్క భవిష్యత్తు ఇప్పుడు ఆర్థిక స్థిరీకరణ, అప్పుల పునర్నిర్మాణం మరియు సమర్థవంతమైన పాలన పునరుద్ధరణపై ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనల ద్వారా ప్రభుత్వ అధినేతను తొలగించినప్పటికీ, దేశ ఆర్థిక పునరుద్ధరణకు ఇంకా చాలా సమయం పడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**నేపాల్ బీ** నేపాల్లో దశాబ్దాలుగా రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. హింసాత్మక మావోయిస్టు ఉద్యమం ముగిసిన తర్వాత రాజ్యాంగం రూపొందించబడినప్పటికీ, వివిధ రాజకీయ పక్షాల మధ్య స్థిరమైన అధికారం కోసం నిరంతరం పోరాటం జరుగుతోంది. దీని ఫలితంగా ప్రభుత్వాలు తరచుగా మారుతున్నాయి మరియు పూర్తి కాలం పనిచేయలేకపోతున్నాయి. ఈ అస్థిరత, దేశ అభివృద్ధి మరియు ఆర్థిక పురోగతికి పెద్ద అవరోధంగా నిలుస్తోంది.ప్రధానంగా, నేపాల్ యువతలో పెరుగుతున్న అసమానత మరియు రాజకీయ పెద్దల ఆధిపత్యంపై తీవ్ర అసంతృప్తి ఉంది. కొద్దిమంది రాజకీయ కుటుంబాలు మరియు వ్యక్తులు మాత్రమే తరతరాలుగా అధికారాన్ని అనుభవిస్తున్నారని, కానీ దేశంలో ఉపాధి అవకాశాలు మాత్రం పెరగడం లేదని యువత భావిస్తోంది. మెరుగైన ఉపాధి కోసం లక్షలాది మంది నేపాల్ యువత ప్రతి సంవత్సరం విదేశాలకు వలస వెళ్లడం దీనికి నిదర్శనం. ఆర్థికంగా చూస్తే, నేపాల్ ఎక్కువగా పర్యాటకం మరియు విదేశాలలో పనిచేస్తున్న తమ పౌరులు పంపే డబ్బుపై (విదేశీ మారక ద్రవ్యం) ఆధారపడి ఉంది. పర్యాటక రంగం కోవిడ్ అనంతర కాలంలో కోలుకుంటున్నప్పటికీ, రాజకీయ అస్థిరత మరియు మౌలిక సదుపాయాల కొరత కారణంగా విదేశీ పెట్టుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదు. భారత్ మరియు చైనాల మధ్య ఉన్న భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు కూడా నేపాల్ యొక్క అంతర్గత విధానాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం, సామాజిక న్యాయం మరియు అవినీతి రహిత పాలన అందించే స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోనే ఉంది. రాజకీయ నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం, మరియు యువత కోసం దేశంలోనే మెరుగైన ఉపాధి మరియు విద్య అవకాశాలను సృష్టించడం అత్యవసరం. అప్పుడే నేపాల్ దీర్ఘకాలిక అభివృద్ధి పథంలో పయనించగలుగుతుంది.

**మయన్మార్** మయన్మార్ దశాబ్దాలుగా సైనిక పాలనలో ఉంది. 2021లో, దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని సైన్యం (తత్మాదావ్) తిరుగుబాటు (కూప్) ద్వారా కూలదోసింది. ఈ చర్యతో ప్రజలు మరియు సైన్యం మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీని ఫలితంగా దేశంలో భారీ హింస, నిరసనలు మరియు అంతర్యుద్ధం వంటి పరిస్థితి నెలకొంది.

తిరుగుబాటు తర్వాత, ప్రజాస్వామ్య అనుకూల శక్తులు ప్రజా రక్షణ దళాలు ఏర్పాటు చేసి సైన్యంతో పోరాడుతున్నాయి. వివిధ జాతి సాయుధ సంస్థలు కూడా సైన్యానికి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొంటున్నాయి. దీని వలన దేశంలోని అనేక ప్రాంతాల్లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి, పౌరులు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వలసపోవాల్సి వస్తోంది. సైన్యం అణచివేత చర్యలు మరియు మానవ హక్కుల ఉల్లంఘనలపై అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆర్థికంగా చూస్తే, తిరుగుబాటు మరియు అంతర్యుద్ధం కారణంగా మయన్మార్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. విదేశీ పెట్టుబడులు వెనక్కి మళ్లాయి, పారిశ్రామిక ఉత్పత్తి ఆగిపోయింది, మరియు నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణం పెరగడం మరియు కరెన్సీ విలువ తగ్గడం వంటి సమస్యలు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను దారుణంగా దెబ్బతీశాయి. దేశంలో నిత్యావసర వస్తువుల కొరత తీవ్రంగా ఉంది.మయన్మార్ ఎదుర్కొంటున్న సంక్షోభం, ప్రజాస్వామ్య వ్యవస్థల బలాన్ని సూచిస్తుంది. రాజకీయ పరిష్కారం లేకుండా, ఈ దేశం నుండి శరణార్థులు పొరుగు దేశాలకు (ముఖ్యంగా భారత్, థాయ్లాండ్లకు) వలసపోవడం వల్ల ఈ ప్రాంత భద్రతకు కొత్త సవాళ్లు ఏర్పడుతున్నాయి. మయన్మార్లో స్థిరత్వం ఏర్పడాలంటే ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణ, సైన్యం రాజకీయాల నుండి వైదొలగడం మరియు జాతిపరమైన విభేదాలను పరిష్కరించడం చాలా అవసరం.

**భారత్ స్థిరత్వానికి కారణాలు :** పశ్చిమ మీడియా కథనాల ప్రకారం, పొరుగు దేశాలలో అల్లకల్లోలం ఉన్నప్పటికీ భారత్ స్థిరంగా ఉండడానికి ప్రధానంగా దశాబ్దాలుగా తీసుకున్న ఆర్థిక సంస్కరణలు మరియు బలమైన రాజకీయ వ్యవస్థ కారణం. ఈ స్థిరత్వం దేశాన్ని ముందుకు నడిపిస్తోంది.

**1. పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ :** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆర్థిక మాంద్యం, వృద్ధి మందగమనం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరమైన వృద్ధిని కనబరుస్తోంది. ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత్ స్థిరంగా సంవత్సరానికి 6% నుండి 8% మధ్య వృద్ధి రేటును నమోదు చేస్తోంది. ఈ వేగవంతమైన వృద్ధి, దేశంలో ఉద్యోగ కల్పన మరియు పెట్టుబడులను పెంచుతూ, సాధారణ ప్రజలలో ఆర్థిక విశ్వాసాన్ని నిలబెడుతోంది.

భారత్ యొక్క విదేశీ మారక నిల్వలు చాలా పటిష్టంగా ఉన్నాయి. దేశం వద్ద సుమారు $700 బిలియన్లకు పైగా నిల్వలు ఉండటం ఒక ముఖ్యమైన రక్షణ కవచం లాంటిది. ఈ నిల్వలు దాదాపు 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. పొరుగు దేశాలతో పోలిస్తే ఇది చాలా భద్రమైన స్థితి. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ హెచ్చుతగ్గులకు లోనైనప్పుడు లేదా దిగుమతులు పెరిగినప్పుడు ఈ నిల్వలు ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు మరో ప్రధాన కారణం బ్యాంకింగ్ సంస్కరణలు. 2013లో అస్థిర ఆర్థిక వ్యవస్థల జాబితాలో ఉన్న భారత్, ఆ తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసింది. గతంలో అధికంగా ఉన్న మొండి బకాయిలు (తీర్చని రుణాలు) ఇప్పుడు దాదాపు 3%కి తగ్గాయి. అంతేకాకుండా, సాంకేతిక సేవలు (ఐటీ), ఔట్సోర్సింగ్ వంటి సేవల ఎగుమతులు దేశ స్థూల ఉత్పత్తిలో (జీడీపీ) దాదాపు 15% వరకు ఉంటున్నాయి. ఈ వైవిధ్యభరితమైన ఆర్థిక నిర్మాణం, అంతర్జాతీయ ఒడిదొడుకులను తట్టుకునే శక్తిని ఇస్తుంది.

**2. ద్రవ్య క్రమశిక్షణ :** భారత్ తన ఆర్థిక నిర్వహణలో ద్రవ్య క్రమశిక్షణ (ఆర్థిక నియంత్రణ) పాటించడం వలన సంక్షోభాలను నివారించగలిగింది. మహమ్మారి సమయంలో 9% ఉన్న బడ్జెట్ లోటును భారత్ కేవలం కొన్ని సంవత్సరాలలోనే 5% కంటే

# రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతున్న సిఐఐ సదస్సు

● పరిశ్రమల స్థాపనకు అనుకూల మైన వాతావరణం ● భారీగా పెట్టుబడులను ఆకర్షించే పనిలో సిఎం చంద్రబాబు ● అదే బాటులో పలు దేశాలు పర్యటించి వచ్చిన మంత్రులు ● రూ.9.76లక్షల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు షురూ ● కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషితో పారిశ్రామిక పథాన రాష్ట్రం



వాసంశెట్టి సుభాష్
ఏపి కార్మిక మంత్రి
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

(నిన్నటి సంచిక తరువాయి)

**ఏటా 500 నుంచి 1500 పరిశ్రమలు :** 2014 జూన్ నుంచి 2019 వరకూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో 6582 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలుఏర్పాటయ్యాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 3038 పరిశ్రమలు ఏర్పాటు కాగా, ఐదేళ్లలో 2319 కోట్లు ఎంఎస్ఎంఈ రంగంలో పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో 67,428 మందికి ఉపాధి లభించింది. ప్రధానంగా కాటన్, టెక్స్టైల్స్ అండ్ గార్మెంట్స్, కెమికల్స్, ఆగ్రో, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, సిరామిక్, ప్లాస్టిక్, గోనెసంచులు, స్టీల్ సామగ్రి, రక్షణ రంగ విడి భాగాలు, ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమలు పెద్దసంఖ్యలో ఏర్పాటు కాగా రూ. 7145 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 17 భారీ పరిశ్రమల ద్వారా రూ. 2,339 కోట్ల పెట్టుబడులతో 6,820 మందికి ఉపాధి అవకాశాలు దొరికాయి.

**రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలివే :** చంద్రబాబు గత పాలనలో వీర్లుపాడు మండలంలోని నరసింహరావుపాలెంలో సహ్యాద్రి ఇండస్ట్రీస్, నందివాడలో ఉమా స్పిన్టెక్ ఇండియా, జగ్గయ్యపేటలోని తిరుమలగిరిలో ఇందూ టెక్స్టైల్స్, మదినేపల్లిలోనిసింగరాయపాలెంలోగ్రోవెల్ ప్రాసెసర్స్, కృత్తివెన్నులోని మునిపెడలో ఎన్జీఫాస్ఫేట్స్, బాపులపాడు మండలంలోని కోడూరుపాడులోమిలేష్ మెరైన ఎక్స్పోర్ట్స్, రేమల్లెలో మోహన్ స్పిన్టెక్స్ ఇండియా, వత్సవాయి పరిధిలోని బహ్మవరంలో 4స్పిన్టెక్, కోడూరు పరిధిలోని కవులూరులో ఎన్సీఎల్ ఆల్టెక్, కంచికచర్ల పరిధిలోని కీసరలో ఇన్విటా కెమికల్స్ తదితర సంస్థలు వచ్చాయి. మరో 11 భారీ పరిశ్రమలు కూడా నిర్మాణ దశలో ఉండగా మల్లవల్లిలోని అశోక్ లేలాండ్ లిమిటెడ్ కంపెనీ జగన్ రాకతో ప్రారంభం కాకుండా నిలిచిపోయింది.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు సంక్షేమాన్ని మాత్రమే నమ్ముకుని.. పారిశ్రామిక ప్రగతిని మాత్రం గాలికి వదిలేసింది. చివరకు ఏపీకి వచ్చిన పరిశ్రమలను కూడా తిరిగి వెనక్కి పంపించిన ఘటనలు ఉన్నాయి.

దీంతో అమర్ రాజా కంపెనీ తన కంపెనీ విస్తరణకు తెలంగాణకు వెళ్లిపోయింది. ఇలా కొత్త పరిశ్రమల జాడ లేకపోవడంతో.. ఉద్యోగాల కల్పన లేకుండా పోయింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెట్టించడంపైనే తన శ్రద్ధ పెట్టింది.ఐటీ శాఖ మంత్రిగా నారా లోకేష్ తనదైన పాత్ర పోషిస్తుండటంతో.. అధికారంలోకి వచ్చిన 10నెలలలోనే చాలామంది పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చారు. తన బృందంతో అమెరికా వెళ్లిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్.. దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. దీని ఫిలితాలు ఇప్పుడు కనిపిస్తున్న విషయం తెలిసిందే. ఏపీలో పరిశ్రమలతో పాటు ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలు, రాయితీలను ప్రకటిస్తోంది. మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడంతో పాటు.. భూ కేటాయింపులు కూడా చేస్తోంది. ఇది ఎంత మాత్రం వైసీపీ నేతలు జీర్ణించుకోలేక




పోతున్నారు. దీంతో పరిశ్రమలకు భూ కేటాయింపులు, రాయితీలపై విష ప్రచారం చేస్తున్నారు. వాటికి భూ కేటాయింపులు అవసరమా అని ప్రజల్లో ఒక రకమైన అయోమయాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.విశాఖ నగరాన్ని ఐటి హబ్ గా మార్చాలనే లక్ష్యంగా పెట్టుకున్న సీఎం చంద్రబాబు దీనిలో భాగంగా టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలతోపాటు.. కాపులుప్పాడలో డేటా సెంటర్ కోసం ఎకరానికి 50 లక్షలు చొప్పున 56.36 ఎకరాలు, మధురవాడలోని హిల్ నెంబర్ 3 లో ఐటీ క్యాంపస్ కోసం ఎకరా భూమి కోటిరూపాయల చొప్పున.. 3.5 ఎకరా లను కేటాయించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి తీసుకురావడానికి రెండేళ్ల గడువు విధించింది. ఇవి అందుబాటులోకి వస్తే లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉంది. కానీ వైసీపీ దీనిపై విష ప్రచారం చేస్తోంది. అప్పనంగా కంపెనీలకు భూములు కట్టబెడుతుందన్న ఉద్దేశాన్ని బయటపెడుతుంది. కానీ పెద్ద పెద్ద కంపెనీలు రావడానికి ఏ ప్రభుత్వం అయినా తమ వంతు ప్రయత్నాలు చేసి ప్రోత్సాహకాలు అందిస్తేనే అవి వస్తాయని..దాని వల్ల భవిష్యత్తులో ఆ రాష్ట్రం బాగుపడుతుందనే విషయాన్ని మాత్రం మరిచి పోతుంది.

# బిజినెస్



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 12.16 పాయింట్లు నిఫ్టీ 3.35 పాయింట్ల లాభం**

**డాలర్‌తో రూపాయి మారకం విలువ 88.68**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..ఆ తర్వాత లాభాల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, శుక్రవారం వెలువడనున్న బిహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనికితోడు మూడు రోజుల వరుస రాణించిన వేళ మదుపర్లు స్వీకరణకు దిగడంతో సూచీలు స్వల్ప లాభాలకు పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 84,525.89 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,466.51) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఇంట్రాడేలో 84,253.05 వద్ద కనిష్ఠాన్ని తాకింది. తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ 84,919.43 వద్ద గరిష్ఠాన్ని తాకింది. తర్వాత అమ్మకాల ఒత్తిడితో కేవలం 12.16 పాయింట్లు లాభపడి 84,478.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 3.35 పాయింట్ల లాభంతో 25,879.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.68గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, టీసీఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ట్రెంట్, టాటా స్టీల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.80 డాలర్ల వద్ద ఉండగా.. బంగారం ఔన్సు 4237 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యమహా ఎక్స్ ఎస్ ఆర్ 155 వచ్చేసింది




ముంబై, 12 నవంబర్ 2025: ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ప్రపంచ వ్యాప్తం గా ప్రశంసలు పొందిన తన ఆధునిక రెట్రో స్పోర్ట్ బ్రాండ్ - సరికొత్త ఎక్స్ ఎస్ ఆర్155 ను భారతదేశంలో ఆవిష్కరిం చింది. కంపెనీ తన మొదటి ఈవీ లు - ఆవిష్కరించింది. ఇది సుస్థిర చలనశీలత కోసం యమహా దీర్ఘకాలిక దృక్పథంలో ఒక ప్రధాన ముందడుగు. ఈ ఉత్సాహాన్ని పెంచుతూ, యమహా తన %ఖ్రీ% పోర్ట్ఫో లియోను యువ, డైనమిక్ రైడర్ల కోసం రూపొందించిన మరింత బలోపేతం చేస్తోం ది. ఈ ఆవిష్కరణలతో, యమహా ప్రీమియం %ం% డీలక్స్ మోటార్సైకిల్ విభాగాల లో తన నాయకత్వాన్ని బలోపేతం చేస్తూనే ఉంది, అదే సమయంలో మారుతున్న కొనుగోలుదారు ప్రాధాన్యత లకు అనుగుణంగా కొత్త మొబిలిటీ వర్గాలలోకి విస్తరిస్తోంది.

యమహా మోటార్ ఇండియా గ్రూప్ చైర్మన్ ఇటారు ఒటాని మాట్లాడుతూ "యమహా ప్రపంచ వృద్ధి వ్యూహానికి భారతదేశం కేంద్రంగా ఉంది -ఇది ప్రీమియం, ఎలక్ట్రిక్ మొబిలిటీ విభాగా లలో మేం అపార సామర్థ్యాన్ని చూసే మార్కెట్. ఎక్స్ ఎస్ ఆర్ బ్రాండ్, మా కొత్త ఈవీ మోడల్స్, ఎఫ్ జెడ్ రేవ్ పరి చయం మా ఉనికిని బలోపేతం చేయడంలో, భారతదేశ మారుతున్న మొబిలిటీ ల్యాండ్స్కేప్తో సమ లేఖ నం చేయడంలో నిర్ణయాత్మక అడుగును సూచిస్తుంది. ఈ ఆవిష్కరణలతో, సుస్థిర రవాణా వైపు దేశ పరివర్త నకు స్పందిస్తూ, పనితీరు, డిజైన్, సాంకేతికతను కోరుకునే రైడర్లతో మా సంబంధాన్ని మరింతగా పెంచుకుం టున్నాం. భారతదేశ వికసిత్ భారత్ దృష్టికి మద్దతు ఇవ్వబడిన, యమహా ప్రపంచ పర్యావరణ ప్రణాళిక 2050 ద్వారా మార్గనిర్దేశం చేయబడి, తన విభిన్న కస్టమర్ల కోసం నిర్మించిన ఉత్పత్తుల ద్వారా భారత దేశంలో విలువను సృష్టించడంపై మా దృష్టి కొనసాగుతుంది" అని అన్నారు.

## లాభాల్లోకి తిరిగి వచ్చిన ఐస్ మేక్

ICE MAKE
Trusted Cooling Partner

హైదరాబాద్, ˉ 2025: పారిశ్రామిక, వాణిజ్య , పాడి పరిశ్రమ రంగాలలో వినూత్న శీతలీకరణ పరిష్కారాలను అందించే ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. మెరుగైన డిమాండ్, కార్యాచరణ పునరుద్ధరణను ప్రతిబింబిస్తూ, బలమైన ఆదాయ వృద్ధిని కంపెనీ నివేదించింది. దీనితో పాటుగా లాభదాయకత బాట పట్టినట్లు వెల్లడించింది.రెండో త్రైమాసికం (స్టాండలోన్)లో, కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం ?148.70 కోట్లుగా ఉంది. ఇది ఇయర్ ఆన్ ఇయర్ 47 శాతం మరియు త్రైమాసికానికి 33 శాతం వృద్ధిని నమోదు చేసింది. పన్నుకు ముందు లాభం ?1.97 కోట్లుగా కంపెనీ నివేదించింది.

లిమిటెడ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌చంద్రకాంత్ పి పటేల్ మాట్లాడుతూ "మా ప్రధాన వ్యాపార విభాగాలలో మెరుగైన మార్కెట్ ట్రాక్షన్ ద్వారా బలమైన రికవరీని రెండవ త్రైమాసికం ప్రతిబింబిస్తుంది. మా విస్తరణ వ్యూహం ద్వారా రాబోయే త్రైమాసికాల్లో లాభదాయకత వృద్ధిని అందించగలమని మేము నమ్మకంగా ఉన్నాము. సుమారు ?160ం కోట్ల బలమైన ఆర్డర్ బుక్, విస్తరిస్తున్న ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో మరియు స్పష్టమైన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఆరోగ్య సంరక్షణ , లాజిస్టిక్స్ రంగాలలో శీతలీకరణ మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

## కార్పొరేట్ వర్క్‌షాప్‌లతో మైగ్రేన్ అవగాహన




భారతదేశ శ్రామిక శక్తి ఉత్పాదకతను ప్రభావితం చేసే అత్యంత తక్కువగా అంచనా వేయబడిన ప్రజారోగ్య సవాళ్లలో ఒకదాన్ని పరిష్కరించడానికి, ప్రపంచంలోని ప్రముఖ ఆధారిత బయోఫార్మాస్యూటికల్ కంపెనీలలో ఒకటైన ఫైజర్‌తో కలిసి, బ్రెయిన్ సస్టైనబుల్ హెల్త్ అవుట్‌కమ్స్ ఫౌండేషన్ , రాబోయే వారాల్లో హైదరాబాద్‌లోని కార్పొరేట్ సంస్థలలో నిర్వహించబడే మైగ్రేన్ అవగాహన మరియు వర్క్‌షాప్ ఉత్పాదకత వర్క్‌షాప్‌ల శ్రేణిని ప్రారంభించింది.

మైగ్రేన్ "కేవలం" తలనొప్పి కాదు - ఇది ఏకాగ్రత, పనితీరు మరియు మానసిక స్థితిని అంతరాయం కలిగించే నాడీ సంబంధిత వ్యాధి. ది జర్నల్ ఆఫ్ హెడేక్ అండ్ పెయిన్‌లో ప్రచురించబడిన సాహో మరియు సహచరులు చేసిన 2025 అధ్యయనం ప్రకారం, మైగ్రేన్ ప్రపంచవ్యాప్తంగా వైకల్యానికి రెండవ ప్రధాన కారణం, అలాగే 15%-%49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో వైకల్యానికి ప్రధాన కారణం, ఇది భారతదేశ పని చేసే వయస్సు జనాభాలో ప్రధానమైనది. భారతదేశం మైగ్రేన్ కారణంగా వార్షిక ఉత్పాదక సమయంలో 3%-4% కోల్పోతుంది, ప్రశాంతంగా వర్తమానం నుండి - తీవ్రమైన నొప్పితో బలహీనంగా ఉన్నప్పుడు పనిచేసే ఉద్యోగుల. అయినప్పటికీ చాలా మంది వ్యక్తులు నిర్ధారణ చేయబడకుండా, చికిత్స పొందకుండా లేదా తప్పుగా అర్థం చేసుకోబడకుండా ఉన్నారు.

"మైగ్రేన్ అనేది వ్యక్తులను మాత్రమే కాకుండా సంస్థలను మరియు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య. మైగ్రేన్ ఉన్నవారు తరచూగా తప్పుగా అర్థం చేసుకోబడతారు. పని ప్రదేశాలు పరిస్థితిని గుర్తించడంలో మరియు ప్రభావిత ఉద్యోగులకు మద్దతు ఇవ్వడంలో సహాయపడటం ద్వారా, ఆరోగ్యకరమైన మరియు సానుభూతితో కూడిన పని వాతావరణాలను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము, "అని అధ్యక్షుడు ప్రొఫెసర్ మూర్తి అన్నారు.

ఫైజర్ ఇండియాలోని మెడికల్ అఫైర్స్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ పంకజ్ గుప్తా మాట్లాడుతూ, "మైగ్రేన్ అనేది భారతదేశంలో తరచుగా తక్కువగా అంచనా వేయబడిన ప్రజారోగ్య సవాలు. దీనిని 'సాధారణం'గా పరిగణిస్తారు కానీ తరచుగా తలనొప్పిగా తప్పుగా నిర్ధారణ చేయబడుతుంది, ఇది లక్షలాది మంది పని చేసే వయస్సు గల పెద్దలను ప్రభావితం చేస్తుంది మరియు భారతదేశంలో సంవత్సరానికి 17 రోజులకు పైగా ఉత్పాదకత నష్టానికి దారితీస్తుంది. ఫైజర్‌లో, ఆరోగ్యకరమైన, మరింత స్థితిస్థాపక పని వాతావరణాలతో వ్యక్తుల మరియు సంస్థల సాధికారత కల్పించే అవగాహనా, ముందస్తు రోగ నిర్ధారణ మరియు విస్తృత పరిష్కారాలను పెంపొందించడం ద్వారా స్థిరమైన శ్రామిక శక్తికి మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము.

### డబ్ల్యూ డి బ్లూఎస్ఎన్ 5100ని వీఎం ఈఎస్ఎస్‌డీ విడుదల



నేటి సృష్టికర్తలు మరియు నిపుణుల కోసం రూపొందించబడిన డబ్ల్యూ డి బ్లూ ఎస్ ఎన్ 5100 ఎన్ వి ఎం ఈ "ఎస్ ఎస్ డి పనితీరులో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. ఏ ఐ-ప్రారంభించబడిన వర్క్‌ఫ్లోలను వేగవంతం చేయడానికి, డిమాండ్ ఉన్న ఉత్పాదకత పనులను నిర్వహించడానికి మరియు 4కె మరియు 8కె వీడియో ఎడిటింగ్‌ను క్రమబద్ధీకరించడానికి రూపొందించబడిన ఈ డ్రైవ్, మునుపటి తరం 3 తో పోలిస్తే 30% వరకు అధిక పనితీరును అందించింది. సాన్ డిస్క్ బి సి ఎస్ 8 క్యు ఎల్ సి 3డి సి బి ఏ ఎన్ ఏ ఎం డి ద్వారా ఆధారితం మరియు సాన్ డిస్క్ న్ కేచ్ "4.0 టెక్నాలజీతో మెరుగుపరచబడిన డబ్ల్యూ డిబ్లూ ఎస్ ఎన్ 5100 ఎన్ వి ఎం ఈ "ఎస్ ఎస్ డి 7,100 ఎం బి/ఎస్1 (1టి బి-2టిబి మోడళ్లు) వరకు రీడ్ స్పీడ్లు సాధ్యమైంది.500జి బి నుండి 4టి బి2 వరకు నిల్వ సామర్థ్యాలతో* , ఈ ఎస్ ఎస్ డి వేగవంతమైన పెద్ద-ఫైల్ బదిలీలను, భారీ అప్లికేషన్లకు మెరుగైన ప్రతిస్పందనను మరియు నేటి డేటా-ఇంటెన్సివ్ వర్క్‌ఫ్లోల నమ్మకమైన పనితీరును నిర్ధారిస్తుంది.డబ్ల్యూ డి బ్లూ ఎస్ ఎన్ 5100 ఎన్ వి ఎం ఈ ఎస్ ఎస్ డి యొక్క ముఖ్య లక్షణాలు 7,100 ఎం బి /ఎస్ వరకు రీడ్ స్పీడ్ తో పి సి ఐ ఈ జెన్ 4.0 పనితీరు (1టి బి%-%2టి బి మోడళ్లు), మునుపటి తరం 3 తో పోలిస్తే 30% వరకు వేగవంతమైన వేగాన్ని అందిస్తుంది.

## జెన్‌ఏఐ స్కిల్ క్యాటలిస్ట్‌లో లక్షమందికి శిక్షణ




ప్రపంచంలోని ఒ1 ఏ ఐ సి ఆర్ ఎం అయిన సేల్స్‌ఫోర్స్, భారతదేశం అంతటా అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఏ ఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేసే దేశవ్యాప్తంగా ఏ ఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం అయిన ' యువఏఐ భారత్: జెన్‌ఏఐ స్కిల్ క్యాటలిస్ట్ ' కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి టాలెంట్ యాక్సిలరేటర్ మరియు ఎడ్టెక్ సంస్థ స్మార్ట్‌బ్రిడ్జ్‌తో తన సహకారాన్ని ఈరోజు ప్రకటించింది . ఈ కార్యక్రమం 2026 చివరి నాటికి 100,000 మంది అభ్యాసకులకు అధిక-నాణ్యత ఏ ఐ శిక్షణను అందించడానికి సేల్స్‌ఫోర్స్ యొక్క ఉచిత ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ అయిన ట్రైల్‌హెడ్‌ను ఉపయోగించుకుని, విద్యాసంస్థలు మరియు పరిశ్రమల నుండి అభ్యాసకులను లక్ష్యంగా చేసుకుంటుంది.

సేల్స్‌ఫోర్స్ సౌత్ ఆసియా అధ్యక్షురాలు మరియు సి ఈ ఓ అరుంధతి భట్టాచార్య మాట్లాడుతూ, "అపారమైన ప్రతిభ కలిగిన భారతదేశం, ప్రపంచ ఏ ఐ పరివర్తనలో పాల్గొనడమే కాదు - దానిని నడిపించడానికి సిద్ధంగా ఉంది. ఈ అపూర్వమైన ఏ ఐ అవకాశాన్ని అన్లాక్ చేయడానికి, భవిష్యత్తును ఆవిష్కరించడానికి మరియు నిర్మించడానికి మన ప్రజలను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఏఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేయాలి. స్మార్ట్‌బ్రిడ్జ్‌తో మా భాగస్వామ్యం ఇండియాఏఐ లక్ష్యాన్ని మరింత పెంచుతుంది మరియు విశ్వసనీయమైన, సమగ్ర ఆవిష్కరణలను పెంపొందించడానికి సేల్స్‌ఫోర్స్ యొక్క లోతైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, మున్ముందు గా ఏజెంట్ యుగంలో, ఏ ఐ అందరికీ అధికారం ఇచ్చే భవిష్యత్తును నిర్మించడానికి ఉపయోగపడుతుంది." అన్నారు.

అమరేందర్ స్మార్ట్‌బ్రిడ్జ్ వ్యవస్థాపకుడు %ం%సి ఈ ఓ కట్కామ్ " స్మార్ట్‌బ్రిడ్జ్ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక నైప ుణ్యా ాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం మా లక్ష్యం. సేల్స్‌ఫోర్స్ మరియు ఇండియాఏఐతో భాగస్వామ్యం చేయడం ద్వారా, దేశవ్యాప్తంగా ఈ దార్శనికతను పెంచుకోవచ్చు - భవిష్యత్తులో పనిచేసే రంగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన ఆచరణాత్మక, ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న ఏ ఐ నైపుణ్యాలతో విద్యార్థులు, విద్యావేత్తలు మరియు నిపుణులను శక్తివంతం చేయడం."అని అన్నారు.

## డిసెంబర్ 1 నుంచి ఢిల్లీలో ఇండియన్ పికిల్‌బాల్ లీగ్

INDIAN PICKLEBALL LEAGUE

న్యూ ఢిల్లీ : భారత క్రీడా క్యాలెండర్‌లో ఒక కొత్త అధ్యాయం మొదలుకానుంది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పికిల్‌బాల్ ఆట లీగ్ రూపంలో ముందుకు రాబోతోంది. దేశంలో తొలి అధికారిక పికిల్‌బాల్ లీగ్ (ఐపీబీఎల్) పోటీలు డిసెంబర్ 1-7 తేదీల్లో న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ లీగ్‌కు ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేషన్ (ఐపీఏ) అనుమతితో పాటు క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తింపు లభించింది. తొలి ఎడిషన్‌లో దేశ, విదేశాలకు చెందిన మేటి, వర్ధమాన క్రీడాకారులతో కూడిన జట్లు తలపడతాయి. వారం రోజుల పాటు రౌండ్-రాబిన్, నాకౌట్ ఫార్మాట్‌లో మ్యాచ్‌లు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి.

లీగ్ ప్రారంభంపై ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యవీర్ సింగ్ భుల్లార్ హర్షం వ్యక్తం చేశారు. .'ఐపీబీఎల్ రాక భారత్‌లో పికిల్‌బాల్ క్రీడకు ఒక చారిత్రక ఘట్టం. క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ సమాఖ్య ఐపీఏ ఈ లీగ్‌కు అనుమతి ఇచ్చింది. ఇది క్రీడను తదుపరి స్థాయికి తీసుకెళ్తుంది. ఐపీఏ క్షేత్రస్థాయిలో పునాదులు బలంగా వేసింది. ఇప్పుడు ఐపీబీఎల్ ద్వారా అందరిలో ఫిట్‌నెస్ పెంచడం, ఎక్కువమంది ఆడేలా ప్రోత్సహించడం మా లక్ష్యం' అని ఆయన తెలిపారు.

## బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ అత్యధిక త్రైమాసిక పనితీరు

BLS INTERNATIONAL

భారతీయ బహుళ-జాతీయ సంస్థ, ప్రభుత్వాలు, పౌరులకు విశ్వసనీయ ప్రపం చ సాంకేతికత-ఆధారిత సేవల భాగస్వామి అయిన బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికం, అర్ధ సంవత్సరానికి తన ఏకీకృత ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ మరోసారి అత్యధిక త్రైమాసిక పనితీరును నమోదు చేసింది. పలు భౌగోళిక ప్రాంతాలలో కీలకమైన కాంట్రాక్ట్ విజయాలు, వ్యూహాత్మక చొరవలతో తన ప్రపంచ ఉనికిని బలోపే తం చేయడం, తన పోర్ట్‌ఫోలియోను వైవిధ్యప రచడం కొనసాగించింది.

ఒక పెద్ద పరిణామంలో, చైనా అంతటా భారతీయ వీసా దరఖాస్తు కేంద్రాలను స్థాపించడానికి, నిర్వహించడానికి భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ కంపెనీకి మూడేళ్ల కాంట్రాక్టును ఇచ్చింది. ఈ విజయం భారత ప్రభుత్వంతో బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ యొక్క దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని, కాన్సులర్ సేవల రంగంలో తన సుస్థిర డెలివరీ నైపుణ్యాన్ని నొక్కి చెబుతుంది. అదనంగా, బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ కజకిస్తాన్‌లో సైప్రస్ వీసా ప్రాసెసింగ్ కార్యకలాపాలను గెలుచుకుం ది, మధ్య ఆసియాలో తన ఉనికిని మరింత పటిష్టం చేసుకుంది.

ఈ త్రైమాసికం స్థిరమైన వ్యాపార జోరు, కార్యాచరణ శ్రేష్ఠతను ప్రదర్శించింది. ఇది బలమైన ఆదాయ వృద్ధికి, మెరుగైన లాభదాయకతకు దారితీసింది. విస్తరిస్తున్న ప్రపంచ కార్యకలాపాలు, క్రమశిక్షణ అమలు, కొత్త ఒ ప్పంద విజయాలు, మెరుగైన సామర్థ్యాలు మార్జిన్ విస్తరణకు దారితీస్తుండటంతో, బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ దృఢమైన వృద్ధి పథంలో కొనసాగుతోంది. కంపెనీ స్థిరమైన పనితీరు, వైవిధ్యభరిత పోర్ట్‌ఫోలియో దాని ఘన ఆర్థిక ఫలితాలకు మద్దతు ఇస్తూనే ఉన్నాయి, ఇది తరువాతి త్రైమాసికంలో వివరణాత్మక ఫలితాలకు బలమైన సందర్భాన్ని ఏర్పరుస్తుంది.

## అంతర్జాతీయంగా గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సాహం

**గిరిజన వర్గాలకు సాధికారత కల్పించేందుకు కృషి**

**వారి చేతివృత్తి నైపుణ్యాన్ని విశ్వ వ్యాప్త గుర్తింపు తెద్దాం**

**కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్**



ఎగుమతి సామర్థ్యం ఉన్న అన్ని గిరిజన ఉత్పత్తులకు ఈ-కామర్స్ వేదికలు, వస్తు ప్రదర్శన - అమ్మకాలకు సంబంధించిన అంతర్జాతీయ సౌకర్యాలు, టోకు- రిటైల్ వాణిజ్య వ్యవస్థలతో సహా వివిధ మార్గాల ద్వారా వాణిజ్య శాఖ నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ రోజు ఢిల్లీలో జరిగిన గిరిజన వ్యాపార సమ్మేళనం- 2025లో ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువాల్ ఓరం కూడా హాజరయ్యారు.

గిరిజన వ్యవహారాలు, సాంస్కృతిక మంత్రిత్వ శాఖల సహకారంతో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పరిశ్రమల- అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) ఈ సమ్మేళనాన్ని నిర్వహించింది. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తోన్న జనజాతీయ గౌరవ్ వర్ష్ సమయంలో చేపట్టిన ఈ సమ్మేళనం ఒక కీలక ఘట్టంగా నిలిచిపోతుంది. దేశీయ, ప్రపంచ మార్కెట్లలో గిరిజన ఉత్పత్తులకు సరియైన గుర్తింపు, మార్కెట్ అవకాశాలను పొందేలా చూసుకునేందుకు ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమాలను బలపేతం చేయటానికి ఒక పథకాన్ని తయారు చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లు.. గిరిజన వస్తువులు, చేతిపనులకు అపారమైన అవకాశాలను అందిస్తున్నాయని పీయూష్ గోయల్ అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఈ సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

గిరిజనులు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా స్వయంసమృద్ధిగా మారుతుందని ప్రధానమంత్రి విశ్వసిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. గిరిజన, మారుమూల ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ ప్రగతి ఫలాలు అందేలా చూడటంలోనే భారతదేశ వృద్ధి, అభివృద్ధి ఆధారపడి ఉందని ఆయన అన్నారు. గిరిజన, దేశీయ వర్గాల అభ్యున్నతి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశంగా ఉందన్న ఆయన.. ఇది సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి విషయంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని పీయూష్ గోయల్ పునరుద్ఘాటించారు.

## తాప్సీ ఆవిష్కరించిన 'రీక్లెయిమ్ యువర్కర్ల్స్' డవ్




3 అక్టోబర్, ముంబయి, ఇండియా: నిజమైనఅందం, అందంప్రమాణాలుపునర్ నిర్వచించడంలో భారతదేశం లోడవ్మిమించినవాళ్లుమరొకరులేరు. అందానికిఉన్న సంకు చితమైన నిర్వచనాలు యువతుల ఆత్మగౌరవాన్ని ఎలా దెబ్బతీస్తాయోనొక్కిచెప్పిన"స్టాప్ ది బ్యూటీ టెస్ట్" నుంచి బయోడేటాలలో అందంగురించి దురభిప్రాయాలుపరిష్కరించే "మదర్‌మోనియల్స్" వరకు, డవ్వదేపదే యథాతథ స్థితిని సవాలు చేస్తూస్థాపిత నిబంధనలను ప్రశ్నించింది. సరికొత్తప్రచారం 'రీక్లెయిమ్యు వర్కర్ల్స్ 'లోనటి తాప్సీపన్నూతోడుగాభారతదేశ ˉమంతటా గిరజాల జుట్టు గల మహిళల అందం, బలం, ప్రామాణిక తసంబరాలనుడప్జరుపుకుంటోంది. ఇది కేవలం ఒకప్రచారం కాదు- ఇది ఒక ఉద్యమం. తన జుట్టును "మచ్చిక చేసుకోవడానికి" ఒత్తిడిని అనుభవించిన ప్రతి స్త్రీనిగర్వంగా గిరజాలతోఉండమనిపిలుపునిస్తుంది.

ఈ ప్రచారంలోభాగంగాప్రతిభకు, నిర్భీతికిపేరుగాంచిన తాప్సీ నటించిన ఒక ఉత్తేజకరమైన చిత్రంఉంటుంది. ప్రతీదాంట్లోనూతమగుర్తింపునితిరిగిపొందుతున్నమహిళలకుఇందులో ఆమె వ్యక్తిత్వం, విశ్వాసం, కాలం చెల్లిన అందం నిబంధనల నుంచి విముక్తి గురించి మాట్లాడతారు.

ఈ ప్రచారంగురించితాప్సీపన్నూమాట్లాడుతూ, "డవ్ని సంప్రదించినవ్యక్తిగాఈ ప్రచారం నా హృదయానికి చాలా దగ్గరగా ఉంది. జుట్టు గురించి మాత్రమే కాదువిశ్వాసం, గుర్తింపు, స్వీయ-అంగీకారం గురించి నేనుమాట్లాడాలనుకుంటున్నాను. నా వంకీల జుట్టు ఎలాఉందోఅలా నేను సమున్నతంగాగర్వంగా నిలబడుతున్నతీరునుఅమ్మాయిలు చూడాలని నేను కోరుకుంటున్నాను. వంకీలకుసొంత వ్యక్తిత్వం ఉంటుంది, అవిఎలాఉంటాయోఊహించడంకష్టంకానీ, మీరు వాటిని మచ్చికచేసుకోవడంనేర్చుకున్న తర్వాతఅవి మీ బలం అవుతాయి. మీవంకీలతోఒపిగ్గాఉండాలనిప్రతి యువతికిచెప్తున్నాను.వాటిగురించి తెలుసుకోండి. ఒక రోజుమీరు వెనక్కి తిరిగి చూసుకుని వాటిని ఎందుకు మార్చాలనుకున్నారోమీరేఆశ్చర్యపోతారు" అన్నారు.

మహిళలు తమ శిరోజాలనుఎలా చూస్తారో పునరాలోచించుకోవాలని'రీక్లెయిమ్ యువర్కర్ల్స్' ఆహ్వానిస్తోంది.వాటిని మార్చడం, నిటారుగా చేయడం లేదా నియంత్రించాల్సిన అవసరం లేదు, అవి శక్తిమంతమైనవి, ఆనందకరమైనవి, మీకుమాత్రమే ప్రత్యేకమైనవి. సమానత్వాన్నితరచూమాట్లాడే ఈ ప్రపంచంలో భిన్నమైనవాటితోవేడుకజరుపుకోవాలనిడవ్ నిర్ణయించింది."అందమనేదిసాధికారతకల్పించాలితప్పపరిమితి విధించరాదనిమేమునమ్ముతాం" అన్నారుయూనిలీవర్ హేర్ కేర్ వైస్ ప్రెసిడెంట్ సాయిరామ్సుబ్రమణియన్. "ఈ ప్రచారంద్వారావంకీలకువాటికిదక్కాల్సిన ప్రేమను మేముఅందించాలనుకుంటున్నాం. నిజాయితీ, ధైర్యం, వాస్తవానికిప్రతీకగా ఉండేతాప్సీ దీనికిసరైన స్వరం.

## రికార్డు సృష్టించిన ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్..

airtel Payments Bank

ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఇవాళ, 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్వార్టర్) సంబంధించిన తమ ఆర్థిక ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. బ్యాంక్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా, ఈ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ. 800 కోట్ల మార్కును విజయవంతంగా అధిగమించింది. ఇది గత సంవత్సరంతో పోల్చి చూసినట్లయితే, ఏకంగా 19.4 శాతం బలమైన వృద్ధిని సూచిస్తోంది. ఈ ముఖ్యమైన త్రైమాసికంలో ఈబిఐడిఏ విలువ రూ. 89.3 కోట్లుగా నమోదైంది. ఇది గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 17.4 శాతం అధికంగా ఉంది. అంతేకాక, బ్యాంక్ యొక్క నికర లాభం కూడా ఈ త్రైమాసికానికి రూ. 11.8 కోట్లకు గణనీయంగా పెరిగింది.బ్యాంక్ యొక్క వార్షిక గ్రాస్ మర్చండైజ్ విలువ ఏకంగా రూ. 4,560 బిలియన్లకు చేరుకుంది. ఈ అసాధారణమైన పెరుగుదల, బ్యాంక్ అందిస్తున్న 'సేఫ్ సెకండ్ అకౌంట్' సేవ, అలాగే మర్చంట్ ప్రపోజిషన్లు మరియు ఇతర ఆకర్షణీయమైన ఉత్పత్తి ఆఫర్లను వినియోగదారులు అధికంగా స్వీకరిస్తున్న తీరును స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. వినియోగదారుల సంఖ్య పరంగా చూసినట్లయితే, ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఇప్పటికీ భారతదేశంలో మూడవ అతిపెద్ద మొబైల్ బ్యాంక్గా తన పటిష్టమైన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇది కస్టమర్ల పెరుగుతున్న విశ్వాసాన్ని మరియు నిబద్ధతను తెలియజేస్తుంది.

ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ , అనుబ్రతా బిస్వాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మా బ్యాంక్ సాధించిన స్థిరమైన వృద్ధి మా యొక్క డిజిటల్-ఫస్ట్ మోడల్ యొక్క బలాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా, మా వినియోగదారులు మాపై ఉంచిన ప్రగాఢమైన విశ్వాసాన్ని కూడా ఇది తెలియజేస్తుంది. మా ప్రత్యేక సేవ అయిన 'సేఫ్ సెకండ్ అకౌంట్' ఇప్పటికీ వృద్ధికి ముఖ్య చోదక శక్తిగా కొనసాగుతోంది. ఈ అకౌంట్, కస్టమర్లు తమ రోజువారీ డిజిటల్ లావాదేవీలను సులభంగా మరియు పూర్తి ఆత్మవిశ్వాసంతో నిర్వహించడానికి శక్తినిస్తుంది" అని వివరించారు.

### అడ్వెంట్ హోటల్స్ ఇంటర్నేషనల్

## ఎన్ఎస్ఈ, బిఎస్ఈ లిస్టింగ్ కు సిద్ధం



ముంబై, : లగ్జరీ మరియు అపర్-అప్స్కేల్ హోటళ్ల యజమానిగా ఉన్న అడ్వెంట్ హోటల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.సంస్థ తన ఈక్విటీ షేర్లను నవంబర్ 13, 2025న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్లో లిస్టింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ లిస్టింగ్ సంస్థ అభివృద్ధి పయనంలో కీలకమైన మైలురాయిగా నిలుస్తోంది. వాలర్ ఎస్టేట్ లిమిటెడ్. (మునుపటి డిబి రియాల్టీ లిమిటెడ్) నుండి విడిపోయిన ఈ సంస్థ, భారతదేశంలో ఉన్న ప్రముఖ మైక్రో-మార్కెట్లలో హోటల్ ఆస్తులను అభివృద్ధి చేసి నిర్వహిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి గోవాలో గ్రాండ్ హయత్ (313 కీస్ ం 113 అభివృద్ధిలో) మరియు ముంబైలో హిల్టన్ (171 కీస్) హోటళ్లు ఉన్నాయి.ప్రొమోటర్ డైరెక్టర్ అర్షద్ బల్వా మాట్లాడుతూ, "ఈ లిస్టింగ్ అడ్వెంట్ హోటల్స్ను పారదర్శకమైన, మూలధన సామర్థ్యంతో కూడిన హాస్పిటాలిటీ ప్లాట్ఫారమ్గా నిలబెడుతుంది. మా లక్ష్యం దీర్ఘకాలిక షేర్హోల్డర్ విలువ సృష్టి," అని అన్నారు.

### సైబర్ బీమా వ్యాపారంలో రెండు రెట్లు వృద్ధి టాటా ఏఐజీ లక్ష్యం



హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, కంపెనీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎమ్ ఎస్ఎమ్ఇలను పెరుగుతున్న సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి రూపొందించిన సమగ్ర సైబర్ బీమా పరిష్కారమైన సైబర్ ఎడ్జ్‌ను ప్రారంభించినట్లు నేడు ప్రకటించింది. రాబోయే మూడు సంవత్సరాలలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ లైన్స్ ప్రీమియంలో దాదాపు 25% వాటాను అందిస్తుందని టాటా ఏఐజీ ఆశిస్తోంది. అదే సమయంలో ఈ ప్రాంతంలో 2 రెట్ల వ్యాపార వృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.తమ ఫైనాన్షియల్ లైన్స్ పరిధిలో ఈ ఎదుగుదల వృద్ధి బలమైన ఎంటర్‌ప్రైజ్ లను కలుపుకోవడం ద్వారా సాధ్యం కానుంది. హైదరాబాద్, వైజాగ్, విజయవాడలోని ఐటీ పారిశ్రామిక క్లస్టర్‌లలో పెరుగుతున్న సైబర్ సంసిద్ధత ఈ ధోరణికి మరింత మద్దతు ఇస్తోంది.

ఈ సందర్భంగా టాటాఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ లైన్స్, నేషనల్ హెడ్ %-% ఫైనాన్షియల్ లైన్స్, నజ్మ్ బిల్గ్రామి మాట్లాడుతూ "సైబర్ ముప్పు విస్తృతి అత్యంత వేగంగా వృద్ధి చెందుతోంది, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ డిజిటల్‌గా బాగా చురుకైన ప్రాంతాలుగా ఉన్నాయి. అలాగే సైబర్ నేరాలకు కూడా అవి లక్ష్యంగా ఉన్నాయి. సైబర్ ఎడ్జ్‌తో, ఇక్కడి వ్యాపారాలు తమ రక్షణలను బలోపేతం చేసుకోవడానికి, వేగంగా స్పందించడానికి, చాకచక్యంగా కోలుకోవడానికి వీలు కల్పిస్తున్నాము. ఈ ఉత్పత్తి నష్టాలను భర్తీ చేయడానికి మాత్రమే కాకుండా, సంస్థలు నిజమైన సైబర్ స్థితిస్థాపకతను నిర్మించడంలో సహాయపడటానికి నిర్మించబడింది." అని చెప్పారు.

## ఇమామి లిమిటెడ్ కేశ్ కింగ్ రీ బ్రాండింగ్




కోల్కతా కేశ్ కింగ్, భారత్ యొక్క ప్రాముఖ్యత పొందిన ఒక హెయిర్ కేర్ బ్రాండ్ గా నిలిచింది. ఈ బ్రాండ్ తనకు తానే ఒక సరిక్రొత్త రూపాన్ని ఇవ్వడానికి రీ బ్రాండింగ్ చొరవలో ప్రథమాంశంగా ప్రవేశపెట్టారు కేశ్ కింగ్ గోల్డ్. దీనివలన బ్రాండ్ కు ఒక క్రొత్త గుర్తింపు, ప్రతిపాదన, మరియు ప్యాకేజింగ్ కు ఒక సరిక్రొత్త మరియు ఆకర్షణీయమైన స్థానం పొందింది. ఈ రీ బ్రాండింగ్ చొరవ కారణంగా ఇమామి తన బ్రాండ్ కేశ్ కింగ్ కోసం ఒక ప్రత్యేక వ్యూహాత్మక మార్పును స్వీకరించింది. ఇప్పుడు అది దాని సాంప్రదాయ మూలాలను దాటి ఒక శక్తివంతమైన కొత్త ప్రతిపాదన స్వీకరించింది: ఆయుర్వేదం ం విజ్ఞానం. ఉత్పత్తి యొక్క ఈ సరిక్రొత్త రూపం కారణంగా గ్రాహకులకు అత్యున్నత నాణ్యత, సమర్థత మరియు ఉపయోగాల లాభం పొందగలరు మరియు ఇవి కూడా సరిక్రొత్త రూపంలో. బ్రాండ్ యొక్క ఆయుర్వేద పారంపర్యతను చెదరకుండా నిలుపుతూ ఈ సరిక్రొత్త ఉత్పత్తి గ్రాహకుల కోరికలను అనుసరించి తయారు చేయబడింది. ప్రస్తుత సమయాలలో గ్రాహకులు ప్రామాణికత, పని తీరు మరియు శాస్త్రీయ ధృవీకరణ కోరుతున్నారు. కేశ్ కింగ్ గోల్డ్ గ్రాహకుల ఈ అన్ని కోరికలను పూరిస్తుంది ఎందుకంటే ఇందులో ఉంది గ్రో బయోటిన్ మరియు ప్లాంట్ ఒమేగా 3-6-9 వంటి ప్రముఖ వైజ్ఞానిక శక్తివంతమైన క్రియ కలిగిన మూలపదార్థాలతో 21 నమ్మకమైన ఆయుర్వేద వివిధ మూలికల తత్వాలతో. జుట్టు పెరుగుదల మరియు జుట్టు రాలిపోవడాన్ని అరికట్టడానికి క్లినికల్లీ సర్టిఫికెట్ పొందింది.

ఈ సమయంలో తన మాటను వక్కాణిస్తూ మిస్. ప్రీతి ఎ. సురేకా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఇమామి లిమిటెడ్ తెలియచేశారు "కేశ్ కింగ్ యొక్క ఈ రీ బ్రాండింగ్ కేవలం చూపులకు చేశారు ఏ మార్పు రాదు అని అనుకోకండి - ఇందులో వ్యూహాత్మక రూపంలో చెప్పుకొన తగిన మార్పులను అందజేశారు ఈ బ్రాండ్ జుట్టు యొక్క సంపూర్ణ సంరక్షణలో కేశ్ కింగ్ ని గోల్డ్ స్టాండర్డ్ రూపంలో నిలపాలనుకుంటోంది. ఇది వారి భవిష్యత్తు ప్రణాళికలో ఒక భాగం. కేశ్ కింగ్ గోల్డ్ లో ఆయుర్వేద విజ్ఞానం మరియు ఆధునిక రీసెర్చ్ యొక్క సరైన ఫలితాలను ఒకే చోట కలపబడినాయి. ఈ సరిక్రొత్త గుర్తింపును ప్రత్యేక రూపంలో ఆ తరం వారి కోసం తయారు చేయబడింది, కనిపించే సామర్థ్యం, విశ్వసనీయమైన మూల పదార్థాలు మరియు ఆకాంక్షాత్మక ప్రగతిశీల విలువలను కోరుకుంటారో మరియు ప్రత్యక్ష ఫలితాలను చూడాలనుకుంటారో వారి కోసం"

## టాటా కెమికల్స్ 24వ ఓఖమండల్ సైక్లోథాన్




ఓఖమండల్/మిఠాపూర్ : టాటా కెమికల్స్ లిమిటెడ్ నవంబర్ 9న గుజరాత్లోని మిఠాపూర్లో శ్రీ కె ఎస్ సోమశేఖరన్ నాయర్ మెమోరియల్ ఓపెన్ ఓఖమండల్ సైక్లోథాన్ యొక్క 24వ ఎడిషన్ను విజయవంతంగా నిర్వహించింది. ఈ రోజు టాటా కెమికల్స్ ఉద్యోగులతో సహా వందలాది మంది కమ్యూనిటీ సభ్యులను ఒకచోట చేర్చి, సమాజ శ్రేయస్సు మరియు ఐక్యత స్ఫూర్తిని జరుపుకుంది. ఈ కార్యక్రమం 1984 నుండి 1987 వరకు మిఠాపూర్ ప్లాంట్లో ఎస్టేట్ మరియు సెక్యూరిటీ ఆఫీసర్గా పనిచేసిన సోమన్ నాయర్గా ప్రేమగా గుర్తుంచుకునే దివంగత శ్రీ కె ఎస్ సోమశేఖరన్ నాయర్ వారసత్వాన్ని గౌరవించింది. 31 మంది మహిళలతో, ఈ సంవత్సరం సైక్లోథాన్లో ఇప్పటివరకు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నవారి సంఖ్య నమోదైంది. భవేష్ సుమానియా 42 కి.మీ రేసును 1 గంట 18 నిమిషాల 22 సెకన్లలో పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచారు, తరువాత జతిన్ మానెక్ మరియు ఇంతియాజ్ రజా వరుసగా మొదటి మరియు రెండవ రన్నరప్లుగా నిలిచారు.


ఉద్యోగి విభాగంలో, శ్రీ జగదీష్సిన్హ్ వాఢేర్ 1 గంట 27 నిమిషాల 16 సెకన్లలో 42 కి.మీ పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచారు. నికుంజ్ పురోహిత్ మరియు భావ్దీప్ జోషి వరుసగా మొదటి మరియు రెండవ రన్నరప్లుగా నిలిచారు.టాటా కెమికల్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ %ం% సైట్ హెడ్ రినో రాజ్ పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, "శ్రీ కె ఎస్ సోమశేఖరన్ నాయర్ అపారమైన అంకితభావం మరియు సమగ్రతను ప్రదర్శించారు, ఈ విలువలు నేటికీ మిఠాపూర్ సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఈ సైక్లోథాన్ ఆయన జ్ఞాపకార్థం నివాళి మాత్రమే కాదు, ఆరోగ్యం మరియు ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసే వేడుక కూడా. ఈ కార్యక్రమం విజయం వెనుక కమ్యూనిటీ మరియు మా ఉద్యోగుల నుండి ఉత్సాహంగా పాల్గొన్నందుకు మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము" అని అన్నారు.



విజ్ఞానం సేవ కోసం ఉండాలి."
సి.వి. రామన్



"ప్రకృతిని అర్థం చేసుకోవడమే విజ్ఞానం."
జగదీష్ చంద్ర బోస్



"శోధన ఒక నిరంతర ప్రయాణం."
హెూమీ భాభా



# బిహార్ పీఠం ఏ కూటమిది?

● ఓట్ల లెక్కింపుకు అంతా సిద్ధం! ● ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం
● హెూరాహెూరీగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామం ● గెలుపు మాదంటే... మాదంటున్న ఎన్డీయే, మహాఘంటన్ బంధన్ కూటములు ● సర్వేలన్నీ ఎన్డీయే కూటమివైపే మొగ్గు



పట్నా : హెూరాహెూరీగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో విజేతలెవ్వరో శుక్రవారం తేలనుంది. ఎన్డీయే, మహాగఠ్బంధన్ కూటముల్లో ఓటర్లు ఎవరికి అధికారం కట్టబెట్టారో ఈ ఫలితాలతో వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందని ఈసీ తెలిపింది. ఇందుకోసం 38 జిల్లాల్లో 46 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రతి ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద రెండంచెల భద్రత వ్యవస్థ ఉంటుందని పేర్కొంది. కౌంటింగ్ కేంద్రం లోపల కేంద్ర సాయుధ బలగాల పహారా ఉంటుందని వివరించింది. బయట బిహార్ పోలీసులు భద్రతను పర్యవేక్షిస్తారని తెలిపింది.

**తొలుత పోస్టల్ బ్యాలెట్లోని ఓట్ల లెక్కింపు**

సెంట్రల్ అబ్జర్వర్స్తో పాటు అభ్యర్థులకు చెందిన ఏజెంట్ల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఈసీ తెలిపింది. జిల్లా ఎన్నికల అధికారితో పాటు రిటర్నింగ్ అధికారులు క్రమం తప్పకుండా స్ట్రాంగ్ రూమ్లను సందర్శించాలని ఈసీ ఆదేశించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు స్ట్రాంగ్ రూమ్లలోనే కంట్రోల్ రూంలను ఈసీ ఏర్పాటు చేసింది. తొలుత పోస్టల్ బ్యాలెట్లోని ఓట్లను లెక్కించనున్నారు.

**రికార్డు స్థాయి పోలింగ్ ఎవరికి లాభం చేకూర్చనుంది?**

బిహార్లో మొత్తం 243 స్థానాలుండగా ఈ నెల 6, 11న రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఈ సారి రికార్డు స్థాయిలో 67.13 పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత ఇదే అత్యధిక పోలింగ్ అని ఈసీ తెలిపింది. మహిళా ఓటర్లలో 71.78 శాతం, పురుషుల్లో 62.98 శాతం మంది ఓటు వేశారని వెల్లడించింది. రికార్డు స్థాయి పోలింగ్ జరగడంతో ప్రజల తీర్పు తమకే అనుకూలమంటూ అధికార ఎన్డీయే, విపక్ష మహాగఠ్ బంధన్ రెండూ భావిస్తున్నాయి. విజయం సాధించబోతున్నామంటూ తమకు అనుకూలమైన భాష్యాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి నీతీశ్కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనను అందించినందువల్లే ప్రజలు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి మద్దతు తెలిపారని ఎన్డీయే కూటమి నేతలు చెబుతున్నారు. ఓటర్లు మార్పు కోరుకున్నారు అనటానికి భారీ పోలింగే నిదర్శనమని ఆర్జేడీ నేతలు అంటున్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి.

**అదే ఒరవడి కొనసాగుతుందా?**

బిహార్లో పోలింగ్ 5 పర్సంటేజ్ పాయింట్ల కంటే ఎక్కువ పెరిగిన మూడుసార్లు అధికార మార్పిడి జరిగింది. 2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం ఓటింగ్ శాతం 9.84 పర్సంటేజ్ పాయింట్లు పెరిగింది. దీంతో ఈసారి కూడా అదే ఒరవడి కొనసాగుతుందా అనే ఆసక్తి నెలకొంది.

**501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసిన బీజేపీ :** మరోవైపు చాలావరకు ఎగ్జిట్స్ పోల్స్ ఎన్డీయే కూటమికే పట్టం కట్టడంతో బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఈ క్రమంలోనే ఫలితాల రోజు భారీ ఎత్తున వేడుకలు చేసుకునేందుకుగానూ ఇప్పటినుంచే కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వేడుకల కోసం రాష్ట్ర రాజధాని పట్నాలో 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసింది కాషాయ పార్టీ.

# ఢిల్లీ పేలుడు కారకులకు కఠిన శిక్షలు

●ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు ● కేంద్ర హెూం మంత్రి అమిత్షా



ఢిల్లీ : ఢిల్లీ ఎర్రకోట పేలుడు కారకులను కఠినంగా శిక్షిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గురువారం చెప్పారు. కుట్రదారులకు శిక్ష పడేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరోసారి ఇలాంటి దాడులు చేసేందుకు ఆలోచన వస్తేనే భయపడేలా ప్రపంచానికి సందేశం పంపుతామని పేర్కొన్నారు. పేలుడు కారకులకు కఠిన శిక్ష విధిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, అది తప్పకుండా నెరవేరుస్తామని వెల్లడించారు. గుజరాత్లో మోతీభాయ్ ఆర్ చౌదరీ సాగర్ సైనిక్ స్కూల్, సాగర్ ఆర్గానిక్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు దేశవ్యాప్తంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో 100 సైనిక్ స్కూళ్లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెల్లడించారు. దీంతో పాటు సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులందరికీ పిలుపునిచ్చారు. రైతులతో పాటు వారి కుటుంబసభ్యులు ఆర్గానిక్ ఉత్పత్తులనే వినియోగించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు."ఢిల్లీ ఉగ్రదాడి కారకులకు తప్పనిసరిగా కఠిన శిక్ష విధిస్తాం. ఫలితంగా మన దేశంపై ఇంకోసారి మరెవ్వరూ దాడి చేసే ఆలోచనే రాకుండా చేస్తాం. ఈ కిరాతక ఘటనకు బాధ్యులైన వారికి చట్టం ముందుకు తీసుకువచ్చి కఠిన శిక్ష పడేలా చేస్తాం. ఈ నేపథ్యంలో ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో భద్రతపై ఉన్నతాధికారులతో మంగళవారం రెండు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో పేలుడు జరిగిన తర్వాత నెలకొన్న పరిస్థితుల గురించి ఉన్నతాధికారులు అమిత్ షాకు వివరించారు.

భారత ప్రభుత్వం, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఈ విషయంలో నిబద్ధతతో ఉంది. ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11 ఏళ్లలో భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతుందని ప్రపంచమంతా గుర్తించింది. ఇంకా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలోనూ మోదీ ముందుండి పోరాడారు."

**అమిత్ షా, కేంద్ర హెూం మంత్రి :** అంతకుముందు ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు వెనుక ఎవరున్నా విడిచిపెట్టేదిలేదని ప్రధాని మోదీ హెచ్చరించిన వేళ, తాజాగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా అదే శైలిలో స్పందించారు. ఈ దాడి వెనుక ఉన్న ప్రతి ఒక్కరిని వేటాడాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో భద్రతపై ఉన్నతాధికారులతో మంగళవారం రెండు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో పేలుడు జరిగిన తర్వాత నెలకొన్న పరిస్థితుల గురించి ఉన్నతాధికారులు అమిత్ షాకు వివరించారు.

**అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు :** సోమవారం ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన బాంబు పేలుడుతో దేశ రాజధాని ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరింది. ఘటన అనంతరం ఢిల్లీ ఎల్ఎన్జేపీ ఆస్పత్రికి వెళ్లిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బాధితులను పరామర్శించి వారి పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గుజరాత్లో మోతీభాయ్ ఆర్ చౌదరీ సాగర్ సైనిక్ స్కూల్, సాగర్ ఆర్గానిక్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు దేశవ్యాప్తంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో 100 సైనిక్ స్కూళ్లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెల్లడించారు. దీంతో పాటు సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులందరికీ పిలుపునిచ్చారు.

# జమ్ముకశ్మీర్లోని పౌరులందరూ ఉగ్రవాదులు కారు



ఢిల్లీ పేలుడు ఘటనను ఖండించిన సీఎం ఒమర్ అబ్దుల్లాజమ్మూ: ఢిల్లీ బ్లాస్ట్ ఘటన నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్లో నివసించే ప్రతీ పౌరుడు ఉగ్రవాది కాదని, కొంతమంది మాత్రమే శాంతికి విఘాతం కల్పిస్తున్నారని అన్నారు. ఢిల్లీ పేలుడు ఘటనను ఖండించిన ఆయన, ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ ప్రాంతంలో కొంతమంది శాంతిని, సోదరభావాన్ని నాశనం చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీ పేలుడుకు భద్రతా వైఫల్యమే కారణమన్న ఆయన, దీనికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు."ఢిల్లీ పేలుడు ఘటన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఏ మతం కూడా ఇలాంటి అమాయకులను దారుణంగా చంపడాన్ని ఒప్పుకోదు. ఇప్పటికే దీనిపైన దర్యాప్తు జరుగుతోంది. అయితే, ఇక్కడ ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. జమ్ము కశ్మీర్లో నివసించే ప్రతి ఒక్కరూ ఉగ్రవాది కాదు. వారికి అనుబంధంగా పనిచేయరు. ఇక్కడ ఉండే కొంతమంది ఎప్పుడూ శాంతిని, సోదరభావాన్ని నాశనం చేస్తుంటారు. జమ్ముకశ్మీర్ పౌరుడిని, కశ్మీరీ ముస్లింలను ఉగ్రవాదులుగా చిత్రీకరించవద్దు. ఇలా ఒకే భావజాలంతో చూసినప్పుడు వారిని సరైన మార్గంలో పెట్టడం చాలా కష్టం. మనం ఇంతకుముందు విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్ను చూడలేదా? విద్యావంతులు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా ఇలాంటి పనులు చేస్తారు. వారిని ఉద్యోగం నుంచి బహిష్కరించిన తర్వాత ఎలాంటి దర్యాప్తు చేపట్టారు. వారిపై ప్రాసిక్యూషన్ ఎందుకు చేపట్టలేదు? పరిస్థితిని సాధారణంగా ఉంచేందుకు మాత్రమే మేము కేంద్ర ప్రభుత్వానికి సాయం చేయగలం. ఆ పని చేస్తున్నాం."

జమ్ముకశ్మీర్లో 10 మంది అదుపులోకి : మరోవైపు ఈ వైట్కాలర్ ఉగ్రవాద మాడ్యూల్లో ఇప్పటివరకు జమ్ముకశ్మీర్లోని వేర్వేరు ప్రదేశాల నుంచి ఒక ప్రభుత్వ ఉద్యోగితో సహా 10 మందిని దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాయి. అనంతనాగ్, పుల్వామా, కుల్గాం జిల్లాల్లో రాత్రి తనిఖీలు నిర్వహించి వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిలో కొంతమంది గడిచిన ఏడాది సమయంలో తుర్కియేకు వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు తర్వాత కశ్మీర్ లోయలో భద్రతాబలగాలు ఉగ్రవాద నెట్వర్క్ మూలాలను కనుగొనేందుకు యత్నిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 200 మందికి పైగా అనుమానితులను ప్రశ్నించారు. సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు ఘటన జరిగింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా, ఇంకా అనేకమంది గాయపడ్డారు. హ్యుందాయ్ ఐ20 కారులో ఈ పేలుడు జరిగినట్లుగా ప్రాథమికంగా గుర్తించారు. ఈ కారు నడిపింది జమ్ము కశ్మీర్కు చెందిన డాక్టర్ ఉమర్ అని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ధ్రువీకరించారు. ఇతడికి ఇటీవల వెలుగులోకి వచ్చిన ఫరీదాబాద్ మాడ్యూల్తో సంబంధాలు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ మాడ్యూల్కు సంబంధించిన కీలక విషయాలను కూడా అధికారులు రాబట్టగా, దీనిపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది. పేలుడుకు కొన్ని గంటల ముందు మసీదుకు ఇదిలా ఉండగా ఢిల్లీ పేలుడుకు కొన్ని గంటల ముందు కూడా నిందితుడు ఉమర్ ఓ మసీదుకు వెళ్లినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు తాజాగా బయటకు వచ్చాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఎర్రకోట వైపునకు వెళ్లే ముందు రాంలీలా మైదాన్ సమీపంలో ఫైజ్-ఎ-ఇలాహి మసీదుకు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఉమర్ దాదాపు 10 నిమిషాలకు పైగా అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీ బ్లాస్ట్ కేసులో కార్డియాలజిస్ట్ ఆరిఫ్ అరెస్ట్

● కుట్రదారులతా ఒకే మెయిల్ ఐడీతో ఛాటింగ్ ●ఫోన్లోని డాటాను డిలీట్ చేయడానికి ఆరిఫ్ యత్నం
● దర్యాప్తులో కీలక వివరాలు వెలుగులోకి!

న్యూఢిల్లీ : ఢిల్లీ బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు క్రమంలో మరో కీలక అరెస్ట్ జరిగింది. ఉత్తర్రప్రదేశ్లోని కాన్పూర్లో వైద్య విద్యార్థి(కార్డియాలజిస్ట్) డాక్టర్ మహ్మద్ ఆరిఫ్ (32)ను యూపీ యాంటీ టెర్రరిజం స్క్వాడ్(ఏటీఎస్) అదుపులోకి తీసుకుంది. జమ్ముకశ్మీరులోని అనంత్ నాగ్ వాస్తవ్యుడైన అతడు, మూడు నెలల క్రితమే కాన్పూర్లోని గణేశ్ శంకర్ విద్యార్థి మెమోరియల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కార్డియాలజీ మొదటి సంవత్సరం కోర్సులో చేరాడు. ఢిల్లీ బ్లాస్ట్ కేసు నిందితురాలు డాక్టర్ షాహీన్ ఈ కాలేజీలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేసింది. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న డాక్టర్ షాహీన్ దర్యాప్తు క్రమంలో ఆరిఫ్ పేరును వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఆరిఫ్ను అరెస్టు చేసి, ప్రశ్నించేందుకు రహస్య ప్రదేశానికి తరలించారు. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన డాక్టర్ ముజమ్మిల్, డాక్టర్ ఆదిల్, డాక్టర్ షాహీన్ ఎదుట కూర్చోబెట్టి ఆరిఫ్ను ప్రశ్నించే అవకాశం ఉంది.

**ఉగ్ర నెట్వర్క్తో టచ్లో ఆరిఫ్ :**గురువారం తెల్లవారుజామున కాన్పూర్ సమీపంలోని నజీరాబాద్లో ఉన్న డాక్టర్ మహ్మద్ ఆరిఫ్ అద్దె ఇంటికి ఏటీఎస్ పోలీసులు చేరుకోగా, అతడు ఫోన్లోని డాటాను డిలీట్ చేయడానికి యత్నించాడు. అయితే పోలీసులు అతడి ఫోన్, ల్యాప్టాప్లను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. ఆరిఫ్ కాల్ రికార్డులు, ఛాట్స్ని సమాచారాన్ని బట్టి అతడు ఢిల్లీ బ్లాస్ట్ కుట్రదారులతో కనెక్ట్ అయి ఉన్నట్లు అనిపిస్తోందని దర్యాప్తు అధికారులు తెలిపారు. డ్రాఫ్ట్ మెసేజ్లను షేర్ చేసుకునేందుకు ఈ కేసు నిందితులంతా ఒకే ఈ-మెయిల్ ఐడీని కలిసి వినియోగించారని గుర్తించామన్నారు. ఎలక్ట్రానిక్ నిఘా నుంచి తప్పించుకునేందుకు ఈవిధంగా చేసేవారని తెలిపారు. ఢిల్లీలో పేలుడు జరిగిన రోజున (నవంబరు 10న) నిందితురాలు డాక్టర్ షాహీన్ నెట్వర్క్లోని వ్యక్తులకు ఆరిఫ్ ఫోన్ కాల్స్ చేసినట్లు గుర్తించారు. ఉగ్ర కుట్ర వ్యవహారంలో డాక్టర్ షాహీన్, ఆమె సోదరుడు డాక్టర్ పర్వేజ్లతో ఆరిఫ్ టచ్లో ఉన్నాడని దర్యాప్తు అధికారులు చెప్పారు. డాక్టర్ మహ్మద్ ఆరిఫ్ ఇటీవలే జమ్మూకశ్మీరులోని సొంతూరికి వెళ్లి రావడం, అతడిపై ఉన్న ఉగ్ర లింకుల అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.

**డాక్టర్ ఉమర్తో డాక్టర్ ముజమ్మిల్ గొడవ :**ఢిల్లీలో బాంబు పేలిన కారులో చనిపోయిన డాక్టర్ ఉమర్ కూడా జమ్మూకశ్మీర్లోని పుల్వామా వాస్తవ్యుడే. దేశంలో నాలుగు ప్రధాన నగరాల్లో బాంబు పేలుళ్ల కోసం డాక్టర్ ఉమర్, డాక్టర్ ముజమ్మిల్, డాక్టర్ ఆదిల్, డాక్టర్ షాహీన్ కలిసి స్కెచ్ గీశారని దర్యాప్తులో గుర్తించారు. వారంతా కలిసి రూ.26 లక్షలను సమకూర్చుకొని, బాంబులు అమర్చేందుకు 32 పాత వాహనాలను కొన్నట్లు వెల్లడైంది. ఐఈడీ పేలుడు పదార్థాల తయారీ కోసం రూ.3 లక్షలు విలువైన 26 క్వింటాళ్ల ఎన్పీకే ఫెర్టిలైజర్ను కొన్నట్లు వెలుగులోకి వచ్చింది. దీనితో ముడిపడిన లావాదేవీల సమాచారం, డెలివరీ నివేదికలు పోలీసుల చేతికి చిక్కాయి. రూ.26 లక్షలను వినియోగించే విషయంలో డాక్టర్ ఉమర్, డాక్టర్ ముజమ్మిల్ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని, ఈక్రమంలోనే ఎర్రకోట సమీపంలో డాక్టర్ ఉమర్ కారులోని బాంబు పేలిందని అంటున్నారు. వారిద్దరి గొడవ వల్ల ఉగ్రవాదుల ప్లాన్ మారిందా ? ఉగ్రదాడి చేసే టైంలో మార్పు వచ్చిందా ? అనేది తెలుసుకునే ప్రయత్నంలో దర్యాప్తు అధికారులు ఉన్నారు.

**కాలేజీ నిర్వాహకులు, అద్దె ఇంటివారు ఏమన్నారు ?**

కార్డియాలజిస్ట్, డాక్టర్ మహ్మద్ ఆరిఫ్ బుధవారం మధ్యాహ్నం కూడా తమ కాలేజీ ఆస్పత్రిలో డ్యూటీ చేశాడని గణేశ్ శంకర్ విద్యార్థి మెమోరియల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్(కార్డియాలజీ) డాక్టర్ జ్ఞానేంద్ర తెలిపారు. ఢిల్లీ బ్లాస్ట్ కేసులో గురువారం ఉదయమే అతడిని అరెస్టు చేశారని చెప్పారు. అతడు కాలేజీ క్యాంపస్ బయటే ఉండేవాడన్నారు. రోజూ కామ్గా కాలేజీకి వచ్చి వెళ్లిపోయేవాడని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కాలేజీలోని మొదటి, రెండో, మూడో సంవత్సరం విద్యార్థులను స్క్రీనింగ్ చేశామన్నారు. ఇక డాక్టర్ అభిషేక్తో కలిసి తన ఇంట్లో ఆరిఫ్ గత నెల రోజులుగా అద్దెకు ఉంటున్నాడని కన్హయ్య లాల్ తెలిపారు. ఆరిఫ్ ఉంటున్న గదిని పోలీసులు తనిఖీ చేశారని ఆయన వెల్లడించారు. ఆరిఫ్ తనకు ఐడీ కార్డును ఇచ్చే ఇంట్లో అద్దెకు దిగాడన్నారు. ఆరిఫ్ అరెస్టును కాన్పూర్ పోలీస్ కమిషనర్ రఘువీర్ లాల్ ధ్రువీకరించారు. కాన్పూర్లో యూపీ ఏటీఎస్ దర్యాప్తు కొనసాగుతోందని, ఉగ్రలింకులున్న మరింత మంది పేర్లు త్వరలోనే వెలుగులోకి వస్తాయని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

**మరో శరీర భాగం లభ్యం :** ఈ కేసు దర్యాప్తుకు ఇంకో కీలక ఆధారం లభించింది. ఢిల్లీలో బ్లాస్ట్ జరిగిన ప్రదేశానికి సమీపంలోని న్యూ లజ్పత్ రాయ్ మార్కెట్లో గురువారం ఓ శరీర భాగం లభ్యమైంది. దాన్ని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించారు. కేసు విచారణలో ఇది కూడా ఒక కీలక ఆధారంగా మారుతుందని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు. ఎర్రకోట సమీపంలో నవంబరు 10న (సోమవారం) సాయంత్రం బాంబు పేలిన ఘటనలో చనిపోయిన వారి సంఖ్య 13కు పెరిగింది. ఇంకొంత మంది క్షతగాత్రులు నగరంలోని ఎల్ఎన్జేపీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

**రెండో కారు సీజ్- మూడోకారు ఎక్కడ ?**

హరియాణాలోని ఫరీదాబాద్లోనూ ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈక్రమంలోనే



ఫరీదాబాద్ జిల్లా ఖాండావాలీ గ్రామంలోని రెడ్ ఫోర్డ్ ఎకో స్పోర్ట్ కారు ఉన్న ప్రాంతాన్ని పోలీసులు సీల్ చేశారు. దాన్ని పార్క్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ కేసు నిందితులు బాంబులను అమర్చి పేల్చేందుకు రెడ్ ఎకో స్పోర్ట్, మారుతీ సుజుకీ బ్రెజా, హ్యుందాయ్ ఐ20 కార్లను కొన్నారని దర్యాప్తులో గుర్తించారు. హ్యుందాయ్ ఐ20 కారులో నిందితుడు, డాక్టర్ ఉమర్ వెళ్తుండగా ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఇప్పుడు రెడ్ ఫోర్డ్ ఎకో స్పోర్ట్ కారును పోలీసులు సీజ్ చేశారు. ఇది కూడా డాక్టర్ ఉమర్ నబీ పేరిటే రిజిస్టర్ అయి ఉంది. ఇక మూడో కారు (మారుతీ సుజుకీ బ్రెజా) ఎక్కడుంది అనేది తెలుసుకోడంపై పోలీసులు ఫోకస్ పెట్టారు.

**బ్లాస్ట్ను కొనియాడుతూ పోస్టు- మరో 9 మంది అరెస్ట్ :** ఢిల్లీ బ్లాస్ట్ నేపథ్యంలో అభ్యంతరకర, వివాదాస్పద సోషల్ మీడియా పోస్టు పెట్టిన మరో 9 మందిని అసోం పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ అభియోగంతో రాష్ట్రంలో అరెస్టయిన వారి సంఖ్య 15కు పెరిగింది. ఈవివరాలను అసోం సీఎం హిమంత బిస్వ శర్మ గురువారం వెల్లడించారు. బుధవారం రాత్రే 9 మంది అరెస్టు జరిగిందని ఆయన తెలిపారు. హింసాకాండను కొనియాడే వాళ్లను అసోం పోలీసులు అస్సలు వదలరని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీ బ్లాస్ట్ ఘటనను కొనియాడుతూ అసోంలో 35 మంది సోషల్ మీడియా పోస్టు పెట్టినట్లు గుర్తించామన్నారు. వారందరిపై దర్యాప్తు చేయించి, బంగ్లాదేశ్ లేదా ఏదైనా ఇతర దేశంతో లింకులు ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హిమంత హెచ్చరించారు. కానీ మైనర్లు, సైబర్ హ్యాకింగ్ బాధితులను అరెస్టు చేసేది లేదన్నారు. అసోం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జుబీన్ క్షేత్ర వద్ద నిరసన తెలుపుతున్న వ్యక్తుల లాంటి వాళ్లే తప్పుడు సోషల్ మీడియా పోస్టు పెడుతున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## అమెరికాలో ముగిసిన షట్ డౌన్

నిధుల బిల్లులపై ట్రంప్ సంతకం



వాషింగ్టన్ : అమెరికా చరిత్రలో సుదీర్ఘ కాలంపాటు కొనసాగిన ప్రభుత్వ మూసివేతకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముగింపు పలికారు. షట్డౌన్ను ముగించే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. దీంతో 43 రోజుల సుదీర్ఘ షట్డౌన్కు అధికారికంగా ముగింపు లభించింది. అంతకుముందు షట్డౌన్ ముగింపు బిల్లును 222-209 ఓట్ల తేడాతో అమెరికా కాంగ్రెస్ ఆమోదించింది.బిల్లులపై ట్రంప్ సంతకం చేయడంతో జనవరి 30 వరకు నిధుల కేటాయింపులకు అడ్డంకులు తొలగనున్నాయి. బిల్లులపై సంతకం చేయడంతో రిపబ్లికన్లు చప్పట్లతో ట్రంప్ నిర్ణయాన్ని ప్రశంసించారు. 'గత 43 రోజులుగా కాంగ్రెస్లో డెమొక్రాట్లు అక్రమ వలసదారుల కోసం ప్రభుత్వాన్ని మూసివేశారు. అక్రమ వలసదారుల కోసం అమెరకన్ పన్ను చెల్లింపుదారుల నుంచి వందల బిలియన్ డాలర్లను వసూలు చేసే ప్రయత్నంలో ఇలా చేశారు. దోపిడీకి ఎప్పటికీ లొంగబోమనే స్పష్టమైన సందేశాన్ని తమ ప్రభుత్వం పంపుతోంది. ఈ షట్డౌన్ ప్రజా సేవలకు, మిలియన్ల మంది అమెరికన్ల జీవితాలకు భారీ నష్టం కలిగించింది. ఈ సంతకంతో ప్రభుత్వం ఇప్పుడు సాధారణ కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తుంది. జీవన వ్యయాన్ని తగ్గించడానికి, ప్రజా భద్రతను పునరుద్ధరించడానికి ప్రభుత్వం పనిచేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు.దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలోని అమెరికా సర్కారుకు మరో 7 వారాలకు సరిపడా నిధులను కేటాయించేందుకు ఉద్దేశించిన బిల్లుకు చుక్కెదురైంది. అక్టోబర్ 1న దాని అమలుపై అమెరికా సెనేట్లో నిర్వహించిన ఓటింగ్లో ట్రంప్ ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార రిపబ్లికన్ పార్టీ మెజారిటీని సాధించలేకపోయింది. ఈ బిల్లు ఆమోదానికి సెనేట్లో రిపబ్లికన్ పార్టీ తప్పకుండా 60 ఓట్లు సాధించాలి. కానీ తాజాగా సెనేట్లో నిర్వహించిన ఓటింగ్లో రిపబ్లికన్ పార్టీ 55, విపక్ష డెమొక్రటిక్ పార్టీ 45 ఓట్లను సాధించాయి. ఈ రెండు పార్టీలు సమన్వయం చేసుకుంటేనే, ట్రంప్ సర్కారుకు నిధుల కేటాయింపుతో ముడిపడిన బిల్లు ఆమోదానికి మార్గం సుగమం అవుతుంది. ఈ బిల్లులోని ప్రతిపాదనలపై ఇరుపార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఫలితంగా అది ఆమోదం పొందలేదు. పర్యవసానంగా అమెరికాలో షట్డౌన్ మొదలైంది.నవంబర్ 10న మళ్లీ యూఎస్ సనేట్లో ప్రవేశపెట్టగా, బిల్లులను ఆమోదించింది. సెనేట్లో అనుకూలంగా 60 ఓట్లు పడ్డాయి. వ్యతిరేకంగా 40 మంది సెనేటర్లు ఓట్లు వేశారు. ఓటింగ్ సందర్భంగా కొద్ది మంది డెమొక్రాట్ల నుంచి రిపబ్లికన్లకు మద్దతు లభించింది. అయితే అమెరికన్లకు అందించే ఆరోగ్య సంరక్షణ రాయితీల విషయంలో రాజీకి వారు సిద్ధపడలేదు. ఆ తర్వాత బుధవారం ప్రతినిధుల సభలో 222-209 తేడాతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది.దాదాపు అందరు రిపబ్లికన్లు, కొంతమంది డెమొక్రాట్లు అనుకూలంగా ఓటు వేశారు. కొద్ది గంటల్లోనే ట్రంప్ సంతకం చేశారు.అమెరికాలో చాలా ప్రభుత్వ విభాగాలకు నిధుల కేటాయింపు జరగకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందకపోవడంతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. దాదాపు 7.5 లక్షల మంది ఉద్యోగులపై ప్రభావం పడింది. వారందరికీ నవంబర్ నుంచే జీతాలు అందజేయనున్నట్లు తెలుస్తోంది. వేలాదివిమాన సర్వీసులు రద్దవడంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకున్న ఘటనలు షట్డౌన్ కారణంగా జరిగాయి.

## అమెరిక్లనకు శిక్షణ ఇచ్చి ఇంటికి వెళ్లిపోండి

హెచ్-1బీ వీసాలపై అమెరికా మంత్రి కీలక వ్యాఖ్యలు




వాషింగ్టన్ : హెచ్-1బీ వీసా విధానంపై కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తాజాగా స్వరం మార్చారు. తమ దేశంలో ప్రతిభావంతులు లేరని పేర్కొన్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీ ఉద్యోగులను నిరయమించుకోవడం అసరమేనని అన్నారు. దీనిపై అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకే హెచ్-1బీ ఉద్యోగులు అని అన్నారు. శిక్షణ ఇచ్చిన తర్వాత తిరిగి స్వదేశానికి వెళ్లిపోవాలని అన్నారు. ఇదే వీసా విషయంలో ట్రంప్ కొత్త విధానమని వెల్లడించారు. 'విదేశీ కార్మికులపై దీర్ఘకాలికంగా ఆధారపడకుండా ఉండాలి. అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు పొందేలా అమెరికన్లకు శిక్షణ ఇవ్వాలి. అందుకోసం నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులను తాత్కాలికంగా అమెరికాకు తీసుకురావడమే ఈ కొత్తం విధానం. అమెరికాలో తయారీ రంగాన్ని పునరుద్ధరించేందుకు నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ కోసం చేస్తోన్న ప్రయత్నమే ఇది. రాత్రికి రాత్రే నౌకల్లో వస్తువులు ఎగుమతి అవుతాయని మేం చెప్పడం లేదు. సెమీకండక్టర్ పరిశ్రమను అమెరికాకు తీసుకురావాలని అనుకుంటున్నాం. ఆరిజోనాలో అందుకు తగిన సౌకర్యాలు ఉంటాయి. అందుకే అమెరికా కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి కొన్నేళ్ల కోసం విదేశీ శ్రామికశక్తిని రప్పించడమే అధ్యక్షుడి ఉద్దేశం అని భావిస్తున్నాను. తర్వాత వారు ఇంటికి వెళ్లొచ్చు. ఆ తరువాతే అమెరికా కార్మికులు బాధ్యత స్వీకరిస్తారు' అని స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.

అందుకోసమే వెట్టింగ్ను కొనసాగిస్తున్నాం : హెూమ్లాండ్ సెక్యూరిటీ మంత్రి క్రిస్టి నోయమ్ మరోవైపు తాము వీసా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటామని హెూమ్లాండ్ సెక్యూరిటీ మంత్రి క్రిస్టి నోయమ్ పేర్కొన్నారు. అమెరికాకు వచ్చే వ్యక్తులు ఉగ్రవాదులకు, అమెరికాను ద్వేషించే సంస్థలకు మద్దతుదారులు కాదని నిర్ధరించుకోవాలని అన్నారు. అందుకోసమే వెట్టింగ్ను కొనసాగిస్తామని చెప్పారు. మా ప్రభుత్వం ఇమిగ్రేషన్ విధానాల ప్రక్రియలను క్రమబద్ధీకరిస్తోందని తెలిపారు. అంతేకాకుండా అమెరికాకు వచ్చి ఉంటున్న వ్యక్తులు సరైన కారణాల వల్ల ఇక్కడ ఉంటున్నారని ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటామని వెల్లడించారు. ట్రంప్ పాలనలో విదేశాల్లో జన్మించిన పౌరులు కూడా పౌరసత్వం పొందుతున్నారని పేర్కొన్నారు.

అమెరికాలోని తమ శ్రామిక శక్తిలో కీలక స్థానాలను భర్తీ చేయడానికి ప్రత్యేక నిపుణులైన విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అవసరమని ట్రంప్ అన్నారు. తమవద్ద అనుకున్న స్థాయిలో ప్రతిభావంతులు లేరని అంగీకరించారు. అయితే అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచించారు. సరైన శిక్షణ లేకుండా తయారీ, రక్షణరంగాల్లోని ముఖ్యమైన స్థానాల్లో నిరుద్యోగ అమెరికన్లను నియమించుకోలేమన్నారు. %ఎ-1దీ% వీసా కార్యక్రమాన్ని అమెరికాలో కొరత ఉన్న రంగాల్లో ఉన్నత విద్యావంతులు, నిపుణులైన విదేశీ నిపుణులను నియమించుకోవడానికి 1990లో తీసుకువచ్చారు. అయితే ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత హెచ్-1బీ వీసా విధానంపై కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా హెచ్-1బీ వీసా రుసుమును ఏకంగా దానిని రూ.88 లక్షలకు పెంచింది ట్రంప్ సర్కార్. ఆ తర్వాత కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులకు మాత్రమే వార్షిక రుసుము లక్ష డాలర్లు ఉంటుందని వైట్హౌస్ క్లారిటీ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న వీసా హెూల్డర్లకు లేదా పునరుద్ధరణలకు ఈ ఫీజు పెంపు ఉండబోదని తెలిపింది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాలు ఉన్నవారు భారత్ లేదా విదేశాలను సందర్శించేవారు అమెరికాకు తిరిగి రావాల్సిన పనిలేదని చెప్పింది.

## మళ్లీ బంగ్లాలో చెలరేగిన హింస




ఢాకా : బంగ్లాదేశ్లో మరోసారి హింస చెలరేగింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకుగానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో నవంబర్ 17న తీర్పు వెలువడనుంది. ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి. గత పరిణామాలను దృష్టిపెట్టుకొన్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు.హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్డౌన్కు పిలుపునిచ్చింది.



"ప్రతీ వచనం మనసులో పుడుతుంది."
- జార్జ్ ఆర్వెల్



"సాహిత్యం చైతన్యాన్ని కలిగిస్తుంది."
- చింతామణి వీరేశలింగం



"కళ మనిషిని అమరుడిగా చేస్తుంది."
- లియోనార్డో డా విన్సీ



# రిజర్వేషన్లు అడ్డుకుంటే యుద్ధమే

- బీసీ సంఘాల, కుల, ఓయూ విద్యార్థి జేఏసీ పోరాటాలు చేస్తున్నాం
- ఇక న్యాయవాదులతో బీసీల న్యాయ పోరాటం చేస్తాం
- స్థానిక సంస్థల్లో చట్టబద్ధంగానే 42% రిజర్వేషన్లు అమలు చేయాలి
- పార్టీల పరంగా ఇచ్చి చేతులు దులుపుకుంటే సహించేది లేదు
- బీసీ వ్యతిరేకులకు తగిన గుణపాఠం తప్పదు
- రిజర్వేషన్ల కోసం చేపట్టిన బీసీల ప్రదర్శనలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లను అడ్డుకుంటే యుద్ధమే జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీల ఉద్యమం జోరందుకుందని, బీసీ సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాలు, ఓయూలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో దీక్షలు జరుగుతున్నాయని, ఇక న్యాయవాదుల బీసీల న్యాయ దీక్షజరుగుతుందని, సకల జనుల సమ్మెతరహాలో మహాఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బర్కత్పురలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో సి. రాజేందర్ టి. రాజ్ కుమార్ పగిళ్ల సతీష్ శివ యాదవ్ వంశీకృష్ణ భీమ్ రాజ్ బాణాల అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జారీచేసిన జీవోకు రాజ్యాంగబద్ధత, చట్టబద్ధతయుందని, న్యాయపరమైన అవరోధాలు లేవని న్యాయస్థానాల్లో కేసు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన – చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . గత నెల 18న జరిగిన బంద్ తో నైనా ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలు కళ్ళు తెరవాలని, బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం వచ్చింది. పోరాట ప్రతిభ పెరిగింది. ఇప్పుడు సాధించకపోతే ఇంకా ఎప్పుడు సాధించమని హెచ్చరించారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు.

బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిందని ఆరోపించారు. "బీసీలు బిచ్చగాళ్లు కాదు, మీ దయాదాక్షిణ్యాలు మాకు అవసరం లేదు. మాకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు దక్కేవరకు ఈ ఉద్యమం ఆగదు. మొన్న మేము నిర్వహించిన బంద్‌తో యావత్ దేశం తెలంగాణ వైపు చూసింది. ఇదే స్ఫూర్తితో మా పోరాటాన్ని కొనసాగిస్తాం. మా డిమాండ్లు నెరవేర్చకపోతే అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనీయం," అని తీవ్రంగా హెచ్చరించారు.

# నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

- పిల్లలకు తల్లిదండ్రులు, గురువులు ఇలాంటివారు రేపటి వ్యవస్థకు ఆదర్శప్రాయులు నేటి విద్యార్థులే
- దూరదర్శన్ మాజీ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఓలేటి పార్వతీశం
- నలుపు అనే అజ్ఞాన చీకటిని తొలగించి వెలుతురు అనేది విద్య
- చొక్కాపు వెంకటరమణ
- పోటీ ప్రపంచంలో విద్యార్థులను ముందుకు తీసేందుకు తీసుకెళ్లేందుకే చిల్డ్రన్స్ వరల్డ్ కృషి
- చిల్డ్రన్స్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మక్కపాటి చంద్రశేఖర రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని దూరదర్శన్ డైరెక్టర్ ఏలేటి పార్వతీశం అన్నారు. బుధవారం నిజాంపేటలోని రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ లో చిల్డ్రన్స్ వరల్డ్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దూరదర్శన్ మాజీ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా విధానంలో ఎన్నో మార్పులు వచ్చాయని ఆ మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు తల్లిదండ్రుల సహకారంతో అధ్యాపకుల సూచనతో విద్యతో పాటు సామాజిక స్పృహను అలవర్చుకునే విధంగా వారి విద్యా విధానంలో అధ్యాపకుల సూచనలతో ముందుకు సాగితే వారి జీవితం బంగారు భవిష్యత్తుగా ఉంటుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ రంగాలలో విద్యార్థులు రాణిస్తే భవిష్యత్తులో భావితరాలకు ఆదర్శంగా ఉంటారన్నారు. ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటారని అయితే నలుపు అనే కారు చీకటితో కాకుండా రంగుల ప్రపంచం త కూడిన సరికొత్త ప్రపంచానికి పరిచయం ఏర్పడితే వారు ఏ సబ్జెక్టులోనైనా రాణిస్తారని సూచించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చిల్డ్రన్స్ వరల్డ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో సరికొత్త వెలుగు తీసుకురావడానికి చిల్డ్రన్స్ వరల్డ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంచికలు వివిధ కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. చిల్డ్రన్స్ వరల్డ్ అనే ఆర్గనైజేషన్ కేవలం చదువుకే కాకుండా సమాజంలో ఉన్న ఇతర రంగాల్లో సైతం అవగాహన పెంచుకొని ముందుకు సాగితే పోటీ ప్రపంచాన్ని అవలీలగా దాటుకుని విజయతీరాలకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆ దిశగా చిల్డ్రన్స్ వరల్డ్ ఆర్గనైజేషన్ పనిచేస్తుందన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో అధ్యాపకుల కృషి, సహకారం, అంకితభావం, మరియు ఆత్మీయ సహాయ సహకారంతో ఈ కార్యక్రమం ఎంతో అందంగా, విజయవంతంగా జరిగింది. వేదిక అలంకరణ, పిల్లలు అతిథులను సాదరంగా ఆహ్వానించడం, విద్యార్థినుల స్పష్టమైన అనౌన్స్‌మెంట్లు, ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయన్నారు.

కార్యక్రమంలో చిల్డ్రన్స్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మక్కపాటి చంద్రశేఖర రావు, రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ ప్రతినిధి కార్యదర్శి డాక్టర్ వనజ లక్ష్మి, ప్రిన్సిపల్ దీపిక, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్, చిల్డ్రన్స్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు హర్ష వర్ధన్, కోశాధికారి రఘు కౌశిక్, చక్రపాణి, ఉదయ భాస్కర్, చంద్రమోహన్, రవి అనుపాల, చారి, న్యాయవాది నర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# డిస్మిస్ చేసిన డ్రైవర్లు, కండక్టర్లను విధుల్లోకి తీసుకోండి

- ఆర్టీసీ ఎండీకి జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- 2021 నుంచి చిరు కారణాలతో ఉద్యోగాలు కోల్పోయారని వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2021 నుంచి ఇప్పటి వరకు 1,300 మంది ఆర్‌టీసీ డ్రైవర్లు, కండక్టర్లను చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించారని వారిని తిరిగి విధుల్లోకి తీసుకోండని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టీసీ భస్ భవన్‌లో గురువారం నాడు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగాలు పోయిన వారి లో సుమారు 491 మందిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని గతంలోనే ఉత్తర్వులు ఇచ్చారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. కాగా, సంస్థ ఎండీ ని కలిసిన తర్వాత కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచన ప్రకారం వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునే ఆలోచన లో లేనట్లు కనిపించిందన్నారు. వెంటనే 491 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, మిగతా కార్మికుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి.

ఆర్టీసీలో హైర్ బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు తీసుకుంటున్నారు.. వాటి డ్రైవర్లపై ఆర్టీసీకి నియంత్రణ ఉండటం లేదు. హైర్, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లే నడిపించేలా చర్యలు తీసుకోవాలి.. ఆర్టీసీ డ్రైవర్లు శిక్షణ పొందిన వాళ్లు.. ప్రైవేటు డ్రైవర్ల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు. ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి. అప్పుడే భద్రమైన ప్రయాణం ప్రజలకు, ఉద్యోగ భద్రత కార్మికులకు ఉంటుంది.

# 15న కామారెడ్డిలో బీసీల ఆక్రోశ సభ

- కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ వేదికగానే ప్రశ్నిస్తాం
- కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల 42 శాతం రిజర్వేషన్లను నైన్త్ షెడ్యూల్‌లో చేర్చాలి
- జిల్లాలో సభ నిర్వహిస్తాం కేంద్ర ప్రభుత్వాన్ని కదిలిస్తాం
- కామారెడ్డిలో 32 బీసీ కులాల ఆధ్వర్యంలో సభ
- ఈ సభకు మార్కల్ భూమన్న సారథ్యం వహిస్తారు
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈనెల 15వ తేదీన కామారెడ్డి వేదికగా బీసీల అక్రోష సభ సత్యా కన్వెన్షన్ కామారెడ్డిలో నిర్వహిస్తున్నట్లు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ప్రకటించారు. రాష్ట్ర రాజధాని కేంద్రంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 2023 వ సంవత్సరంలో కర్ణాటక ముఖ్యమంత్రి నీ పిలిపించి ఏఐసిసి అగ్రనత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ జనగణన జరిపి 42% రిజర్వేషన్లు ఇస్తామని అసెంబ్లీలో సైతం బిల్లు ఏర్పాటు చేయడం జరిగింది. 21 సమావేశాలు పెట్టినప్పటికీ 42% రిజర్వేషన్లు అమలయ్యే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోకుండా తూతూ మంత్రంగా వ్యవహరించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి రెండు బీసీ బిల్లులు పంపించగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అసలు పట్టించుకోకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఎవరు అడగకుండానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ అగ్రకుల ఆధిపత్యానికి నిదర్శనం అన్నారు. రాబోయే శీతాకాల సమావేశంలోనైనా కేంద్ర ప్రభుత్వం నైన్త్ షెడ్యూల్లో పెట్టి తెలంగాణ రాష్ట్రంలో నిరసనలు జరుగుతున్న 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రకటించిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కామారెడ్డి కేంద్రంగా డిక్లరేషన్ చేయడం జరిగిందని ఇందులో భాగంగానే అక్కడి నుంచే ప్రశ్నించేందుకు 32 బీసీ కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సుమారు పదివేల మందితో కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కామారెడ్డి బీసీ 42 శాతం రిజర్వేషన్ల డిమాండ్ సమావేశానికి మర్కల్ సారధ్యం వహిస్తారని తెలిపారు. భవిష్యత్తులో జిల్లాకు సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర రాజధాని కేంద్రంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తామని ఈ సందర్భంగా చిరంజీవిలు ప్రకటించారు.

ఇటీవల మరణించిన ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ, ఇటీవల ఢిల్లీలో ఉగ్రవాద దాడి ఘటనలో మరణించిన వారి కి సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణ సమాజం ఎంతో కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.


అందెశ్రీ ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జస్టిస్ ఈశ్వరయ్య, విషారదన్ మహరాజ్, పిడికిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ నిధుల గోల్ మాల్..

### - వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌పై విజిలెన్స్ రైడ్స్

హైదరాబాద్ : వరంగల్ నగరంలోని ప్రతిష్ఠాత్మక ఎంజీఎం (మహాత్మా గాంధీ మెమోరియల్) ఆసుపత్రిలో గురువారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విచారణలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. సుమారు 30 కోట్ల రూపాయల మేర నిధులను సక్రమంగా వినియోగించలేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు ఆసుపత్రి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విజిలెన్స్ డీఎస్పీ నారాయణ రెడ్డి నేతృత్వంలోని బృందం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లోకి వెళ్లి, 2021–2024 మధ్య కాలంలో మంజూరైన ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించిన దస్త్రాలు, బిల్లులు, ఇతర కీలక పత్రాలను పరిశీలించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ కింద సుమారు రూ.30 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ నిధులను రోగుల చికిత్స, మందులు, ఆపరేషన్లు, ఇతర అవసరాల కోసం ఖర్చు చేయడంలో అవకతవకలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా నిధులను పక్కదారి పట్టించారని ఆరోపణలు వచ్చాయి. సుమారు రెండు గంటలపాటు కొనసాగిన ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు పలు ముఖ్యమైన డాక్యుమెంట్లను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఈ రికార్డుల పరిశీలన ద్వారా నిధుల వినియోగంలో జరిగిన అక్రమాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. విజిలెన్స్ అధికారుల బృందం, నిధులు ఖర్చు చేసిన విధానం, అందుకు సంబంధించిన ఆధారాలు, బిల్లుల చెల్లింపు ప్రక్రియ వంటి అంశాలపై దృష్టి సారించారు. మరోవైపు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. విజిలెన్స్ అధికారులు కేవలం ఆరోగ్యశ్రీకి సంబంధించిన రికార్డులను మాత్రమే తనిఖీ చేశారని.. ఇది ఒక సాధారణ తనిఖీ మాత్రమేనని పేర్కొన్నారు. అయితే.. భారీ మొత్తంలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు, విజిలెన్స్ డీఎస్పీ స్థాయి అధికారి వచ్చి రికార్డులు పరిశీలించడం, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకోవడం వంటి పరిణామాలు ఈ వ్యవహారం తీవ్రతను తెలియజేస్తున్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఆరోగ్యశ్రీ నిధుల్లో అవకతవకలు జరగడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యానికి సంబంధించిన అతి ముఖ్యమైన నిధులు దుర్వినియోగం కావడంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం నిధుల దుర్వినియోగంపై మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది.





# రాష్ట్రానికి తిరిగి వస్తున్న భారీ పెట్టుబడులు

- రెన్యూ పవర్ చైర్మన్ సుమంత్ సిన్హాతో సీఎం చంద్రబాబు భేటీ
- రూ.82,000 కోట్లతో రాష్ట్రంలో 'రెన్యూ పవర్' ప్రాజెక్టులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు

విశాఖపట్నం : గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే 30వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూ పవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది.

ఈ మేరకు విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ పవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సీఈవో సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ ముందంజలో ఉందని, పర్యావరణ పరిరక్షణతో పాటు... వినియోగదారులకు విద్యుత్ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపథ్యంలో భారీగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- మొత్తం 186 మంది సిబ్బందితో ఏర్పాట్లు చేశాం
- అనుమతిచ్చిన వారినే కౌంటింగ్ సెంటర్‌లోకి రావాలి
- ముఖ్య ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. నవంబర్ 14 ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల పరిశీలనతో కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ఉపఎన్నికలో 59 మంది అభ్యర్థులు (నోటాతో కలిపి) పోటీలో ఉన్నందున, 42 కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు కోసం ఈసీఐ ప్రత్యేక అనుమతి ఇచ్చిందని సీఈఓ వివరించారు. మొత్తం ప్రక్రియ గరిష్టంగా 10 రౌండ్లలో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. లెక్కింపు పనులను ఈసీఐ సాధారణ పరిశీలకులు పర్యవేక్షించనున్నారని, మొత్తం 186 మంది సిబ్బందినిసూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లునియమించామని చెప్పారు. కౌంటింగ్ అప్‌డేట్స్‌ను ఎల్ఈడీ స్క్రీన్లు మరియు ఈసీ యాప్ ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లోకి అభ్యర్థులు, వారి ఎన్నికల ప్రతినిధులు, అనుమతిచ్చిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇతరులెవరికీ అనుమతి ఉండదని చెప్పారు. కౌంటింగ్ రోజున భద్రతకు పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్టు, కౌంటింగ్ సెంటర్ పరిసరాల్లో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, ఉల్లంఘనలపై చర్యలు తప్పవని సీఈఓ హెచ్చరించారు.

## 2026 మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు


తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ కీలక ప్రకటన వెలువడింది. పాఠశాల విద్యాశాఖ తాజాగా సమాచారం ప్రకారం 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్‌ను రూపొందించిన విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే అదే తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. మరోవైపు సరిగ్గా మార్చి 18వ తేదీనే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు కూడా ముగియనున్నాయి. ఇక టెన్త్ పరీక్షలు ప్రారంభమైన వెంటనే మధ్యలో శ్రీరామనవమి పండగ వస్తుంది. దీంతో మార్చి 26, 27 ఏదైనా ఒక తేదీలో శ్రీరామనవమి సెలవు రానుంది. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రభు త్వం సెలవుల జీవోను విడుదల చేస్తే గానీ ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు నేడో, రేపో పదో తరగతి పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విద్యాశాఖ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా ఇప్పటికే పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపులు కూడా ప్రారంభమైనాయి. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13 గురువారం వరకు అవకాశం ఉంది. ఈ క్రమంలో పరీక్ష ఫీజుల చెల్లింపు గడువును కూడా మరో 10 రోజులు పొడిగించాలని తెలంగాణ గెజిటెడ్ హెడ్మామాస్టర్స్ అసోసియేషన్ (టీజీహెచ్ఎంఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు వారు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ పీవీ శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫీజు చెల్లింపు గడువు తో ముగియనున్నది. వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల ఫీజు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నట్లు వారు వివరించారు. దీంతో గడువును 10 రోజులపాటు పొడిగించాలని వారు కోరారు. దీనిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఫీజు విషయానికొస్తే రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125, గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు మూడు సబ్జెక్టులకు కలిపి రూ.110, 3 కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 చెల్లించవల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు పరీక్ష ఫీజు రూ.60 చెల్లించాలి. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేదు. వీరికి ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది. కాగా గత ఏడాది (2024–25) పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21, 2025న ప్రారంభమై ఏప్రిల్ 4, 2025 వరకు జరిగాయి. ఈ పరీక్షలు మొత్తం 15 రోజుల పాటు కొనసాగాయి. రాష్ట్రవ్యాప్తంగా ఒకే షిఫ్ట్‌లో అన్ని పేపర్ల పరీక్షలు జరిగాయి.

## మంత్రి సురేఖ - నాగార్జున వివాదానికి ఎండ్ కార్డ్

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ, సినీ హీరో అక్కినేని నాగార్జున మధ్య గత కొంతకాలంగా నడుస్తున్న వివాదం సుఖాంతమైంది. మంత్రి కొండా సురేఖ నిన్న బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో, హీరో నాగార్జున సానుకూలంగా స్పందించి, వివాదానికి తెరదించారు. మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై నాగార్జున గతంలో నాంపల్లి కోర్టులో పరువు నష్టం (డిఫమేషన్) దావా వేశారు. అయితే, నిన్న మంత్రి సురేఖ తన వ్యాఖ్యల పట్ల క్షమాపణ తెలియజేయడంతో, నాగార్జున ఈ రోజు కోర్టులోని ఆ డిఫమేషన్ కేసును విత్ డ్రా చేసుకున్నారు. దీంతో అక్కినేని ఫ్యామిలీకి, మంత్రి సురేఖకు మధ్య నెలకొన్న ఈ వివాదం పూర్తిగా ముగిసినట్లయింది.

సినీ హీరో నాగార్జున అక్కినేని, మంత్రి కొండా సురేఖ మధ్య నడుస్తున్న కేసుకు సంబంధించి నాంపల్లిలోని ఎక్సైజ్ కేసుల ప్రత్యేక కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసును గురువారం (నవంబర్ 13, 2025) కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజు విచారణకు ఫిర్యాదిదారుడు నాగార్జున అక్కినేని, నిందితురాలు కొండా సురేఖ ఇద్దరూ కోర్టుకు హాజరు కాలేదు. అయితే, వారి తరపున దాఖలైన పిటిషన్లను కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో, ఫిర్యాదిదారుడైన నాగార్జున భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 280 కింద ఒక పిటిషన్ దాఖలు చేశారు. తాను ఈ కేసును ఉపసంహరించుకుంటున్నట్లు వర్చువల్‌గా కోర్టుకు తెలియజేశారు. మంత్రి కొండా సురేఖ ఏమన్నారంటే.. కేటీఆర్, తనను రెచ్చగొట్టేవిధంగా మాట్లాడడంతో తాను భావోద్వేగానికి గురై నాగార్జున కుటుంబం మీద విమర్శలు చేయాల్సి వచ్చిందని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. " ఆ సందర్భంలో నాకు ఇంకెవరి మీద కూడా వ్యక్తిగత ద్వేషం గాని మరి వ్యక్తిగత కోపం గాని లేదు అనుకొని ఆ సందర్భంలో కొన్ని ఒక కుటుంబం మాట నేను తీయడం ఏదైతే ఉందో అది అనుకోకుండా నా నోటి నుంచి రావడం జరిగింది. ఆ తర్వాత వారి ట్వీట్ చూసిన తర్వాత నేను కూడా చాలా బాధపడ్డాను. ఎందుకంటే ఏ విషయంలో నేనైతే బాధపడతా ఉన్నానో ఆ విషయంలో నేను ఇంకొకరిని నొప్పించాను అని తెలిసి రాత్రి వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ నేను ట్వీట్ చేయడం జరిగింది. కాబట్టి నాకు జరిగిన అవమానం నేను పడ్డ బాధ ఇంకొకరు పడకూడదు అనే ఒక ఆలోచనతో నేను బేశరత్గా దాన్ని వెనక్కి తీసుకోవడం జరిగింది." అని అన్నారు. వివాద నేపథ్యం ఇదే.. నటులు నాగచైతన్య – సమంత విడాకులకు కేటీఆర్ కారణం అంటూ 2024 అక్టోబరు 2న మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు అక్కినేని కుటుంబ పరువుకు తీవ్ర నష్టం కలిగించాయంటూ హీరో నాగార్జున తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే, తమ పరువుకు భంగం కలిగించేలా మాట్లాడిన మంత్రి సురేఖపై నాగార్జున క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాంపల్లిలోని ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 356 కింద ఆమెపై పరువు నష్టం దావా వేశారు. కొంతకాలంగా నడుస్తున్న ఈ వివాదానికి మంత్రి కొండా సురేఖ నిన్న బహిరంగంగా క్షమాపణ చెప్పడంతో ఫుల్ స్టాప్ పడింది. ఆమె క్షమాపణను సానుకూలంగా స్వీకరించిన నాగార్జున, ఇవాళ కోర్టులో కేసును ఉపసంహరించుకోవడంతో ఈ వివాదం పూర్తిగా ముగిసినట్లయింది.

## స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు



విజయవాడ: ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల విడుదలపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు, కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.






**మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ ఏడాది నెహ్రూ 132వ జయంతి. నెహ్రూకు పిల్లలన్నా.. రోజా పూలన్నా చాలా ఇష్టం. నెహ్రూకు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలిపేందుకు నెహ్రూ జయంతి రోజు బాలల దినోత్సవం జరుపుకుంటారు. 1964 మే 27న నెహ్రూ మరణించడంతో ఆయన పుట్టినరోజును చిల్డ్రన్స్ డేగా జరపాలని తీర్మానించగా.. అప్పటి నుంచి నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే..**

ప్రపంచ వ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని నవంబర్ 20న జరిపేవారు. ఎందుకంటే ఐక్యరాజ్యసమితి నవంబర్ 20ని అంతర్జాతీయ పిల్లల దినోత్సవంగా ప్రకటించింది. అందువల్ల ఇండియా కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. అయితే%ొ% నెహ్రూ మరణం తర్వాత పార్లమెంట్లో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించి%ొ% భారతీయులు నవంబర్ 14ను జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకు ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ బాలల దినోత్సవానికి రూపకల్పన చేసింది. ప్రపంచమంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకోసం పలు చర్యలు చేపట్టడం ఈ దినోత్సవం లక్ష్యం.

అందరూ అనుభవించే బాల్యం..అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. భారత తపాళా శాఖ ప్రతి సంవత్సరం ఈ రోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుంది.

**భారతదేశంలో :** భారత దేశాన్ని దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి పథంలో నడిపించిన సమర్థత జవహర్లాల్ నెహ్రూ సొంతం. స్వాతంత్ర్యం కోసం బ్రిటిషువారితో పోరాటం చేసేటప్పుడు మహాత్మా గాంధీకి ఈయన ప్రథమ శిష్యుడిగా ఉండేవారు. స్వాతంత్యం సంపాధించిన తరువాత భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా పనిజేశారు. అందుకే నెహ్రూని జాతి అంతా గుర్తించి గౌరవిస్తోంది. అయితే ప్రత్యేకంగా ఆయన పుట్టినరోజునాడే బాలల దినోత్సవం జరుపుకోవడానికి ఒక కారణం ఉంది. అదేంటంటే... నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టం. అయితే ఆయన జీవితంలో ఎక్కువభాగం జైళ్ళలో గడపవలసి రావడంతో ఏకైక కూతురు ఇందిరా ప్రియదర్శినితో ఆయన ఎక్కువ కాలం గడపలేకపోయారు. కానీ దేశంలోని బిడ్డలందర్నీ కన్నబిడ్డలుగా ప్రేమించే స్వభావం నెహ్రూది. పిల్లలతో ఉన్నప్పుడు మనసు హాయిగా ఉంటుంది. నాకు ఏ పవిత్రస్థలంలోనూ కూడా అంతటి శాంతి, సంతృప్తి లభించవు అని నెహ్రూ అనేవారు. పిల్లలను జాతి సంపదగా భావించి అందరూ వారి భవితవ్యానికి కృషి చేయాలని నెహ్రూ తరచూ చెప్పేవారు. ఆయన పాలనాకాలంలో దేశంలో బాలల అభివృద్ధికి ఎంతో కృషి జరిగింది. అందుకే ఆయన పుట్టిన రోజు నాడు మనదేశంలో బాలలంతా పండగ చేసుకుంటారు. సాంస్కృతికోత్సవాలు నిర్వహించుకొని చాచా నెహ్రూను బాలలు ప్రేమగా స్మరించుకుంటారు.

**ముఖ్యమైన రక్షణ చట్టాలు :** నేటి బాలలే రేపటి పౌరులు. దేశ భవిష్యత్తు, అభివృద్ధి వారి చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, ఆరోగ్యం, గౌరవప్రదమైన జీవనానికి హక్కు కల్పిస్తుంది. ఈ హక్కులను రక్షించేందుకు భారత ప్రభుత్వం అనేక చట్టాలను



చేసింది. కానీ అవగాహన సరిగా లేక చట్టాలు పుస్తకాలకే పరిమితం అవుతున్నాయి. ఆచరణలో నిలిపి చట్టాల అమలు ద్వారా చిన్నారులకు రక్షణ కల్పించడంతో పాటు వారికి విద్య, ఆరోగ్యం అందించటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. బాలల రక్షణతోనే దేశ భవిత. పిల్లలూ నవంబర్? 14న జాతీయ బాలల దినోత్సవం ఉంది కదా? ఈ సందర్భంగా బాలల రక్షణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని చట్టాల గురించి చూస్తే...

**జువైనల్ జస్టిస్ చట్టం :** ఇది 2015 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. 18 సంవత్సరాలలోపు వయసు ఉన్న వారంతా బాలలే. నేరాల్లో చిక్కుకున్న లేదా రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయపరమైన రక్షణ కల్పించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో జువైనల్ జస్టిస్ బోర్డులు ఏర్పాటు చేశారు. బాలల సంరక్షణ కమిటీలు, పునరావాస కేంద్రాలు సైతం ఏర్పాటు చేశారు.

**బాల్య వివాహ నిషేధం (2006) :** 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న అమ్మాయిలు, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న అబ్బాయిలకు వివాహం చేయడం నేరం. ఒక వేళ ఇలాంటి పెళ్లి జరిగినా దానిని చెల్లకూడని వివాహంగా చట్టం నిర్దేశిస్తుంది.

**అత్యాచారాల నుంచి రక్షణ :** లింగ వివక్ష లేకుండా ఎవరైనా పిల్లలు (18 సంవత్సరాల లోపు) లైంగిక దాడులు, వేధింపులకు గురైతే వారికి రక్షణ కల్పించడమే పోక్సో చట్టం (2012) ఉద్దేశం. నేర తీవ్రతను బట్టి జీవిత ఖైదు లేదా ఉరిశిక్ష కూడా విధించే అవకాశం ఉంటుంది. కేసుల విచారణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేసింది.

**విద్యా హక్కు :** పాఠశాల ఈడు పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2009లో ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. 6 నుంచి 14 సంవత్సరాల బాలలకు కుల, జాతి, మత, ఆర్థిక అసమానతలకు అతీతంగా విద్యను అందించేందుకు విద్యను హక్కుగా గుర్తించి అమలు చేస్తున్నారు.

## వివిధ దేశాల్లో




బాలల దినోత్సవాన్ని ఒక్కో దేశం ఒక్కో రోజున జరుపుకుంటుంది.

–చైనాలో జూన్ 1వ తేదీన బాలల దినోత్సవం జరుపుకుంటారు. శుభాకాంక్షలు చెప్పుకుని పాఠశాలల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోజు పాఠశాలలు తెరిచివున్నా తరగతులు జరగవు.

–పాకిస్తాన్లో నవంబర్ 20వ తేదీన బాలల దినోత్సవం జరుపుకుంటారు. ఆరోజున పాఠశాలలు మామూలుగానే నడుస్తాయి.టీవీలు, రేడియోల్లో మాత్రం ప్రత్యేకకార్యక్రమాలు ప్రసారం చేస్తారు.

–జపాన్లో మే 5న జరుపుకుంటారు. ఆరోజున మగపిల్లలున్న వారు చేప ఆకారంలో వున్న గాలిపటాలను ఎగురవేస్తారు. అంతేకాక యుద్ధవీరుల బొమ్మలతో కొలువు ఏర్పాటుచేస్తారు. ఆరోజు జాతీయ సెలవుదినంగా కూడా ప్రకటిస్తారు.

–దక్షిణ కొరియాలో మే 5వ తేదీన బాలల దినోత్సవం జరుపుకుంటారు. ఆరోజున ఇక్కడ పిల్లలకోసం ఎక్కువ సమయం కేటాయిస్తారు. వారు ఎప్పుడూ గుర్తుంచుకునేలా పెద్దలు పిల్లలకోసం ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఎక్కడికైనా బయటకు తీసుకెళతారు.

–పోలాండ్ లో జూన్ 1న బాలల దినోత్సవం చేసుకుంటారు. ఆరోజున స్కూళ్లల్లోనే రకరకాల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. పార్కుల్లో, వినోద కేంద్రాలలో పిల్లలకోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

–శ్రీలంకలో అక్టోబర్ 1 అంటే పండుగే. పెద్దలు తప్పనిసరిగా వారిని బయటకు తీసుకెళతారు. ఇళ్లల్లో వారికోసం ప్రత్యేకంగా స్వీట్లు చేస్తారు.

**బాలకార్మిక వ్యవస్థ నిరోధక :** 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం నేరంగా భావిస్తూ 1986లో బాల కార్మిక నిరోధక చట్టం అమలులోకి వచ్చింది. 14 నుంచి 18 సంవత్సరాల బాలలను ప్రమాదకర ఉద్యోగాలలో పెట్టడాన్ని కార్మిక నిరోధక చట్టం నిరోధించింది.

**రక్షణగా 1098 :** ఎవరైనా చిన్నారి ప్రమాదంలో ఉన్నారని అనిపిస్తే చైల్డ్‌లైన్ నెంబరు 1098కు కాల్? చేస్తే సంబంధిత అధికారులు స్పందించి రక్షణ కల్పిస్తారు. ఈ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది.

**ఉచిత న్యాయ సహాయం :** న్యాయసేవాధికార చట్ట ప్రకారం బాలలందరూ ఉచిత న్యాయ సహాయానికి అర్హులు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో న్యాయసేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉంది

**బి.వి.రమణ**
**94407 40015**

## చరిత్ర - లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం బాలల దినోత్సవాన్ని నవంబర్ 20న అధికారికంగా జరుపుకుంటుంటారు. అయితే 1954కి ముందు అక్టోబర్ నెలలో బాలల దినోత్సవాన్ని జరుపుకునేవారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన ప్రకారం బాలల దినోత్సవాన్ని మొదటిసారిగా 1954లో ప్రపంచ మంతటా నిర్వహించారు.1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును




ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలుపెట్టాయి కూడా. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకు గాను ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ బాలల దినోత్సవానికి రూపకల్పన చేసింది. ప్రపంచమంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకోసం పలు చర్యలు చేపట్టడం ఈ దినోత్సవం లక్ష్యం.బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు పెద్దలు, టీచర్లు శుభాకాంక్షలు చెబుతారు. వారికి మిఠాయిలు పంపిణీ చేస్తారు. అలాగే బాలల హక్కులు, వారి విద్యార్హతలపై పిల్లల్లో అవగాహన కల్పిస్తారు. బాలల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నదీ వివరిస్తారు. విద్యార్థులు కూడా ఈ ప్రత్యేక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు.



# ఆంధ్ర నుంచి అంతర్జాతీయ స్థాయికి

## శ్రీ చరణి క్రీడా పయనం



పోలీసు, ఇంజినీర్ అవ్వాలని క్రికెటర్ అయ్యా- అబ్బాయిలతో గల్లీ క్రికెట్ ఆడేదాన్ని'- వరల్డ్కప్ విజేత శ్రీ చరణితో 'ఈనాడు' స్పెషల్ ఇంటర్వ్యూ మహిళల ప్రపంచకప్ నెగ్గడంలో కీలక పాత్ర పోషించింది 21ఏళ్ల తెలుగమ్మాయి శ్రీ చరణి. అప్పటికి అంతర్జాతీయ క్రికెట్లో ఎంట్రీ కొన్ని నెలలే అయ్యింది. అయినా ప్రతిష్ఠాత్మక వన్డే వరల్డ్కప్ జట్టులో చోటు దక్కించుకుంది. ఇలా వచ్చిన అవకాశాన్ని చరణి రెండు చేతులా అందిపుచ్చుకుంది. వరల్డ్కప్లో తన బౌలింగ్తో అద్భుతాలు చేసిన ఆమె మొత్తంగా 14 వికెట్లు నేలకూల్చి సత్తా చాటింది. దీంతో ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్లలో చరణి టాప్ 4లో నిలిచింది. ఈ క్రమంలో ఆమె 'ఈనాడు'తో పలు విషయాలు షేర్ చేసుకుంది.

**ఆంధ్ర నుంచి అంతర్జాతీయ స్టేజ్ వరకు!**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలోని వీరపునాయునిపల్లె మండలం ఎర్రమల్లపల్లెలో శ్రీ చరణి జన్మించింది. ఇదే ఏడాది ఏప్రిల్లో శ్రీలంకతో జరిగిన వన్డేతో ఆమె అంతర్జాతీయ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత నెలల వ్యవధిలోనే జరిగిన టోర్నీలో ఎంపికైంది. కెరీర్, జర్నీ గురించి ఆమె మాటల్లోనే..మాది కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలం ఎర్రమల్లపల్లె ఊరు. పల్లె నుంచి వచ్చినా క్రికెట్ అంటే ఇష్టం పెంచుకున్నా. నేను తొలిరోజుల్లో అథ్లెట్ని. చిన్నప్పుడు ఖోఖో, బ్యాడ్మింటన్ ఆటలు కూడా ఆడేదాన్ని. అయితే అప్పట్లో నేను పోలీస్ లేదా సాఫ్ట్వేర్ ఇంజినీర్ అవ్వాలి అనుకునేదాన్ని. కానీ క్రికెట్వైపు వచ్చాక అదే నా లోకం అయ్యింది. గల్లీల్లో అబ్బాయిలతో కలిసి క్రికెట్ ఆడేదాన్ని. డీఏవీ మైదానంలో మామయ్య కిషోర్ కుమార్రెడ్డితో కలిసి ప్రాక్టీస్ చేసేదాన్ని. అయితే టీమ్ఇండియాకు ఎంపికవుతానని మాత్రం ఊహించలేదు. అవకాశం వచ్చాక మాత్రం నిరూపించుకోవాలని బలంగా అనుకున్నాను.

అలా టీమ్ఇండియాలోకి!

ఇంట్లో ఒప్పించి శిక్షణలో చేరిన ఏడాదిలోపే రాష్ట్ర స్థాయి మ్యాచ్లో ఆడాను. లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ కావడం, తక్కువ పరుగులు ఇస్తానన్న పేరు తెచ్చుకున్నా. అది నాకు కలిసొచ్చింది. అలా ఉమెన్స్ ఛాలెంజర్స్ ట్రోఫీకి క్వాలిఫై అయ్యాను. ప్రతి మ్యాచ్లోనూ సత్తా చాటాను. ఆ సమయంలోనే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీలు గుజరాత్, ముంబయి, ఆర్సీబీ, దిల్లీ నా ఆటను పరిశీలించాయి. కానీ నాకు ఆ విషయం నాకు తెలియదు. ముంబయి జట్టు సంప్రదించినప్పుడు అర్థమైంది. చివరికి వేలంలో రూ.55 లక్షలకు దిల్లీ దక్కించుకుంది.అదే టర్నింగ్ పాయింట్. అప్పుడే గుర్తింపు మొదలైంది. డబ్ల్యూపీఎల్ తర్వాత దేహ్రాదూన్లో జూనియర్ ఇండియా జట్లతో ఆడాను. అక్కడ కూడా బౌలింగ్లో రాణించడం వల్ల భారత్ జట్టులోకి తీసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్లో శ్రీలంకతో వన్డేతో అరంగేట్రం చేశాను. ఆపై ఇంగ్లాండ్తో వన్డేలతోపాటు టీ- 20ల్లోనూ ఎంపికయ్యాను. అందులో రాణించడంతో వరల్డ్కప్ జట్టులోనూ చోటు దక్కింది. ఆ టోర్నీలో అన్ని మ్యాచ్లో ఆడే ఛాన్స్ దక్కడం, టీమ్తో కలిసి టైటిల్ అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నా.

**వాళ్ల సపోర్ట్ మర్చిపోలేనిది :** జాతీయ జట్టుకు ఎంపికవ్వడం ఆనందమే. కానీ, జట్టు సభ్యులు ఎలా ఉంటారోనని కొంచెం భయపడ్డాను. కానీ వాళ్లంతా మైదానంలోనే సీరియస్గా ఉంటారు. డ్రెస్సింగ్ రూమ్లో అందరూ సరదాగా ఉంటారు. దీంతో కొన్ని రోజుల్లోనే భయం పోయింది. కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమీమా, దీప్తి లాంటి సీనియర్లు చాలా ప్రోత్సహించారు. అది మర్చిపోలేను. తెలుగు అమ్మాయినైనా ఆంధ్ర జట్టు తరఫున వివిధ రాష్ట్రాలతో మ్యాచ్లు ఆడడం వల్ల ఇంగ్లీష్, హిందీపైనా పట్టు సాధించాను. భాషపరంగా ఇబ్బంది లేకపోవడమూ నాకు కలిసొచ్చింది. చదువు వదిలేయలేదు ఆటల్లో రాణిస్తూనే చదువూ కొనసాగిస్తున్నాను. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాను. కాకపోతే అందరిలా రోజూ కాలేజీకి వెళ్లడం కష్టమే. కానీ నా పదోతరగతి స్నేహితులే నాకు బెస్ట్ ఫ్రెండ్స్. ఇప్పటికీ వాళ్లతోనే ఫ్రెండ్షిప్ కొనసాగిస్తున్నాను. ఖాళీ దొరికితే కుటుంబంతో గడపడానికే ఇష్టపడతాను. నాకు నాన్వెజ్ ఎక్కువ ఇష్టం. అమ్మ చేతి వంట అంటే మరీ మరీ ఇష్టం. సలహా అమ్మాయిల క్రికెట్కు ఆదరణ పెరిగింది. తమపై తమకు నమ్మకం ఉన్న ఎవరైనా ఈ క్రీడలోకి రావొచ్చు. అయితే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ముఖ్యం. ఫిట్నెస్పై చాలా దృష్టిపెట్టాలి.అది నాకు కలిసొచ్చింది. అలా ఉమెన్స్ ఛాలెంజర్స్ ట్రోఫీకి క్వాలిఫై అయ్యాను. ప్రతి మ్యాచ్లోనూ సత్తా చాటాను. ఆ సమయంలోనే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీలు గుజరాత్, ముంబయి, ఆర్సీబీ, దిల్లీ నా ఆటను పరిశీలించాయి. కానీ నాకు ఆ విషయం నాకు తెలియదు. ముంబయి జట్టు సంప్రదించినప్పుడు అర్థమైంది. చివరికి వేలంలో రూ.55 లక్షలకు దిల్లీ దక్కించుకుంది.అదే టర్నింగ్ పాయింట్. అప్పుడే గుర్తింపు మొదలైంది. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కావాల్సిందే. కొంచెం స్వేచ్ఛ, అమ్మానాన్నల అండ దొరికితే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు.నెక్స్ట్ మ్యాచ్ ప్రతి క్రికెటర్ జట్టులో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంటారు. వరల్డ్ కప్ గెలుచుకోవడం అంటే కల నెరవేరినట్లే. అలాగని ఆటను నిర్లక్ష్యం చేయను. ఆటపై మరింత ఎక్కువ దృష్టి పెడతాను. త్వరలోనే రాయ్పూర్లో వన్డే మ్యాచ్ ఆడాల్సి ఉంది.



# కేకేఆర్లో వాట్సన్ ఎంట్రీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్కు ముందు కోల్కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టు 'అసిస్టెంట్ కోచ్గా ఆస్ట్రేలియా మాజీ ఆల్రౌండర్ షేన్ వాట్సన్ను కేకేఆర్ నియమించింది. కోల్కతా హెడ్ కోచ్ అభిషేక్ నాయర్తో కలిసి వాట్సన్ పనిచేయనున్నాడు. ఈ విషయాన్ని కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ ధ్రువీకరించాడు.షేన్ వాట్సన్ను కేకేఆర్ కుటంబంలోకి స్వాగతిస్తున్నందుకు మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఆటగాడిగా, కోచ్గా అతడి అనుభవం మా జట్టు సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. టీ20 ఫార్మాట్పై అతడి అవగహన మా జట్టును మరో స్థాయి తీసుకువెళ్తుందని ఆశిస్తున్నాము అని వెంకీ మైసూర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ట్రాక్ రికార్డు అదుర్స్ కాగా ఐపీఎల్లో షేన్ వాట్సన్ ఆటగాడిగా, కోచ్గా తన సేవలను అందించాడు. ఐపీఎల్ ప్రారంభ సీజన్లో రాజస్తాన్ రాయల్స్కు ప్రాతినిధ్యం వహించిన వాట్సన్.. 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. 2013 సీజన్లో కూడా మరోసారి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు దక్కించుకున్నాడు. ఐపీఎల్-2018 సీజన్లో సీఎస్కే ఛాంపియన్గా నిలవడంలో వాట్సన్ది కీలక పాత్ర. ఫైనల్ మ్యాచ్లో అద్భుతమైన సెంచరీతో షేన్ చెలరేగాడు. ఇకఐపీఎల్ రిటైర్మెంట్ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ అసిస్టెంట్ కోచ్గా కూడా వాట్సన్ పనిచేశాడు. ఇప్పుడు తొలిసారి కేకేఆర్ కోచింగ్ స్టాఫ్లో ఈ ఆసీస్ దిగ్గజం భాగంకానున్నాడు. ఇక కేకేఆర్ అసిస్టెంట్ కోచ్గా ఎంపిక కావడం పట్ల షేన్ వాట్సన్ ఆనందం వ్యక్తం చేశాడు. కోల్కతా నైట్రైడర్స్ వంటి అద్భుత ఫ్రాంచైజీలో భాగం కావడం నాకు దక్కిన గొప్ప గౌరవం. కోల్కతాకు మరో టైటిల్ను అందించడానికి అన్ని విధాలగా కృషి చేస్తానని వాట్సన్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్-2024 ఛాంపియన్గా నిలిచిన కేకేఆర్.. గత సీజన్లో మాత్రం దారుణ ప్రదర్శన కనబరిచింది. దీంతో హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిత్, బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్పై కేకేఆర్ వేటు వేసింది.

# సానియా భావోద్వేగం



భారత మాజీ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తన వ్యక్తిగత జీవితం గురించి ఎవరికీ తెలియని కొత్త విషయాలను బహిర్గతం చేసింది. తాను కొత్తగా ప్రారంభించిన ' అనే యూట్యూబ్ షోలో మాట్లాడుతూ.. పాకిస్తానీ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్తో విడాకుల అనంతరం ఎదుర్కొన్న మానసిక ఒత్తిడిని గురించి ప్రస్తావించింది. ఈ ఎపిసోడ్లో బాలీవుడ్ దర్శకురాలు, కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ అతిథిగా పాల్గొంది. ఫరా సానియాకు మంచి మిత్రురాలు. ఈ షోలో సానియా-ఫరా మధ్య జరిగిన సంభాషణ ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. షోయబ్తో విడాకుల తర్వాత భయానక పరిస్థితుల్లో గడుపుతున్న తనకు ఫరా అండగా నిలిచిందని సానియా చెప్పుకొచ్చింది. ఆ క్షణాలు తన జీవితంలో అత్యంత భావోద్వేగభరితమైనవిగా గుర్తు చేసుకుంది.సానియా ఫరాతో మాట్లాడుతూ ఇలా అంది. ఆ రోజు నేను పూర్తిగా కూలిపోయే స్థితిలో ఉన్నాను. నువ్వు రాకపోతే నేను ఆ లైవ్ షో చేయలేకపోయేదాన్ని. ఆ సమయంలో నేను వణికిపోతున్నాను. నువ్వు వచ్చి 'ఏమైపోయినా ఈ షో చేయాలి' అని చెప్పినప్పుడు నాకు బలం వచ్చిందంటూ సానియా తీవ్రమైన భావోద్వేగానికి లోనైంది.ఫరా కూడా ఆ రోజు గుర్తు చేసుకుంటూ ఇలా అంది. నిన్ను అలా చూసి భయపడ్డాను. నాకు ఆ రోజు షూట్ ఉండింది. కానీ అన్నీ వదిలేసి ఇంట్లో వేసుకున్న దుస్తులతోనే అక్కడికి వచ్చేశాను. ఆ సమయంలో నీకు తోడుగా ఉండాలనిపించిందని చెప్పింది.ఈ షో సందర్భంగా ఫరా సానియాపై ప్రశంసల వర్షం కురిపించింది. విడాకుల తర్వాత సానియా సింగిల్ పేరెంట్గా తన కుమారుడు ఇజ్హాన్ను తీర్చిదిద్దుతున్న తీరు ఆకట్టుకుందని తెలిపింది. వ్యక్తిగత జీవతంలో అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటూ, కెరీర్ను బ్యాలెన్స్ చేసుకోవడంతో పాటు ఇజ్హాన్కు సమయం కేటాయించగలిగావని ప్రశంసించింది.కాగా, సానియా%-%షోయబ్ల వివాహం 2010లో జరిగింది. 2018లో వారికి ఇజ్హాన్ జన్మించాడు. 2024 జనవరిలో షోయబ్ మాలిక్ పాకిస్తానీ నటి సనా జావేద్ను పెళ్లి చేసుకున్నట్లు ప్రకటించగా, సానియా కుటుంబం అప్పటికే షోయబ్తో విడాకులు అయిపోయాయని వెల్లడించింది.

# సౌతాఫ్రికాతో తొలి పోరుకు సిద్ధమైన భారత్

## శుక్రవారం నుంచి కోల్కతా వేదికగా టెస్టు మ్యాచ్

సొంతగడ్డపై సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్కు భారత్ సిద్ధమైంది. రెండు టెస్టుల సిరీస్లో భాగంగా ఇరుజట్ల మధ్య శుక్రవారం తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్కు కోల్కతా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. సిరీస్ను విజయంతో ఆరంభించాలనే పట్టుదలతో ఇరుజట్లు నెట్స్లో తీవ్రంగా శ్రమించాయి. దాదాపు ఆరేళ్ల తర్వాత కోల్కతాలో టెస్టు మ్యాచ్ జరగనుంది. అయితే తొలి టెస్టుకు పిచ్ ఎలా ఉంటుందనే ఆసక్తి అందరిలోనూ ఉంది.సాధారణంగా కోల్కతా పిచ్ స్పిన్కు అనుకూలంగా ఉంటుంది. కానీ, ఈ మ్యాచ్ కోసం పేస్కు కొంచెం ఎక్కువ సహకరించే పిచ్ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తొలి రెండు రోజులు పేసర్ల ఆధిపత్యం ఉండొచ్చు. తొలి సెషన్లో ఆచితూచి ఆడితే తర్వాత పరుగులు చేయడం తేలికవుతుంది. మూడో రోజు నుంచి స్పిన్నర్ల ప్రభావం ఉంటుంది.

**బ్యాటింగ్ ఆర్డర్ :** ఈ మ్యాచ్లో భారత్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ భారత్ ఇన్నింగ్స్ను ఆరంభించనున్నారు. తర్వాత సాయి సుదర్శన్ ఉండగా కెప్టెన్ శుభమన్ గిల్ నాలుగో స్థానంలో రానున్నాడు. ప్రధాన వికెట్ కీపర్గా రిషబ్ పంత్ ఆడనుండగా మరో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ బ్యాటర్గా బరిలోకి దిగనున్నాడు. రవీంద్ర జడేజాకు తోడుగా మరో ఆల్రౌండర్గా అక్షర్ పటేల్ లేదా వాషింగ్టన్ సుందర్లలో ఒకరికి చోటు దక్కనుంది. ప్రధాన స్పిన్నర్గా కుల్దీప్ యాదవ్ ఆడడం ఖాయంగా కనిపిస్తోంది. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ తుది జట్టులో ఉండనున్నారు.

**అద్భుతాలు చేస్తున్న సౌతాఫ్రికా :** కొన్ని నెలలుగా బవుమా సారథ్యంలోని సౌతాఫ్రికా అద్భుతాలు చేస్తోంది. ఇటీవల పాకిస్థాన్లో పాక్తో జరిగిన టెస్టు సిరీస్ను 1-1 సమం చేసింది. కెప్టెన్ బవుమా, ఎయిడెన్ మార్క్రమ్, రియాన్ రికెల్టన్, టోనీ డీ జోర్జీ, స్టబ్స్, బ్రెవిస్, కైల్ వెరీన్ ముల్డర్లతో కూడిన బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. కేశవ్ మహారాజ్, ముత్తుస్వామి, హార్మర్లతో స్పిన్ విభాగం ప్రమాదకరంగా కనిపిస్తోంది. కగిసో రబాడా, మార్కో యాన్సెన్, కార్బిన్ బోష్లతో పేస్ విభాగం బలంగా ఉంది.లైవ్ ఎక్కడ కాగా, ఉదయం 9 గంటలకు టాస్ పడనుంది. 9.30 గంటలకు



మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ను స్టార్ స్పోర్ట్స్ బ్రాడ్కాస్టింగ్ ఛానెళ్లలో లైవ్ చూడవచ్చు. ఇక ఓటీటీలో అయితే జియో హాట్స్టార్లో లైవ్ స్ట్రీమింగ్ చూడొచ్చు.

భారీ సెక్యూరిటీ : ఇటీవల దిల్లీలో బాంబు పేలుడు ఘటనతో దేశం ఉలిక్కిపడింది. దీంతో కోల్కతా వేదికగా జరగనున్న టెస్టు మ్యాచ్కు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. స్టేడియంతోపాటు పరిసర ప్రాంతాలు అసెంబ్లీ, హైకోర్టు, రాజ్భవన్ వద్ద భద్రతను పెంచినట్లు కోల్కతా పోలీసు కమిషనర్ మనోజ్ వర్మ తెలిపారు. ఇప్పటికే బంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులతో పోలీసులు సమావేశం అయ్యారు. ప్రోటోకాల్స్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై చర్చించినట్లు తెలిసింది.'మేం చాలా అప్రమత్తంగా ఉన్నాము. దిల్లీలో జరిగిన పేలుడును దృష్టిలో ఉంచుకొని, అదనపు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాము. స్థానిక పోలీసులతో పాటు పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బలగాలను కూడా ఏర్పాటు అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు చెప్పారు.

# పికిల్ బాల్ నేషనల్స్కి ఘన ఆరంభం



సబాలా స్పాన్సర్గా ఇండియన్ పికిల్బాల్ అసోసియేషన్ (ఐపీఏ) మరియు కర్ణాటక పికిల్బాల్ అసోసియేషన్ (కేపీఏ) నిర్వహిస్తున్న ఇండియన్ పికిల్బాల్ నేషనల్స్ తొలి ఎడిషన్ గురువారం బెంగళూరులో ప్రారంభమైంది.నవంబర్ 13 నుండి 16 వరకు స్పోర్ట్స్ స్కూల్లో జరిగే ఈ టోర్నమెంట్ను ఐపీఏ అధ్యక్షుడు సూర్యవీర్ సింగ్ భుల్లార్బీ కేపీఏ అధ్యక్షుడు హర్షబీ కర్ణాటక రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గుణరంజన్ శెట్టిబీ మాజీ బీబీఎంపీ మేయర్ సంపత్ రాజ్బీ అర్జున అవార్డు గ్రహీత ఈతగాడు నిషా మిల్లెట్ మరియు సబాలా తరపున ఈనాడు కర్ణాటక సీనియర్ మేనేజర్ ప్రకాష్ వి ప్రారంభించారు.కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఐపీఏకు అధికారిక జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్ఎస్ఎఫ్) గుర్తింపు ఇచ్చిన తర్వాత ఇది మొదటి జాతీయ పోటీ. 12 ఏళ్లలోపు నుండి 70ం సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల వయస్సు మరియు నైపుణ్య విభాగాలలో పురుషులు, మహిళలు మరియు మిశ్రమ ఫార్మాట్లలో నిర్వహించబడే ఈ టోర్నమెంట్లో 20 రాష్ట్రాల నుండి 900 మందికి పైగా పికిల్బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు."ఐపీఏ గుర్తింపు పొందిన తర్వాత తొలిసారిగా పికిల్బాల్ నేషనల్ ఛాంపియన్షిప్ నిర్వహించడం ఒక చారిత్రాత్మక క్షణం. ఈ సందర్భంగా కెపిఎను అభినందిస్తున్నాను మరియు మా టోర్నమెంట్కు ప్రధాన స్పాన్సర్రైన సబాలా మిల్లెట్స్ను అభినందిస్తున్నాను" అని భుల్లార్ అన్నారు."ఇండియన్ పికిల్బాల్ ఛాంపియన్షిప్ బెంగళూరులో నిర్వహించబడుతుండటం మనందరికీ గర్వకారణం మరియు సంతోషకరమైన విషయం. ఈ కార్యక్రమంలో చాలా మంది పాల్గొంటున్నారు కాబట్టి, భవిష్యత్తులో ఈ ఆటను ఒలింపిక్స్లో చూడాలని నేను ఆశిస్తున్నాను. అన్ని వయసుల వారికి వినోద క్రీడ అయిన పికిల్బాల్ ఆడటానికి కూడా ప్రయత్నించాను" అని పాల్గొనేవారికి శుభాకాంక్షలు తెలుపుతూ మిల్లెట్ అన్నారు.బెంగళూరులో జరిగిన ఇండియన్ పికిల్బాల్ నేషనల్స్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖులు.బెంగళూరులో జరిగిన ఇండియన్ పికిల్బాల్ నేషనల్స్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖులు. "జాతీయ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ నిర్వహించడం అంత తేలికైన పని కాదు, కాబట్టి నేను మరియు దాని అధ్యక్షుడు హర్షకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పికిల్బాల్ను ప్రోత్సహించడానికి కోర్టు సౌకర్యాలను అందించినందుకు నేషనల్ స్పోర్ట్స్ స్కూల్ను కూడా నేను అభినందిస్తున్నాను. ఏ క్రీడకైనా స్పాన్సర్షిప్ మరియు ప్రసారం సమానంగా ముఖ్యమైనవి. ఈ సందర్భంగా సబాలా బృందం సహకారం అందించినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# జ్వెరెవ్పై సిన్నర్ విజయం



బుధవారం జరిగిన ఫైనల్స్లో జానిక్ సిన్నర్ 6-4, 6-3 తేడాతో అలెగ్జాండర్ జ్వెరెవ్ను ఓడించి, బ్జోర్న్ బోర్గ్ గ్రూప్ నుండి అర్హత సాధించిన తర్వాత చివరి నాలుగు స్థానాలకు చేరుకున్నాడు. ప్రపంచ నంబర్ వన్ సిన్నర్ ప్రతిష్ఠాత్మకమైన సీజన్ ముగింపు టోర్నమెంట్లో తన టైటిల్ను నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు మరియు అతను టురిన్లో ఆనందించిన ప్రేక్షకుల ముందు సెమీఫైనల్కు చేరుకున్నాడు. 24 ఏళ్ల అతను తన అత్యుత్తమ స్థితిలో లేడు మరియు మ్యాచ్ ప్రారంభంలో చేతి సమస్యతో ఇబ్బంది పడ్డాడు, కానీ వరుసగా ఐదవసారి జ్వెరెవ్ను ఓడించడానికి ఇంకా తగినంత ఎక్కువ ఉంది. 2023 %ఖూ% ఓపెన్ తర్వాత జ్వెరెవ్ సిన్నర్ను ఓడించలేదు, ఇటీవలి పారిస్ మాస్టర్స్ సెమీ-ఫైనల్స్లో ఇటాలియన్ చేతిలో ఓడిపోయాడు మరియు మళ్ళీ జర్మన్ నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ను నిర్వహించలేకపోయాడు.సిన్నర్ తన సర్వ్తో క్రూరంగా ఉన్నాడు, 12 ఏస్లలో దూసుకుపోయాడు మరియు అతను 10వ గేమ్లో తన మూడవ బ్రేక్ పాయింట్తో మొదటి సెట్ను తీసుకున్న తర్వాత అతను వెనక్కి తిరిగి చూడలేదు."ఈరోజు మ్యాచ్ చూస్తే, ఒకటి లేదా రెండు పాయింట్లు వచ్చాయి, అందుకే నేను మొదటి సెట్ గెలిచాను" అని సిన్నర్ విలేకరులతో అన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
14 నవంబర్ 2025

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా





## "ది గర్ల్ ఫ్రెండ్" చూస్తూ కన్నీళ్లు ఆపుకోలేకపోయా – హీరో విజయ్ దేవరకొండ

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సూపర్ హిట్ వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్ర కొనసాగిస్తోంది. ఈ సినిమా వరల్డ్ వైడ్ 5 రోజుల్లో 20.4 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ నేపథ్యంలో ఈ రోజు సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ ఈవెంట్ ను హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా చూశాను. సినిమా చూస్తున్నంత సేపు భావోద్వేగానికి గురయ్యా. కొన్నిసార్లు కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. ఈ మూవీ రిలీజ్ అయ్యాక వస్తున్న రెస్పాన్స్ నాకు ం శ్మ క , రాహుల్ పంపిస్తుండేవారు. సొసైటీలో ఇలాంటి ప్రాబ్లమ్స్ ఉమెన్ ఎదుర్కోవడం బాధపడాల్సిన విషయం. రిలేషన్ షిప్స్ అంటే ఒకనొకరు గౌరవించుకోవాలి, ఒడిదొడుకుల్లో తోడుండాలి, పరస్పరం ఎదిగేలా సహకరించుకోవాలి. మీ రిలేషన్స్ లో సమస్యలు ఉంటే ఓపెన్ గా మాట్లాడుకోవాలి. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కొంతమందికి ఆ అవేర్ నెస్ ఇస్తుంది. చెప్పినా మీ భాగస్వామి మీ మాట వినకుంటే అప్పుడు నిర్ణయం తీసుకోండి. మీకు ఏది సరైనదో ఆలోచించు కోండి. రెగ్యులర్ సినిమా ఫార్మేట్ లెక్కలు వేసుకోకుండా సొసైటీలో ఉన్న ఇష్యూ నేపథ్యంగా రూపొందించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకోవడం మామూలు విషయం కాదు. ఈ బాక్సాఫీస్ నెంబర్స్ కంటే ఈ సినిమా ప్రేక్షకుల్లో ఒక ఆలోచన కలిగేలా చేసింది, అవగాహన కల్పిస్తోంది. మహిళలు బయటకు వచ్చి మాట్లాడే స్ఫూర్తిని భూమా కలిగించింది. బాక్సాఫీస్ వద్ద పెద్ద పెద్ద నెంబర్స్ క్రియేట్ చేసే సినిమాలు కూడా ఇలాంటి ఇంపాక్ట్ ను సొసైటీపై, ప్రేక్షకులపై వేయలేవు. అందుకు ఈ మూవీ టీమ్ మెంబర్స్ అంతా గర్వపడాలి. డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాతో ఒక అఛీవ్ మెంట్ చేశారు. ఈ కథలో చెప్పినవి నా లైఫ్ లో ఫేస్ చేయలేదు. కానీ విన్నాను, విన్న నాకే ఇంత ఎమోషనల్ గా ఉంటే ఆ బాధను అనుభవించేవారికి ఎలా ఉంటుంది. రాహుల్ లాంటి డైరెక్టర్ ఈ ప్రపంచా నికి కావాలి. రాహుల్‌కు దగ్గరగా ఉన్న వాళ్లంతా ఆయన గురించి ఎంతో ప్రేమగా మాట్లాడుతుంటారు. ఇలా అందరి ప్రేమను పొందడం రాహుల్ అదృష్టం. రోహిణి గారితో మూవీస్ చేశాను గానీ ఈ సినిమాలో ఆమె క్యారెక్టర్ చూస్తుంటే మాటల్లో చెప్పలేనంత బాధ కలిగింది. దీక్షిత్ విక్రమ్ క్యారెక్టర్ లో చాలా బాగా నటించాడు. అను చేసిన దుర్గ పాత్ర చూస్తుంటే ఇలాంటి స్నేహితురాలు ప్రతి అమ్మాయికి ఉండాలని అనిపించింది.

## రిలేషన్ కన్ఫర్మ్ చేసిందా?

నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ 2018లో విడుదలైన దడక్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. శ్రీదేవి కూతురు కాబట్టి జాన్వీ మీద కూడా విపరీతమైన ఎక్స్పెక్టేషన్స్ ఉంటాయి అనే విషయం తెలిసిందే. పాత్రలకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను కెరియర్ మొదట్లో చేసినా కూడా అవేవీ బాక్స్ ఆఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో సక్సెస్ అందివ్వలేదు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా అద్భుతమైన సక్సెస్ సాధించింది. ఆ సినిమా ద్వారా చాలామంది డిస్ట్రిబ్యూటర్స్ కు విపరీతమైన లాభాలు వచ్చాయి. ఆ సినిమాతోనే తెలుగులో మంచి సక్సెస్ అందుకుంది జాన్వి కపూర్. రిలేషన్ కన్ఫామ్ చేసిందా జాన్వి కపూర్ గత కొంతకాలంగా రిలేషన్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. శిఖర్ పహారియా అనే ఒక వ్యాపారవేత్తతో ప్రేమ వ్యవహారం సాగుతున్నట్లు చాలా కథనాలు వినిపించాయి. మరోవైపు శిఖర్ పహారియాకి మంచి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ కూడా ఉంది. కేంద్ర మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ సిండే మనవడు కావడం విశేషం. శిఖర్ పహారియా సోదరుడు వీర్ పహారియా సినిమా రంగంలో నటుడుగా చేస్తున్నాడు. శిఖర్ మాత్రం సినిమాలకు దూరంగా ఉంటూ బిజినెస్ పనులు చూసుకుంటాడు. గతంలో జాన్వీ కపూర్ తో శిఖర్ ఫోటోలు బాగా వైరల్ అయ్యాయి. అయితే వీళ్ళిద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది అని అందరికీ ఒక సందేహం ఉండేది. ఈ సందేహాలు అన్నిటికీ కూడా జాన్వికపూర్ మరోసారి కన్ఫామ్ చేసినట్లు అనిపిస్తోంది. బోనికపూర్ బర్త్ డే సెలబ్రేషన్స్ వేడుకల్లో ఆ ఫ్యామిలీకి చెందిన వారంతా పాల్గొన్నారు. అయితే వాళ్లలో శిఖర్ పహారియా కూడా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. గెస్ట్ లా కాకుండా ఒక కుటుంబ సభ్యుడి లాగా ఆ ఈవెంట్లో తెలిసిపోయాడు. ఆ ఫోటోలు బట్టి చూస్తే జాన్వి కపూర్ కన్ఫామ్ చేసింది అని అందరూ అనుకుంటున్నారు. రామ్ చరణ్ పెద్ది ఇక ప్రస్తుతం జాన్వి కపూర్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా మీద కూడా విపరీతమైన అంచనాలు ఉన్నాయి. బుచ్చిబాబు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రంగస్థలం సినిమా మించి ఈ సినిమా ఉండబోతుంది అని చాలామంది అంచనా వేస్తున్నారు. బుచ్చిబాబు కూడా మేకింగ్ విషయంలో అసలు కాంప్రమైజ్ లేకుండా చేస్తున్నాడు అని తెలుస్తుంది. ఈ సినిమా మార్చి 2026 లో రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేయనున్నారు.



## "సంతాన ప్రాప్తిరస్తు" కొత్త జోనర్ అందరూ ఆదరిస్తారు – హీరో విక్రాంత్

"సంతాన ప్రాప్తిరస్తు" సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు యంగ్ హీరో విక్రాంత్. ఈ చిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరో విక్రాంత్.

– మా స్వస్థలం విజయవాడ. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం ఉండేది. పెద్దవాళ్లు ఎవరైనా సినిమాకు వెళ్తుంటే వాళ్లతో పాటు వెళ్లేవాడిని. చదువుకుని సాఫ్ట్ వేర్ కెరీర్ లోకి వచ్చాను. యూఎస్ వెళ్లి జాబ్ చేశా. అమెరికాలో ఇక్కడి కంటే ఎక్కువ సినిమాలు చూసేవాడిని. కోవిడ్ టైమ్ లో ఇక ఇలాగే వెయిట్ చేస్తుంటే లైఫ్ చూస్తుండగానే గడిచిపోతుంది అనిపించింది. ఇండియాకు వచ్చాను. కోవిడ్ మూడు నెలలకు మించి ఉండదు అనుకుంటే రెండేళ్లు పట్టింది. ఫ్యామిలీ నుంచి ప్రెషర్ పెరిగింది. ఈ టెన్షన్‌లో స్పార్క్ అనే ఒక మూవీ చేశాను. ఆ సినిమా నాకు చేదు అనుభవం మిగిల్చింది. ఆ తర్వాత చిన్న గ్యాప్ తీసుకుని థియేటర్ ద్వారా నటనను మెరుగుపర్చుకున్నా.

– ఆ తర్వాత ఒకరోజు శ్రీధర్ గారిని కలిసే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ఆయన సంతాన ప్రాప్తిరస్తు స్క్రిప్ట్ పంపించారు. స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండే హీరో కథ ఇది. మన తెలుగు ఆడియెన్స్ కు నచ్చుతుందా అనే సందేహం ఉండేది. అయితే స్క్రిప్ట్ కంప్లీట్ గా చదివాక ఎక్కడా లైన్ క్రాస్ కాకుండా, అసభ్యత లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అందరూ చూసేలా కథ ఉంది. దాంతో ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం కలిగింది. పెద్ద హీరోలు ఇలాంటి మూవీస్ చేయరు. వారికి ఇమేజ్ అడ్డు వస్తుంది. నాలాంటి కొత్త వాళ్లే ఇలాంటి డిఫరెంట్ ప్రయత్నాలు చేయాలి. పైగా కోవిడ్ తర్వాత వరల్డ్ సినిమాకు మనమంతా అలవాటు అయ్యాం. కొత్త జానర్, కొత్త కథలు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. నాలాంటి కొత్త హీరోలు రెగ్యులర్ ఫార్మేట్ మూవీస్ చేస్తే ఎవరికీ నచ్చదు. డిఫరెంట్ మూవీస్ చేయాలి, అందరికీ రిలేట్ అయ్యేలా ఉండాలి అనుకున్నా. "సంతాన ప్రాప్తిరస్తు"లో కథ ఇన్ ఫెర్టిలిటీ అనే ఒక సెన్సిటివ్ ఇష్యూను తీసుకుని దానికి ఎంటర్ టైన్ మెంట్ యాడ్ చేశాం. సినిమా మూడొంతులు ఎంటర్ టైన్ మెంట్ తో సాగుతుంది, చివరలో మంచి ఎమోషన్ తో, మెసేజ్ తో ఆడియన్స్ థియేటర్స్ నుంచి బయటకు వెళ్తారు.

## 'కాంత' చాలా అరుదైన సినిమా ఇలాంటి సినిమాలు జీవితంలో ఒక్కసారే వస్తాయి



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. రానా, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టీజర్, ట్రైలర్, పాటలు అద్భుతమైన రెస్పాన్స్ తో మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 14న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా దుల్కర్ సల్మాన్, రానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**రానా గారు ఇది బయోపిక్ అని వినిపిస్తుంది.. నిజమేనా?**

లేదండి. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ కథ. ఇప్పుడు స్టూడియోలో ఏదైనా జరిగితే ఇమ్మీడియట్ గా అందరికీ తెలిసిపోతుంది. కానీ ఇలాంటి కథలు చాలా జరిగాయి. చాలా తక్కువ మందికి తెలిసేవి. ఆ కాలం నుంచి ఇన్స్పిరేషన్ పొంది రాసిన కథ. ఇది ఒక ఇన్సిడెంట్ అని చెప్పలేం. డార్క్ సైడ్ ఆఫ్ గ్రేట్ పీపుల్ అని చెప్పొచ్చు. ఒక ఇద్దరు గొప్ప వ్యక్తులు వాళ్ళ ఆర్టిస్ట్ బ్రిలియన్స్ కోసం గొడవలు పడిన నేపథ్యం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇది ఎవరి తాత నాన్నల కథ కాదు(నవ్వుతూ). మద్రాస్ లో సినిమా చూపించేస్తున్నాం. తర్వాత అన్ని క్లియర్ అయిపోతాయి. 50 బ్యాక్ డ్రాప్‌ని ఎంచుకోవడానికి కారణం ఉంది. ఆ కాలంలో లిటరేచర్, మ్యూజిక్ కి చాలా ఎక్కువ ప్రాముఖ్యత ఉండేది. ఈరోజు షార్ట్ కాంటెంట్ లో వున్నాం, ఏ మ్యూజిక్ ఏ సాహిత్యమైన ఒకే అన్ని సర్దుకుపోతున్నాం.





## బాషా లాంటి ట్రెండ్ సెట్ 'అనంత'

జగపతి బాబు, సుహాసిని ప్రధాన పాత్రల్లో వెటరన్ డైరెక్టర్ సురేష్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన డిఫైన్ ఫిల్మ్ అనంత. ఇన్నర్ వ్యూ బ్యానర్ పై గిరీష్ కృష్ణమూర్తి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఆడియో టీజర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఆడియో టీజర్ లాంచ్ ఈవెం ట్‌లో డైరెక్టర్ సురేష్ కృష్ణ మాట్లాడుతూ..ఎన్నో ఏళుగా నేను సినిమాలు చేస్తున్నాను. ఎంతోమంది ఎన్నో రకాలుగా నన్ను గుర్తిస్తున్నారు. గౌరవిస్తున్నారు. ఇంతకాలం నేను ఏం పొందాను అని ఆలోచి స్తుంటే ప్రేమని పొందాను, ప్రేమను పంచాను అనిపించింది. ఒక్క ఫోన్ కాల్‌లో మీరంతా వచ్చారు. అది ప్రేమ. ఈ సినిమా కూడా ఆ ప్రేమతోనే వచ్చింది. బాబాగారి గురించి ఒక బయోపిక్ చేయాలనుకున్నప్పుడు అప్పుడు ఆయన ఆశ్రమంకి వెళ్ళాను. ఆయన నన్ను చూసి 'ఇంతకాలం ఎందుకు రాలేదు' అని అడిగారు. నేను ఆయన కాళ్ళకి నమస్కరించాను. అది నా మనసుని ఎంతో కదిలించింది. 2011లో ఆయన చనిపోయారు. తర్వాత నేను నా రొటీన్‌లో పడిపోయా. గత ఏడాది జూన్లో ఒక కల వచ్చింది. ఆయన కలలోకి వచ్చి విభూదిని ఇచ్చా. బాబాగారి దగ్గరికి నన్ను మొదటిసారి తీసు కెళ్లిన వ్యక్తికి ఫోన్ చేసి చెప్పాను. అప్పుడు ఆయన మేము పుట్టపర్తిలో ఉన్నాం మీ గురించి మాట్లాడుకున్నామని చెప్పారు. ఒకరోజు గిరీష్ కృష్ణ మూర్తి ఫోన్ చేసి బాబాగారి జీవితం పై సినిమా చేయాలని చెప్పారు. నేనే ఎందుకు ఈ సినిమా డైరెక్టర్ చేయాలని అడిగినప్పుడు.. బాబా గారు కలలోకి వచ్చి మిమ్మల్ని డైరెక్ట్ చేయమని చెప్పారు అన్నారు. బాబాగారి శత జయంతి సందర్భంగా ఈ సినిమా చేయాలని కోరారు. కానీ ఆ సినిమాలో బాబాలాగా ఎవరూ నటించకూడదన్నారు. అప్పుడు నా దగ్గర స్క్రిప్ట్ కూడా లేదు. అనుకోకుండా ఒక మంచి స్క్రిప్ట్ వచ్చింది. ఏదో భక్తి సినిమాలా కాదు. బాషా సినిమా లాంటి కమర్షియల్ స్క్రిప్ట్ వచ్చింది. జగపతి బాబుకి సినిమా గురించి చెప్పినప్పుడు ఆయనకు చాలా నచ్చింది. అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఆయన డైలాగ్ డెలివరీ చూసినప్పుడు సూపర్‌గా అనిపించింది. సుహాసిని గారు చాలా ఇంపార్టెంట్ రోల్ చేశారు. అందరూ కూడా అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు.



## ఇండియాలో రాయల్ ర్యాప్టీ ప్రారంభించిన 'టిబిడి' డిజిటల్ ఓటీటీ

రోజు రోజుకూ పెరుగుతున్న సాంకేతికతతో ప్రపంచ ఎంటర్ టైన్‌మెంట్ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. ముఖ్యంగా సినిమా రంగం వేగంగా అడుగులు వేస్తోంది. ఎంటర్‌టైన్ మెంట్ వెండితెర నుంచి బుల్లితెరకు అక్కడి నుంచి మొబైల్ ఫోన్‌లకు వేగంగా విస్తరిస్తోంది. దీంతో అనేక ఓటీటీ ప్లాట్ ఫామ్స్ ప్రేక్షకులను అలరించటానికి అనేక సినిమాలను, వెబ్‌సిరీస్‌లను, ఇతర కార్యక్రమాలను ప్రసారం చేస్తూ దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా భారతీయ ఓటీటీ రంగంలో సంచలనం సృష్టించడానికి 'టీబీడీ' (త్రిభాణధారి) ఓటీటీ ద్వారా



అడుగుపెట్టింది దుబాయ్ కేంద్రంగా నడుస్తున్న రాయల్ ర్యాప్టీ సంస్థ. ఈ సంస్థ ఇటీవలే దుబాయ్‌లో ఘనంగా లాంచ్ అయిన 'టీబీడీ' ఓటీటీ ఇప్పుడు భారతదేశంలో రూట్ లెవల్‌కు విస్తరించటానికి ప్లాన్ చేసుకుంది. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్‌క్లబ్‌లో లోగో లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.